ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

శనివారం, ఫిబ్రవరి 26, 2011

పధ్నాల్గవ సమావేశము, సంపుటము I , నంబరు. 6

వికృతి నామ సం. మాఘ బ. 9

**SATURDAY, THE 26TH FEBRUARY, 2011**

**FOURTEENTH SESSION, VOLUME I, NO. 6**

**7 PHALGUN, 1932 S.E.**

* * * * *

శాసన పరిషత్తు సచివాలయము,
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

ప్రధాన అధికారులు

చైర్మన్ : డా. ఎ. చక్రపాణి

| | | |
|---|---|---|
| డెప్యూటీ చైర్మన్ | ః | శ్రీ మహ మ్మద్ జానీ |
| ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ గిడుగు రుద్రరాజు |
| | | శ్రీ ఎస్. జగదీశ్వర్ రెడ్డి |
| | | శ్రీ టి.జి.వి. కృష్ణారెడ్డి |
| | | శ్రీ చుక్కా రామయ్య |
| కార్యదర్శి | ః | డా. ఎస్. రాజ సదారామ్ |
| అదనపు కార్యదర్శి | | శ్రీ ఎం.వి.వి. సత్యానందం |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ డి. నర్సింహులు |
| | | శ్రీ కె. సుభాష్ చంద్రబోస్ |
| | | శ్రీమతి వి. గిరిజాసుందరి |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| ప్రత్యేక అధికారి | : | శ్రీ ఎ. రామిరెడ్డి |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ మహమ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీ జి. వెంకట కృష్ణ |
| | | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| | | శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| | | శ్రీమతి బి. నరసమ్మ |
| | | శ్రీమతి టి. సుశీల |
| | | శ్రీ ఎం.వి.యస్. బాపిరాజు |
| | | శ్రీ జె. రామలింగేశ్వర రావు |
| | | శ్రీ ఎల్. తిరుమల రావు |
| | | శ్రీ కలవచెర్ల వెంకటేశ్వర రావు |
| | | శ్రీ ఎమ్. విజయరాజు |
| | | శ్రీ హెచ్.ఎ. షఫీ |
| | | శ్రీ వి. రమేష్ కుమార్ |
| చీఫ్ మార్షల్ | ః | శ్రీ సిహెచ్.వి. చెట్టి |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీమతి పోరంకి శివదీక్ష |

* * * * *

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు

## అధికార నివేదిక

**శనివారం, ఫిబ్రవరి 26, 2011**

విషయ సూచిక

1. సభా కార్యక్రమం ః

విషయం : వాయిదా తీర్మానాల అనుమతి గురించి.

2. ప్రకటనులు.

3. నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు.

4. సభా సమక్షంలో ఉంచిన పత్రాలు

5. అర్జీల సమర్పణ.

6. 2011–12 బడ్జెట్‌పై సధారణ చర్చ.

* * * * *

**ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు**

**2011, ఫిబ్రవరి 26వ తేది, శనివారం**

**పద్నాల్గవ సమావేశపు ఆరవ రోజు**

**(సభ ఉదయం 10.00 గంటలకు 'వందేమాతరం' గీతాలాపనతో ప్రారంభమైనది. గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)**

* * * * *

("తెలంగాణా రాష్ట్రం ఏర్పాటు కోసం రాష్ట్ర శాసన మండలి తీర్మానం చేయాలి" --------టిఆర్ఎస్ అని రాసివున్న ప్లకార్డును తెరాస సభ్యులు శ్రీ నారదాసు లక్ష్మణ రావు తమ స్థానం వద్ద నుంచి లేచి నిలబడి అధ్యక్ష స్థానం వైపు ప్రదర్శించారు.)

మిస్టర్ ఛైర్మన్: ఈ రోజున ఆ అంశంపై మీరేమీ అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇవ్వలేదు కదా? Now, Question Hour. Today, I disallowed adjournment motions.

The first adjournment motion notice given by Sri Puvvada Nageswara Rao Garu and others regarding the need to discuss on the Lathi Charge on the Agitators who are Agitating against the establishment of Thermal Power Project at Vaddi Tandra Village of Srikakulam District is disallowed.

The second and the last adjournment motion notice given by Sri Cherupally Seetha Ramulu Garu regarding the need to discuss on the In-justice meted out to our State in allocation of funds in the Railway Budget is disallowed.

శ్రీ చేరుపల్లి సీతారాములు(నల్గొండ): సార్, నిన్న పార్లమెంటులో ప్రవేశపెట్టిన రైల్వే బడ్జెట్‌లో మన రాష్ట్రానికి చాలా నష్టం జరిగింది. ప్రతి సారి రైల్వే బడ్జెట్‌లో మనకు అన్యాయం జరుగుతున్నది. మన రాష్ట్రానికి 35 ప్రాజెక్టులివ్వాలని మన రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ఢిల్లీ వెళ్లి మెమోరాండమ్ ఇచ్చివచ్చారు. అందులో రెండు మాత్రమే ఇచ్చారు. పోయిన సంవత్సరం మన రాష్ట్రానికి 15 కొత్త ప్రాజెక్టులిస్తామని చెప్పి కేవలం 13 మాత్రమే ఇచ్చారు. ఈ సంవత్సరం ఇచ్చిన వాటితో కలిపి 15 ప్రాజెక్టులిచ్చామంటున్నారు. ఇప్పుడున్న ప్రాజెక్టులకు కూడా తగిన నిధులు విడుదల చేయనందువల్ల పనులు జరగడం లేదు. మన రాష్ట్రానికి తగిన నిధు లిచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయవలసిన అవసరమున్నది. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని మొత్తం ప్రాజెక్టులన్నీ రైల్వే మంత్రి మమతా బెనర్జీ గారు తన రాష్ట్రానికే మళ్లించుకున్నారు. ఇప్పటికైనా మన పార్లమెంటు సభ్యులు రైల్వే మంత్రి గారిపై ఒత్తిడి తీసుకొచ్చి మన రాష్ట్రానికి రావలసిన ప్రాజెక్టులను రాబట్టడానికి ప్రయత్నం చేయాలని మీ ద్వారా నేను ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ నారదాసు లక్ష్మణ రావు(మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ ) : సార్, నేను తెలంగాణాపై బిల్లు పెట్టాలని కోరుతూ వాయిదా తీర్మానం గతంలోనే రెండు సార్లు ఇచ్చాను. దానిని అనుమతించండి.

ఛైర్మన్: మీరు వాయిదా తీర్మానం ఇచ్చినప్పటికీ రూల్స్ ప్రకారం ఇదే సెషన్‌లో చర్చకు రాదు.

శ్రీ నారదాసు లక్ష్మణ రావు : అధ్యక్షా, తెలంగాణా ఉద్యోగులు, తెలంగాణా రాష్ట్రం కోసం తమ జీవితాల్ని ఫణంగా పెట్టి పది రోజులుగా సమ్మె చేస్తున్నారు. వారి పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. తెలంగాణా కోసం తీర్మానం పెట్టాలన్న దానికి మద్దతుగా విద్యార్థులు కూడా ఉద్యమంలో పాల్గొంటూ తమ చదువులు కోల్పోతున్నారు. రెండు రోజులు తెలంగాణా బందు కూడా నిర్వహించారు. తెలంగాణా కోసం తీర్మానం పెట్టాలని అసెంబ్లీలో కూడా ప్రతి రోజూ లొల్లి జరుగుతున్నది. మనం మాత్రం ఇక్కడ సభను సజావుగా నడుపుకుంటున్నాము. తెలంగాణా కోసం తీర్మానం పెట్టాలన్నది నాలుగు కోట్ల తెలంగాణా ప్రజల ఆకాంక్ష. కాబట్టి తెలంగాణా రాష్ట్రం కోసం తీర్మానం పెట్టాలని నేను డిమాండ్ చేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మెన్: ఈ రోజు బడ్జెట్‌పై డిస్కషన్ ఉంది. Now, we will go to Question Hour. L.C.Q. No. 5042 (51) is deemed to have been answered.

<u>వ్యవసాయానికి **9** గం. ల కరెంటు</u>

LCQ No. 5042 (51)

SRI B. MOHAN REDDY, MLC

Will the Chief Minister for Energy (Power-II) Department be pleased to state:

a) Whether it is a fact that the Government has promised nine hours supply of Electricity for Agriculture; and

b) If so, the action taken in this regard?

MINISTER FOR ENERGY (POWER-II) DEPARTMENT
(SRI N. KIRAN KUMAR REDDY)

a) Yes Sir,

b) Government has promised to increase the duration of supply of power from current level of 7 hours to 9 hours to the Agricultural Sector. The necessary steps are being taken for providing 9 hours supply to the agriculture sector by gearing up the transmission and distribution infrastructure required and augmenting generation capacity in the State, to make the supply technically feasible.

MR. CHAIRMAN: Puvvada Nageswara Rao Garu, please put your question.

<u>గ్రామీణాభివృద్ధికి బరత ప్రభుత్వం కల్పించిన 85 పథకాలు</u>

Sri P. Nageswara Rao : Sir I put my question.
LCQ No. 5109 (52)

SRI K.R. Amos,

Will the Minister for Rural Development be pleased to state:

a) Whether it is a fact that there are around 85 centrally sponsored schemes introduced for the welfare of the rural sector in various sectors;

b) Whether it has been brought to the notice of the Government that only 18% of the rural people are aware of these schemes;

c) If so, the measures being taken to create awareness of these schemes and their utilization; and

d) Whether there is any mechanism formulated for the effective utilization of the centrally sponsored schemes meant for the rural sector?

MINISTER FOR PANCHAYAT RAJ AND RURAL DEVELOPMENT (RD.II) DEPARTMENT (SRI D. MANIKYA VARAPRASAD RAO)

a) No, Sir. There are 25 centrally sponsored schemes of Ministry for Rural Development, Government of India being implemented in Rural areas through Rural Development, Rural Water Supply, Panchayat Raj and Housing Departments. (List of Centrally Sponsored schemes placed on the Table of the House)

b) No Sir, all the above schemes are very popular; and Andhra Pradesh is occupying a high place in implementation of these schemes.

c) The Department of Rural Development has taken steps to give wide publicity of the schemes for their best utilization.

d) Effective implementation machinery has been put in place for the proper implementation and the same is being improved form time to time.

## Statement to Clause (a) of LCQ No.5109 (St)

### LIST OF CENTRALLY SPONSSORED SCHEMES UNDER P.R & R.D DEPT.

Rural Development Department

1. Integrated Water Management Programme (IWMP)
2. Integrated Wasteland Development Project (IWDP)
3. Drought Prone Area Programme (DPAP)
4. Desert Development Programme(DDP)
5. Swarna Jayantha Gram Swarajgar Yojana (SGSY)
6. Special Swarna Jayantha Gram Swarajgar Yojana (Spl.SGSY)
7. Mahatma Gandhi National Rural Employment Guarantee Scheme (MGNREGS)
8. National Social Assistance Programme in Andhra Pradesh (NSAP-AP) National Oldage Pensions, National Family Benefit Seceme.
9. District Rural Development Agency (DRDA) Administration.
10. Aam Admi Bhinma Yojana (AABY)
11. Strengthening of State Institute for Rural Development (SIRD)
12. Training and Elected Representative of P.R.Institutions.
13. Rastriya Gram Swarj Yojana (RGSY)

Panchatath Raj Department

14. Pradhan Mantri Gram Sadak Yojana (PMGSY)
15. Backward Region Grant Fund (BRGF)
16. 13th Finance Commission Grant to P.R Institutions.
17. Provision of Urban Amenities in Rural Areas (PURA)

R.W.S Department

18. Nastional Rural Drinking Water Programme (NRDWP)
19. Information, Education and Communication (IEC)
20. Human Resource Development (HRD).
21. Management Information System (MIS)
22. Monitoring and Evaluation
23. Research and Development
24. Total Sanitation Campaign.

Housing Department

25. Indira Awas Yojana

శ్రీ కె.ఆర్.ఆమోస్ ( సికింద్రాబాద్ ) ః అధ్యక్షా, సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్స్‌కు సంబంధించి 25 స్కీమ్స్‌ని లిస్టౌట్ చేశారు. ఇంటిగ్రేటెడ్ వాటర్ మేనేజ్‌మెంట్ ప్రోగ్రామ్, ఇంటిగ్రేటెడ్ వేస్ట్‌ల్యాండ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్, డ్రౌట్‌ప్రోన్ ఏరియా ప్రోగ్రామ్, డిజర్ట్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్, ఓల్డేజ్ పెన్షన్స్ అని, స్వర్ణజయంతి గ్రామ్ స్వరోజ్‌గార్ యోజన అని...... ఇవన్నీ డిఫరెంట్ డిపార్ట్‌మెంట్స్‌కు సంబంధించినవి. వీటన్నింటికి టోటల్ ఫండ్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి వస్తున్నాయి. వీటికి సంబంధించి ఇప్పటి వరకు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి ఎంత అమౌంట్ వచ్చింది? దానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంత మ్యాచింగ్ గ్రాంట్ ఇచ్చింది? ఎన్ని లక్షల మందికి ఈ పథకాల వలన లబ్ది చేకూరింది? ఇలాంటి విషయాలు తెలుసుకోవలసిన అవసరమున్నది. ఎన్ఆర్ఇజిఎస్‌కు సంబంధించి మంత్రి గారు చెప్పిన విషయాలు బాగున్నాయి. కాని ఇవన్నీ నాలుగైదు డిపార్ట్‌మెంట్లకు సంబంధించినవి ఉన్నాయి. ఏ ప్రభుత్వాలు వచ్చినా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి వచ్చిన ఫండ్స్‌కు సంబంధించిన స్కీమ్స్‌ను పేర్లు మార్చి తామే ఇండివిడ్యువల్‌గా చేస్తున్నట్లు, మా ప్రభుత్వం చేసింది ...... మేం చేశాము..... అన్న పద్ధతిలో తమ ప్రభుత్వాల ఘనతగా ఉపయోగించుకునే అంశం గురించి సమగ్రంగా చర్చ జరగాలి. కాబట్టి అన్ని డిపార్టుమెంట్లతో కలిపి దీనిపై షార్ట్ డిస్కషన్ జరిగితే ఏ స్కీమ్‌లు ఎవరు అమలు చేస్తున్నారు, ఏ పేరుతో ఉపయోగపడుతున్నాయి, ఎంతమందికి

ఉపయోగపడుతున్నాయి అనే విషయాలు తెలుస్తాయి. కాబట్టి తమరు దీనిపై షార్ట్ డిస్కషన్‌కు అనుమతించాలని కోరుతున్నాను.

శ్రీ డి.మాణిక్య వర ప్రసాద రావు ( తాడికొండ ) : అధ్యక్షా, గౌరవ సభ్యులు కోరినట్లుగా నా శాఖకు సంబంధించిన వివరాలు తెలియజేయటం జరిగింది. 85 డిఫరెంట్ డిపార్ట్‌మెంట్లకు సంబంధించిన వివరాలు చర్చించాలని వారు కోరుతున్నారు. కాబట్టి తమరు ఏవిధంగా ఆదేశిస్తే ఆ విధంగా చేయటానికి నేను సిద్ధంగా ఉన్నాను.

శ్రీ కె.ఆర్.ఆమోస్: అనేక పథకాలు అనేక పేర్ల మీద అమలు చేయబడుతున్నాయి. డిఫరెంట్ డిపార్ట్‌మెంట్స్‌కు సంబంధించిన వివరాలు బేర్‌గా ఉన్నాయి. సెంట్రల్ గవర్నమెంట్ ఏయే స్కీమ్స్‌కు ఎంత ఇస్తున్నది, స్టేట్ గవర్నమెంట్ ఎంత మ్యాచింగ్ గ్రాంట్ ఇస్తున్నది, ఎంతమందికి ఆ స్కీమ్స్ ఉపయోగపడతాయి అనే వివరాలు తెలుసుకోవలసిన అవసరమున్నది. కాబట్టి తమరు డిస్కషన్‌కు అలౌ చేస్తే నిజానిజాలు బయటికొస్తాయి.

MR. CHAIRMAN: I will discuss with the leader of the House.

<u>సహకార రంగంలో చక్కెర కర్మాగారాలు</u>

ఉ.10.10

LCQ No. 5241 (53)

SRI Puvvada Nageswara Rao, and
Sri Jalli Wilson,

Will the Minister for Major Industries, Sugar be pleased to state:

a) The total number of Sugar factories working in the Co-operative Sector in the state; the number of factories running in losses out of them;

b) Whether it is a fact that the Co-operative Sugar Factory at Kadapa entrusted to private management even though it running in profits; and

c) If so, the reasons thereof?

MINISTER FOR INDUSTRIES & COMMERCE (SUGAR) DEPARTMENT
(SMT J. GEETHA REDDY)

a) Sir, at present eleven (11) Sugar factories are in Co-operative Sector and out of them only eight (8) factories are working. As on 31.03.2010, seven (7) factories are running in losses.

b) No Sir,

c) Does not arise.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు (ఖమ్మం) : అధ్యక్షా, గత సంవత్సరం నుండి రాష్ట్రంలో ఉన్న 11 సహకార చక్కెర కర్మాగారాలలో కేవలం 8 చక్కెర కర్మాగారాలు పనిచేస్తున్నాయని తెలిపారు. నష్టాలు వచ్చిన 7 ఫ్యాక్టరీల వివరాలు ఏమిటి? కడప ఫ్యాక్టరీ లాభాలలో ఉందా? నష్టాలలో ఉన్న ఫ్యాక్టరీలను, నాన్-పెర్మార్మింగ్ అసెట్స్ క్రింద, వాటికున్న అప్పులను పరిపూర్తి చేయడానికి గతంలో ఏమైనా వర్కవుట్ చేశారా? అటువంటి ప్రతిపాదన ఏమైనా ఉంటే తెలియజేయమని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ బూదాటి రాధకృష్ణయ్య( నెల్లూరు) : అధ్యక్షా, రాష్ట్రంలో ఉన్న సహకార చక్కెర కర్మాగారాలలోని చాలా వాటిల్లో నష్టాలు వస్తున్నాయని అంటున్నారు. ఈ ఫ్యాక్టరీలు నష్టాల భారి నుండి బయటపడేందుకు తమిళనాడు రాష్ట్రంలో మాదిరిగా కో-జనరేషన్‌తో లింక్ చేసి నడిపేందుకు ప్రతిపాదన ఏమైనా ఉందా? ఉంటే, ఆ ప్రతిపాదన ఎంతవరకు వచ్చిందనే విషయాన్ని తెలియజేయమని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ అరికెల నర్సారెడ్డి (నిజామాబాద్) : అధ్యక్షా, నిజామాబాద్ జిల్లాలో ఉన్న నిజామాబాద్ సహకార చక్కెర కర్మాగారం ఇప్పటికే మూతపడింది. ఈ ఫ్యాక్టరీకి ఉన్న అప్పులను రైట్ ఆఫ్ చేసి, ఫ్యాక్టరీని రైతులకు అప్పచెప్పమని దాదాపు అన్ని రాజకీయ పార్టీలు కోరుతున్నాయి. ఫ్యాక్టరీని రైతులకు అప్పగిస్తే రైతులు నడిపించుకుంటారు. లేదా ప్రభుత్వమే నడపాలనుకుంటే షుమారు రూ.5కోట్ల నుండి రూ.10కోట్ల వరకు ఇస్తే ఫ్యాక్టరీ మరల రన్నింగ్‌లోకి వస్తుంది కాబట్టి ఈ విధంగా చేయమని చాలా సార్లు డిమాండ్ చేయడం జరిగింది. దీనిపై మంత్రి గారిని స్పందించమని మీ ద్వారా కోరుతున్నాను.

డా. జె. గీతారెడ్డి (గజ్వేలు) : అధ్యక్షా, పువ్వాడ నాగేశ్వరరావు గారు, రాధాకృష్ణయ్య గారు, నర్సారెడ్డి గారు వేసిన ప్రశ్నలకు సమాధానంగా, 8 ఫ్యాక్టరీలు వర్కింగ్‌లో ఉన్నాయని ఇంతకుముందే చెప్పాను. చోడవరం ఫ్యాక్టరీ మాత్రమే లాభాలలో ఉంది. మిగతావన్నీ నష్టాలలోకి వెళ్లిపోయాయి. శ్రీ వెంకటేశ్వర కో-ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ,చిత్తూరు, నిజామాబాద్ కో-ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ, యన్.వి.ఆర్. కో-ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ,

జంపని, ఇలాంటివన్నీ కూడా నష్టాలలో ఉన్నాయి. వీటిల్లో నిజామాబాద్ కో-ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ, యన్.వి.ఆర్. కో-ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ, జంపని, కొవ్వూరు కో-ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలు మూత పడ్డాయి. వాళ్లకు కావలసినంత చెరుకు ఉత్పత్తి కాకపోయేసరికి ఈ మూడు ఫ్యాక్టరీలు మూత పడ్డాయి. There is not much cane to crush. వీటిని కాపాడుకుంటూ, ఆ ఫ్యాక్టరీలలో పనిచేస్తున్న వర్కర్లకు జీతాలు, ఫ్యాక్టరీ నిర్వహణకు అవసరమైన మొత్తాలను ప్రభుత్వమే సమకూర్చింది. గౌరవ సభ్యులు నర్సారెడ్డి గారు నిజామాబాద్ కో-ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ మరల రన్నింగ్‌లోకి రావడానికి అవసరమైన రూ. 5 కోట్లు విషయమై, that is in the process, it is in the Finance Department. త్వరలోనే క్లియరెన్స్ వస్తుందని ఈ సందర్భంగా గౌరవ సభ్యులు నర్సారెడ్డి గారికి తెలియజేస్తున్నాను. ఆ సొమ్మును వర్కర్ల జీతాలకు, విత్తనాలకు ఇవ్వబోతున్నాము. కడప కో-ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీని ప్రయివేటీకరించాలనే ఆలోచన ప్రభుత్వానికి లేదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఈ ఫ్యాక్టరీలను ఎలా నడపగలుగుతాం, నష్టం ఎంత వరకు ఉందనే విషయాల గురించి సభ్యులందరూ ఒకసారి అర్థం చేసుకోవాలి. Let us all understand that Sugar Cane is a cyclical product. డిమాండ్ ఎక్కువగా ఉందనీ, ధర ఎక్కువగా ఉందనీ, తదుపరి సీజన్‌కు ఎక్కువ సీడ్‌ను వేసి ఎక్కువ ఉత్పత్తి చేయడం వల్ల, సరఫరా ఎక్కువై ధరలు పడిపోతున్నాయి. It is a cyclical product. ఈసారి కూడా ఎప్పటికన్నా 30 శాతం ఎక్కువ పంటను వేస్తే సరఫరా ఎక్కువ అయి ధరలు పడిపోయాయి. ప్రపంచ వ్యాప్తంగా చక్కెర ధర చూస్తే క్వింటా రూ.2600 ఉంది. రేట్లు కూడా బాగా లేవు. టన్ను చెరుకుకు రూ1700ల నుండి రూ.2100ల వరకు ఫ్యాక్టరీలు చెల్లిస్తున్నాయి. తెలంగాణ జిల్లాలలో అయితే టన్ను చెరుకుకు రూ.2100ల వరకు ఇస్తున్నారు కాని, ఆంధ్రాలోకాని, రాయలసీమలో కాని టన్ను చెరుకుకు రూ.1800ల నుండి రూ. 2000వరకు మాత్రమే చెల్లిస్తున్నాయి. తక్కువ ధరల వల్ల రైతులకు కొంచెం ఇబ్బందిగానే ఉంది. సస్టైన్‌బిలిటీ కావాలన్నప్పుడు కొంచెం దీని చరిత్ర కూడా సభకు తెలియజేస్తే బాగుంటుంది. 2000వ సంవత్సరంలో రాష్ట్ర సహకార రంగంలో ఉన్న 18 కోపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలలో 7 ఫ్యాక్టరీలను అప్పుడున్న ప్రభుత్వం అమ్మి వేయడం జరిగింది. అది కూడా చాలా తక్కువ రేట్లకు అంటే., రూ.3కోట్లకు, రూ.4 కోట్లకు, రూ.5కోట్లకు, రూ.6కోట్లకు ఈ విధంగా చిన్న, చిన్న మొత్తాలకు పల్లీ, బఠాణీలు అమ్మినట్లు అమ్మడం జరిగింది. కాలక్రమేణా మరో 8 ఫ్యాక్టరీలను కూడా అమ్మే ప్రాసెస్‌లో ఉన్నప్పుడు జంపని కో-ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ వాటాదారులు కోర్టుకు వెళ్లడం జరిగింది. 2004వ సంవత్సరంలో రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తరువాత, రైతులు, అక్కడ పనిచేస్తున్న ఉద్యోగులు, ఎం.ఎల్.ఏలు, ఇతర ప్రజాప్రతినిధులు చేసిన డిమాండ్ మేరకు, మూసివేయబడిన షుగర్ ఫ్యాక్టరీలను తిరిగి తెరిపించడమే కాక, వాటిని లాభాలలో కూడా నడిపించడం జరిగింది. ఈ షుగర్ ఫ్యాక్టరీలు లాభాలలో నడిచేటప్పటికి మరల చెరుకు పంటను ఎక్కువగా వేయడం వల్ల, సరఫరా ఎక్కువ అయి ధరలు తగ్గిపోవడం వంటి వన్నీ జరుగుతూనే ఉన్నాయి. ఇప్పుడు సినారియో ఏమి వచ్చిందంటే.. 5 లక్షల టన్నుల చక్కెరను ఎగుమతి చేయడానికి అనుమతులు ఇస్తామని చెప్పిన కేంద్ర ప్రభుత్వం, చక్కెరను ఎగుమతి చేయడానికి నిషేధం విధించినందున ధరలు తగ్గాయి. It is totally controlled by Government of India. నిత్యావసర వస్తువుల చట్టం క్రింద ధరలను అదుపులో ఉంచేందుకు కేంద్ర ప్రభుత్వానికి మాత్రమే అధికారం ఉంది. చక్కెర ధరల పైన కాని, ఎగుమతుల విషయంలో కాని రాష్ట్ర ప్రభుత్వానికి ఎటువంటి అధికారం ఉండదు. So, it is running at that kind of situation. సహకార చక్కెర కర్మాగారాలను అమ్మాలనే ఉద్దేశ్యం ప్రభుత్వానికి లేదు. ఏ విధంగా సస్టైన్‌బిలిటీ తీసుకురావాలనే దానిపై ప్రభుత్వం ఆలోచిస్తుంది. వీటి మీద సాధ్యాసాధ్యాల గురించి స్టడీ చేయించడం జరుగుతోంది. గతంలో కడప సహకార చక్కెర కర్మాగారాన్ని లీజ్‌కు ఇద్దామని అనుకోవడం జరిగింది కాని, అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి గారు తమిళనాడులో అనుసరిస్తున్న పద్ధతిని స్టడీ చేయమని చెప్పడం జరిగింది. అక్కడ

కో–జనరేషన్ పద్ధతిలో అక్కడ ఉన్నటువంటి విద్యుత్తు శాఖ ఫ్యాక్టరీలలో జనరేషన్ చేసి, వచ్చే లాభాలను సదరు ఫ్యాక్టరీలతో పంచుకుంటున్నాయి కాబట్టి నష్టాలు రాకుండా, సస్టైన్ అవుతున్నాయి. ఇప్పుడు దీని మీద ఎపిటికో స్టడీ చేస్తుంది. కడప సహకార చక్కెర కర్మాగారాన్ని ప్రయివేటైజ్ చేయాలని లేదు. గత మూడు సంవత్సరాలుగా కడప సహకార చక్కెర కర్మాగారంలో ఉత్పత్తి లేదు. ఆ ఏరియాలో చాలా తక్కువ కేన్ వస్తుంది కాబట్టి, సస్టైన్‌బిలిటీ లేదు కాబట్టి, దానిని డైవర్ట్ చేస్తున్నాము. కడప ఫ్యాక్టరీ నిర్వహణకు, ఓవర్ ఆయిలింగ్‌కు, అక్కడ పనిచేసే వర్కర్ల జీతాలకు ప్రతి సంవత్సరం రూ.11కోట్లు ఖర్చు అవుతున్న విషయం గౌరవ సభ్యులు నాగేశ్వరరావు గారికి తెలియంది కాదు. అలాంటి పరిస్థితి ఉన్నప్పుడు, చెరుకు తక్కువగా ఉన్నప్పుడు, చెరుకు ఉత్పత్తిని పెంచాలని ప్రభుత్వం ఆలోచన చేస్తుంది. ఎపిటికో చేస్తున్న ఫీజిబిలిటీ స్టడీ నివేదిక వచ్చిన తరువాత కో–జనరేషన్ పద్ధతిలో చక్కెరను ఉత్పత్తి చేసి సస్టైన్‌బిలిటీ తీసుకురావాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, చక్కెర ధరల నిర్ణయం కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉంది కాబట్టి సహకార చక్కెర ఫ్యాక్టరీల పరిస్థితి గురించి కేంద్ర ప్రభుత్వంతో కూడా మాట్లాడవలసిందిగా కోరుతున్నాను. బయట మార్కెట్‌లో పంచదార ధరలు బాగా పెరిగిపోతున్నా చెరుకు పండించే రైతులు మాత్రం దివాళ తీస్తున్నారు. చెరుకు ఫ్యాక్టరీలు దివాళ తీస్తున్నాయి. ఆధునిక యంత్రాలు, చాలా ఆస్తులు కలిగి ఉండి కూడా దివాళ తీసున్నాయి కాబట్టి వీటిని సక్రమంగా నడిపించడం కోసం సభా సంఘాన్ని వేయడానికి ప్రయత్నం చేస్తారా? ఎంప్లాయిమెంట్‌ను, అక్కడున్న వర్కర్లను దృష్టిలో పెట్టుకొని బాగా ఆస్తులున్న ఫ్యాక్టరీలను నడిపించడానికి కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడే ప్రయత్నం చేస్తారా? అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను. అడ్మినిస్ట్రేటివ్ ప్రైసెస్‌లో రాష్ట్ర ప్రభుత్వ పాత్ర కూడా ఉండే దానికి అవకాశం ఏమైనా ఉందా? లేకపోతే ఆలోచన చేద్దాం.

డా. జె. గీతారెడ్డి : అధ్యక్షా, జాతీయ స్థాయిలో ఒక కమిటీ ఉంది. గతంలో స్టాట్యుటరీ మినిమమ్ ప్రైస్ అనే పేరుతో ఉన్న దానిని ఇప్పుడు ఎఫ్ఆర్‌పి "Fair and Remunerative Price" అని అంటున్నారు. వాళ్లు అందరితో మాట్లాడడం వల్ల గతంలో ఏ రూ.10లకో రూ.11ల చెల్లించే ధరను ఇప్పుడు రూ.13.09లు చేశారు. ఇప్పుడు, మన దగ్గర మాత్రం రూ.21ల నుండి రూ.22ల వరకు కూడా ఇవ్వగలుగుతున్నాము. ధరలను కంట్రోల్ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి లేదు. రెండవది, నష్టాలు ఎంత ఉన్నాయి? వీటిని ఏమి చేయాలి? వీటిని లాభాలలోకి తీసుకురావడానికి ఏ విధంగా చేయాలనే విషయంపై ఢిల్లీలో ఉన్న షుగర్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్‌ను కలవడం జరిగింది. We have already approached the Sugar Development Corporation in Delhi. రాజశేఖర రెడ్డిగారి ప్రభుత్వ హయాం నుండి అంటే గత నాలుగైదు సంవత్సరాల నుండి ప్రయత్నం చేస్తున్నా చాలా వరకు మన ఫ్యాక్టరీలు నెగిటివ్ నెట్‌వర్క్‌లో ఉన్నాయి కాబట్టి అప్పులు ఇవ్వడం కుదరదన్నారు. షుగర్ ఫ్యాక్టరీలను పాజిటివ్ నెట్‌వర్క్‌లోకి తీసుకువస్తే, మోడరనైజేషన్ కోసం మరియు కో–జనరేషన్ కోసం అప్పులు ఇస్తామని వాళ్లు చెప్పడం జరిగింది. అటువంటి అర్హత ఒక్క చోడవరం సహకార చక్కెర కార్మాగారానికి మాత్రమే ఉంది. రూ.200కోట్లు కూడా ఇస్తామని శరద్ పవార్‌గారు అప్పుడు చెప్పడం జరిగింది. Ours have become negative net work, we are now trying పాజిటివ్ నెట్ వర్క్‌లోకి తీసుకువచ్చిన తరువాత, we will certainly avail the loan also. రాష్ట్ర ప్రభుత్వం సహకార చక్కెర కర్మాగారాలకు సహకరించే విధంగా తప్పనిసరిగా ప్రయత్నం చేస్తుందని తెలియజేస్తున్నాను. We are in right track.

## కడప పట్టణంలో ఆటోనగర్ ఏర్పాటు

ఉ. 10.20

LCQ N o. 5154(54)

Sri Shaik Hussain,

Will the Minister for Revenue, Relief, Rehabilitation, ULC be pleased to state:

a) Whether it is a fact that the Government have sanctioned Auto nagar for Kadapa Town; and

b) If so, the reasons for delay in completing the works?

MINISTER FOR REVENUE, RELIEF, REHABILITATION, ULC
(N. RAGHUVEERA REDDY):

a) The Government have issued orders in G.O. Ms. No. 90, Revenue (Assn.IV) Department, dated. 22.01.2003 alienating the Government land to an extent of 13.33 acres in favour of the Secretary, Kadapa Town Auto Mechanic Association, Kadapa for establishment of Autonagar at Kadapa by the Association on payment of market value of Rs. 50,000/- per acre.

b) At the time of handing over the possession of the Government land, it was noticed that an extent of 6.12 acres was encroached by the P.S. Nagar poeple and Hon'ble High Court has issued status-quo over an extent of 6.12 acres of land. Further, an extent of 1.69 acres of land was also acquired for formation of Ring Road in the alienated lands. The Collector, Kadapa has submitted alternate land alienation proposals to the Government. The proposal is under examination of the

Government in consultation with Special Chief Secretary & Chief Commissioner of Land Administration, Hyderabad.

శ్రీ షేక్ హుస్సేన్ (కడప) : అధ్యక్షా, 2003 వ సంవత్సరం నుండి నానుతున్న దీర్ఘకాలిక అపరిష్కృత సమస్య ఇది. పట్టణంలో ఉన్న ట్రాఫిక్‌ను, ఇతర అవాంతరాలను తొలగించడం కోసం ఆటోనగర్‌ను పట్టణం వెలుపల నిర్మించడానికి చర్యలు తీసుకోవడం జరిగింది. ఇంకొక విషయం అడుగుతున్నాను. 2007వ సం వత్సరంలో అదనంగా 2 ఎకరాల 69 సెంట్లు కావాలని వారు దరఖాస్తు చేసుకోవడం జరిగింది. మొత్తం 3 ఎకరాల 69 సెంట్లు ఆప్రాంత పరిసరాలు ఉంటే ఒక ఎకరం డ్వామా ఆఫీసుకు ఇవ్వడం జరిగింది. మరి మిగిలిన రెండు ఎకరాల 69 సెంట్ల విషయమేమిటి? అని అడుగుతున్నాను. మరొక విషయం ఏమంటే, అప్పటి ముఖ్యమంత్రి డా. వై.యస్. రాజశేఖర రెడ్డి గారు 17.1.2009లో ఆటోనగర్ అభివృద్ధికోసం రూ.27 లక్షల రూపాయలను కేటాయించారు. రిఫరెన్స్ నెం. 705 సిఎమ్‌పి, 2009. మరి రూ. 27లక్షల వ్యవహారం ఏమయింది? అని మంత్రిగారిని తమ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ (తూర్పుగోదావరి) : సమయం వచ్చింది కాబట్టి మంత్రిగారిని తమ ద్వారా ఒక ప్రశ్న అడుగుతున్నాను. వారిదగ్గర సమాచారముంటే చెప్పమనండి సార్. రాజమండ్రిలోని ఆటోనగర్‌ను 'ఐలా' కిందకు తీసుకురమ్మని గ్రామ పంచాయతీ తీర్మానం చేసింది, అలాగే స్థానికంగా ఉండే వారు ఒక తీర్మానం చేసుకున్నారు. ఈ విషయం మంత్రిగారి దృష్టికి వచ్చిందా? ఏమైనా చర్యలు తీసుకున్నారా అనే విషయాన్ని తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి (కళ్యాణదుర్గం) : అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ షేక్ హుస్సేన్‌గారు అడిగిన ప్రశ్నకు సంబంధించి గతంలో మూడు ఎకరాలకు సంబంధించి లేఖ ముఖ్యమంత్రిగారికి ఇవ్వడం జరిగింది. అందుకు సంబంధించి ఇందిరమ్మ పట్టాలు ఇచ్చారు, ఇళ్లు కట్టుకున్నారు రింగురోడ్డుకోసం భూమి తీసుకున్నాము. ప్రత్యామ్నాయ భూమికోసం వారు రిప్రజెంట్ చేసుకున్న మాట వాస్తవమే. దానిని సిసిఎల్ఏ కు పంపించాము. Empowered Committee లో అప్రూవ్ చేసి పంపించిన తరువాత వారికి భూమిని కేటాయించడానికి ఈ ప్రభుత్వం తయారుగా ఉన్నదని తెలియజేస్తున్నాను. రెవెన్యూ శాఖకు కేవలం భూమి కేటాయింపు వరకూ మాత్రమే అధికారాలున్నాయి అధ్యక్షా, సభ్యులడిగిన నిధుల కేటాయింపు ప్రశ్నకు సంబంధించి మా శాఖకు వర్తించదని మనవి చేస్తున్నాను.

<u>పర్యాటక రంగానికి హైదరాబాద్‌లో **274** ఎకరాల అటవీ భూమి కేటాయింపు</u>

LCQ N o. 5080(55)

Sri Venkata Siva Reddy Mundla,
Sri Jupudi Prabhakara Rao,
Sri Budati Radhakrishnaiah,

Will the Minister for Forest, Environment, Science & Technology be pleased to state:

a) Whether the Government has allotted 274 acres of forest land at Hyderbad for the establishment of Kothaguda Tourism Project i.e., Botanical Garden, Night Safari, Eco Project and Bird Park;

b) Whether commercial complexes like multiplexes, Hi-tech bars, etc are being constructed therein without required permission;

c) What sort of concessions and subsidies are given to these projects;

d) Whether the relevant agreements, permissions, deviations and objects be placed on the table of the House:

MINISTER FOR ENVIRONMENT, FORESTS, SCIENCE & TECHNOLOGY
(S. VIJAYA RAMA RAJU):

a) Yes Sir.

b) No Sir.

c) No concessions and subsidies are given to these projects.

d) Copies of the approved concession agreements and management plans are placed on the table of the House.

శ్రీ జూపూడి ప్రభాకరరావు (నామినేటెడ్) ః అధ్యక్షా,మంత్రిగారు చెప్పిన కాగితాలు మా టేబుల్ మీదకు రాలేదు సార్. మంత్రిగారు ఇచ్చిన సమాధానం ప్రకారం మొదటిదానికి ఉన్నదని చెప్పారు. నేనడిగిన ప్లెక్సీలు, హైటెక్ బార్లు ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. Without taking any permission from the Government, they are constructing all the bars and commercial complexes. దీనికి

ప్రభుత్వం పర్మిషన్ ఇచ్చిందా? లేదా? If at all permission has been given by the Government to the concerned people, the papers be laid before the table. దీని మీద మంత్రిగారిని కొద్దిగా వివరణ ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎస్. విజయరామ రాజు (పాతపట్నం) : సార్, నేను గతంలో కూడా చెప్పాను. ప్రతి దానికి అనుమతి తీసుకునే చేస్తున్నాము. హై టెక్, లో టెక్ అని కాదు బార్లకు అనుమతి ఉంది. 228 ఎకరాలలో దాదాపు 59 హెక్టార్లలో ఈ యాక్టివిటీ చేశారు. అందులో 15 శాతం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ చేసుకోవచ్చు అనేటువంటిది కేంద్రప్రభుత్వం తాలూకు ఉత్తర్వులు, డైరెక్షన్స్ ఖచ్చితంగా ఉన్నాయి. దానికి సంబంధించి 1+1 కన్‌స్ట్రక్షన్ చేయవచ్చు. అదికూడా ఎకో ఫ్రెండ్లీ మెటీరియల్‌తో అని చెప్పడం జరిగింది. ఈ విషయం మేము ఇచ్చిన సమాచారంలో కూడా ఉన్నది. అనుమతి లేకుండా ఏది నిర్మించినా కూలగొట్టడానికి మేము సిద్ధమని చెబుతున్నాను.

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ : అధ్యక్షా, మద్యమనేది పర్యావరణానికి విఘాతము. ఇందులో కూడా ఎకో ఫ్రెండ్లీ అనేది ఉంటుందా సార్?

శ్రీ ఎస్. విజయరామరాజు : మద్యం వల్ల త్రాగిన వారికి అనారోగ్యం గానీ పర్యావరణం కలుషితం కాదు. ధూమపానం వల్ల పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుంది.

(సభలో నవ్వులు)

శ్రీ దాడి వీరభద్రరావు : సార్, చర్చ ఎక్కడికో వెళ్లిపోతున్నది.

ఉ. 10.30

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : సార్, బోయి భీమన్న గారు ఉన్న రోజులలో ఆయన సభలో ఉన్నప్పుడు చాలా సరదాగా "ఒక పెగ్గు అయితే ఏమిటి, రెండు పెగ్గులు అయితే ఏమిటి" అని ... మన హౌస్‌లో పాడి వినిపించారు.

(సభలో నవ్వులు)

శ్రీ దాడి వీరభద్ర రావు : రాష్ట్ర స్థాయిలో ప్రాజెక్టుల గురించి సభ్యులు దిలీప్ గార్ ప్రశ్న వేస్తే, అది చర్చకు వచ్చింది. దానికి మంత్రిగారు కూడా స్పాట్ విజిట్ చేద్దామని చెప్పడం జరిగింది.

MR. CHAIRMAN: Minister is always ready. మీరే not ready అంటున్నారు...

శ్రీ దాడి వీరభద్ర రావు (విశాఖపట్నం) : మినిష్టరు గారు ఫాస్ట్‌గా ఉంటారు. మేము కూడా రెడీ సార్. ప్రశ్న వచ్చింది కాబట్టి, దీనిని స్పెసిమెన్‌గా ఉంచమనడం జరిగింది. మెటీరియల్ అంతా పంపించారు, మాకు చదవడానికి టైం సరిపోదు, దయచేసి ఈ ప్రశ్నను పోస్ట్‌పోన్ చేయవలసిందిగా కోరుతున్నాను. ఈలోపల

మనం దానిని విజిట్ చేసినప్పుడు ఏవైనా విషయాలు ఉంటే, వాటిని కూడా క్లారిఫై చేసుకోవడానికి అవకాశం దొరుకుతుంది. మాకు వచ్చిన సమాచారం మేరకు అక్కడ అనాథరైజ్డ్ కన్‌స్ట్రక్షన్స్ జరిగాయని, వాటిని కనుక మంత్రిగారు చూపించినట్లయితే, మాకు కూడా క్లారిటీ ఉంటుందని మీ ద్వారా కోరుతున్నాను...

MR.CHAIRMAN: Instead of closing, we can visit. After visit, it is always open for reopening the question. Let us close it now. We will give a date.

**<u>డీ బీర్స్ కంపెనీకి ఖనిజాల త్రవ్వకానికి అనుమతి</u>**

ప్రశ్న నెం. 5061 (56)

శ్రీ జూపూడి ప్రభాకరరావు, ఎం.ఎల్.సి.

గౌరవనీయులైన గనులు, భూగర్భ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

(అ) నల్లమల అడవులలో వజ్రాలు, బంగారం గనుల త్రవ్వకానికి డీ బీర్స్ అనే మల్టీనేషనల్ కంపెనీకి అనుమతినిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన విషయం వాస్తవమేనా ;

(ఆ) అయితే, అట్టి గనుల త్రవ్వకపు కార్యకలాపాల వల్ల చెంచు గిరిజనులు అంతరించిపోయే ప్రమాదం వున్నదన్న విషయం ప్రభుత్వానికి తెలుసా?

గౌరవనీయులైన గనులు, భూగర్భ శాఖ మంత్రి (శ్రీమతి గల్లా. అరుణకుమారి)

(అ) లేదండీ.

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ జూపూడి ప్రభాకరరావు ః సార్, ఇది చాలా ఇంపార్టెంట్ ఇష్యూ. తరిగిపోతున్న మానవ జాతుల్లో ఒక ప్రత్యేకమైన జాతి చెంచులు. మన రాష్ట్రంలో మహబుబ్ నగర్, కర్నూలు, ప్రకాశం, నల్గొండ, గుంటూరు, పార్ట్ ఆఫ్ ది రంగారెడ్డిలలో దాదాపు ఏడు జిల్లాలలో నల్లమల అటవీ ప్రాంతం విస్తరించి ఉంది. నల్లమల అటవీ ప్రాంతంలో డీబీర్స్ అనే కంపెనీకి సంబంధించి గోల్డ్ మైన్స్ ఉన్నాయని, వాటిని త్రవ్వుకోవడం కోసం అడవులలో ఉండే చెంచులను evacuate చేయడం కోసం, ఆ సంస్థ పెట్టిన కండీషన్స్‌ను ప్రభుత్వం ఒప్పుకుని, అందుకోసం యుద్ధ ప్రాతిపదికన తులసీరామ్ అనే ఒక స్పెషల్ ఆఫీసర్‌ను పెట్టి, ఆ జాతుల మొత్తాన్ని ఒక ప్రాంతం నుంచి వేరొక ప్రాంతానికి తరలించే కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఆ ప్రాంతంలో 1930వ సంవత్సరానికి ముందే, బ్రిటీషు వారు మన దేశాన్ని పరిపాలించే క్రమంలో ఈ నల్లమల అటవీ ప్రాంతంలో ఈ జాతుల సంరక్షణ కోసం వాళ్లు కొన్ని ఆసుపత్రులను కూడా కట్టడం జరిగింది. శ్రీలంకలో ఉన్నటువంటి జాతులలో ఒక అరుదైన జాతివారు, సౌత్ ఆఫ్రికాలోని నీగ్రో జాతిలో కూడా కొన్ని అరుదైన జాతుల వారి పోలికలున్నవారు మన దేశంలోని నల్లమల అటవీ ప్రాంతంలో చెంచుల జాతులలో ఉన్నారు. వారందరూ కూడా వచ్చే 27, 28 సంవత్సరాలలోనే పూర్తిగా అంతరించి పోయే ప్రమాదం ఉంది. వీరికి సంబంధించి ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నది కానీ అవి సక్రమంగా వారికి అందడం లేదు. వారికి చదువు రాదు, భాష రాదు, జంతువులతోనూ, చెట్లతోనూ, పక్షులతోను సహజీవనం చేస్తూ, కొన్ని క్రూర మృగాలతో పోరాటం చేసి, అక్కడ తినడానికి ఏమీ లేక అక్కడ ఉన్న విషవాయువులను, నీటిని త్రాగి చనిపోతున్నారు. భారత ప్రభుత్వ లెక్కల ప్రకారం ఈ జాతుల మీద అధికారం ఉన్న రెండు ఇన్‌స్టిట్యూషన్లలో ఒకటి మన రాష్ట్ర గవర్నరుకు, రెండవది, భారత రాష్ట్రపతికి మాత్రమే అధికారం ఉండేటట్లుగా ప్రభుత్వం చెప్పడం జరిగింది. ఇందులో మరొక రెండు నిమిషాల సమయం అదనంగా ఇవ్వవలసిందిగా కోరుతున్నాను ఎందుకంటే వ్యాపారాల కోసం మనల్ని మనమే చంపుకునే దశకు వెళ్ళిపోయాము. మానవ మనుగడనే ప్రశ్నించుకునే దశకు మనం వెళ్ళిపోయాము. గతంలో ఒక వ్యక్తిని ఎన్‌కౌంటర్ చేసినప్పుడు, సుప్రీంకోర్టులో కూడా మన జాతిని మనమే చంపుకుంటున్నామా అనే ప్రశ్న కూడా రావడం జరిగింది. మీ ద్వారా నేను సభ దృష్టికి తీసుకువచ్చేదేమిటంటే, ఈ చెంచుల జాతిని గురించి ఇటీవల ప్రముఖ పాత్రికేయులు శ్రీ పొత్తూరి వెంకటేశ్వరరావు, సుప్రీం కోర్టు న్యాయవాది నిరుపమా రెడ్డి గారు, నల్సార్ యూనివర్శిటీ ప్రొఫెసర్ శ్రీ ఎం. శ్రీధర్, మొదలైన వారందరూ ఆ ప్రాంతాలకు వెళ్ళి చూసి, అక్కడ చెంచులు పడుతున్న అవస్థలను గురించి చెప్పడం జరిగింది. వాళ్ళ కుటుంబాలను తరలిస్తే, రూ.10 లక్షలు ఇస్తామని, వాళ్ళను అక్కడ నుంచి వెళ్లిపొమ్మని అంటున్నారు. ప్రస్తుత పాపులేషన్ ప్రకారం ఇక్కడ 1351 కుటుంబాలు మాత్రమే ఉన్నాయి, చెంచుల జనాభాకు సంబంధించి మొత్తం7,060 వరకు ఉన్నారు. ఈ నల్లమల అడవులలో గోల్డ్ మైన్స్, పులుల ప్రాజెక్టులకు సంబంధించి ఉన్నాయి. ఇందులో పులుల ప్రాజెక్టు అనేది ఒక నెపం, వాళ్లు త్రవ్వుకోవలసింది గోల్డ్ మైన్స్. ఆ సంస్థను గోల్డ్ మైన్స్ త్రవ్వుకోమనండి కానీ, ఆ ప్రాంతంలో ఉన్న వారికి అన్యాయం చేయవద్దు. ఇటీవల పార్లమెంట్‌లో శ్రీ జయరాం రమేష్ పర్యావరణ శాఖ మంత్రి, ఫారెస్ట్‌ను మనం చెంచులవలన, ఆటవికుల వలన నష్టపోవడం లేదని, అక్కడ మాఫియా, స్మగ్లర్లు, రియల్ ఎస్టేట్ మొదలైన వారి వలన నష్టపోతున్నారన్నారని చెప్పడం జరిగింది. ఇంత చరిత్ర ఉన్న అటవులకు సంబంధించి గౌరవ మంత్రి గారు నో, అని, does not arise అని అన్నారు, ఇది చాలా అన్యాయం సార్. దీనిని చాలా లోతుల్లోకి వెళ్ళి పరిశీలించవలసిందిగా, ఇక్కడ ఉన్నటువంటి నా సహచర మిత్రులందరికీ కూడా, మాయమవుతున్న మానవ జాతికి సంబంధించిన చెంచుల జాతులను రక్షించాలని, మీ ద్వారా ప్రాధేయపడుతున్నాను.

శ్రీమతి గల్లా అరుణ కుమారి : సార్, సభ్యులు చాలా వివరంగా చెప్పారు. కానీ వారు అడిగిన ప్రశ్నలకు మాత్రం నేను సమాధానాలునం చెప్పదలచుకున్నాను. ఈ చెంచులను మాత్రం ఎక్కడికీ తరలించడం లేదు, అందువలన ఈ ప్రశ్న ఉత్పన్నం కాదని చెప్పడం జరిగింది. National Mineral Policy 1993 ద్వారా కేంద్ర ప్రభుత్వం మినరల్ సెక్టారులో Gold & Diamond exploration mining private sectors జాతీయ మరియు అంతర్జాతీయ కంపెనీలకు ఇచ్చిన అనుమతుల మేరకు పలు మల్టీ నేషనల్ కంపెనీలకు బంగారం మరియు వజ్రాలు వెలికి తీయడం కోసం Reconnaissance పర్మిట్లకు, prospecting licenceకు దరఖాస్తులు చేసుకున్నారు. Mines & Minerals Development Regulation Act 1957, Mineral Concession Rules 1960 ప్రకారం ఏరియల్ సర్వే కోసం 10,000చ.కి.మీ. ఏరియాకు, reconnaissance permits ఇవ్వవచ్చు. అదేవిధంగా, ప్రాస్పెక్టింగ్ లైసెన్సులకు 25చ.కి.మీ.ను Ground exploration కోసం ఇవ్వడం జరుగుతుంది. మినరల్ డెవలప్‌మెంట్‌ను దృష్టిలో ఉంచుకుని, అవసరం అయితే, దీనికన్న ఎక్కువ ఏరియాను కూడా ఇవ్వవచ్చు. మన రాష్ట్రంలో మహబూబ్‌నగర్, కడప, కర్నూలు, అనంతపూర్, చిత్తూరు, నల్గొండ, కృష్ణా, గుంటూరు జిల్లాలలోని కొన్ని ప్రాంతాలలో బంగారం మరియు వజ్రాల నిల్వలు ఉన్నట్లు కనుగొన్నారు. వీటి ధృవీకరణ కోసం Geological survey of India, National Geo Physical Research Institute, Mineral Exploration Corporation Ltd., Director, Mines and Geology వారి పరిశోధనలు కూడా నిర్వహించడం జరిగింది. మహబూబ్‌నగర్ జిల్లాలోని కృష్ణానదీ పరీవాహక ప్రాంతాలలో కృష్ణా రివర్ వ్యాలీలో, గద్వాల సిస్ట్ బెల్ట్‌లో బంగారం నిల్వలు, నారాయణపేట్ కింబర్ లైట్ బెల్ట్ రివర్‌లో వజ్రాల నిల్వలు ఉన్నట్లు, జిఎస్ఐ వారు ప్రాథమికంగా అంచనాకు వచ్చారు. డీబీర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారు మహబూబ్ నగర్ జిల్లాలో మూడు బ్లాకులకు సంబంధించి ఒక్కొక్క బ్లాకుకు 2,000 చ.కి.మీ. కవర్ అయ్యేలా, 6,000చ.కి.మీ. Reconnaissance permits కోసం దరఖాస్తులు చేసుకున్నారు. ఈ మూడు దరఖాస్తులకు నిబంధనల ప్రకారం reconnaissance permits ఇవ్వడం జరిగింది. ఈ పర్మిట్లు 15-12-2009 నుండి, మూడు సంవత్సరముల పాటు వారికి కేటాయించడం జరిగింది. డీబీర్స్ కంపెనీ వారికి కేటాయించిన 6,000చ.కి.మీ. భూమిలో 155చ.కి.మీ. అటవీ భూమి ఉండడం వలన వారు 8-12-2010న దానిని మినహాయించాలని కోరగా, మేము అంగీకరించాము. ప్రస్తుతం వారి ఆధీనంలో 5,845 చ.కి.మీ. మాత్రమే ఉంది. భారత ప్రభుత్వం పర్యావరణ మరియు అటవీ మంత్రిత్వ శాఖ వారి లేఖ తేది:16-12-2008 ద్వారా సర్వే మరియు పరిశోధనలకు సంబంధించి జారీ చేసిన నిబంధనల మేరకు reconnaissance permits కానీ, ప్రాస్పెక్టింగ్ లైసెన్స్ కానీ గ్రాంటు అయిన వారు అటవీ భూములలో వజ్రాల లాంటి ఖనిజాలను ప్రాస్పెక్ట్ చేయాలంటే, 10చ.కి.మీ. ప్రాంతంలో 20 బోర్ హోల్స్ నాలుగు అంగుళాల మేరకు త్రవ్వవచ్చును. దీనికోసం అటవీ శాఖ నుంచి ప్రత్యేక అనుమతి తీసుకోవలసిన అవసరం లేదు. డీబీర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారికి కేవలం reconnaissance permits మాత్రమే ఇవ్వడం జరిగింది. వీరికి ఎటువంటి మైనింగ్ లీజ్ ఇవ్వలేదు. Reconnaissance సర్వే తరువాత, ప్రాస్పెక్టింగ్ లైసెన్సుకు దరఖాస్తు చేసుకుంటారు. తరువాత దానిలో వజ్రాలు ఉన్న, కింబర్ లైట్ పైపులున్నట్లు కనుక తేలితే, వారు మైనింగ్ లీజుకు దరఖాస్తులు చేసుకుంటారు. ఇప్పటివరకూ, వారు ఎటువంటి ఏరియల్ సర్వేలను చేపట్టలేదు. జిఎస్ఐ వారి నివేదికల ప్రకారం reconnaissance survey stream sampling ద్వారా కొనసాగిస్తున్నారు. ఈ అటవీ ప్రాంతాలను reconnaissance permits నుండి వారు స్వచ్ఛందంగా మినహాయించుకున్నందున చెంచులను ఆ ప్రాంతం నుండి తరలిస్తారన్న ఆందోళనకు గురి కావలసిన అవసరం లేదు.

ఉ.10.40

డి బీర్స్ కంపెనీ ప్రైవేటు లిమిటెడ్ వారు రెగ్యులర్‌గా రికనైసెన్స్ రిపోర్టులను, ఫిజికల్ టార్గెట్‌లను, ఫైనాన్షియల్ టార్గెట్‌ల వివరాలను నిబంధనల ప్రకారం ప్రభుత్వానికి సమర్పించడం జరుగుతున్నది. డిసెంబరు 2010 వరకు రూ.4.18 లక్షలను ఖర్చు చేసారు. డి బీర్స్ వారు వారంతట వారు అటవీ ప్రాంతంలో వుండే ల్యాండ్‌ను వదులుకుంటామని అనడం వల్ల అక్కడ వుండే చెంచులను బయటకు తరలించే ఉద్దేశ్యం లేదు, తరలించరు. కాబట్టి గౌరవ సభ్యులు ఈ విషయం గురించి ఆదుర్దా చెందవలసిన అవసరం లేదు.

శ్రీ దాడి వీరభద్రరావు : సర్, డి బీర్స్ సంస్థకు సుమారుగా 15 లక్షల ఎకరాల భూమిని జి.ఒ. నెం.236, 237, 242 ల ప్రకారం హాండోవర్ చేసారా లేదా ? రెండో విషయం, అక్కడ వీరు ఇన్‌వెస్టిగేషన్లు చేయడానికి కేంద్ర ప్రభుత్వంలోని ఏ ఏ శాఖల నుంచి ఏ ఏ అనుమతులు లభించాయి ? తరువాత మూడో విషయం అక్కడ వున్న చెంచులను తరలించడానికి ప్రయత్నాలు చేయడం లేదని మంత్రి గారు చెప్పారు. కాని అక్కడ నుంచి చెంచులను తరలించడానికి అన్ని ప్రయత్నాలూ చేసారు. 50000 మంది చెంచులు అక్కడ వున్నారు. వారిని చాలా ఫోర్స్‌బులీగా మీరు ఇక్కడ వుండడానికి వీలు లేదు, త్రవ్వకాలు ప్రారంభిస్తాము, మీకు ఇబ్బంది వస్తుంది కాబట్టి వెళ్లిపోండి అని వారిని అడుగుతున్న విషయం నిర్వివాదాంశం .

కొంతమంది అక్కడకు వెళ్లి చూచి వచ్చారు. చూచి వచ్చిన వారు స్వయంగా చెప్పారు. ఇన్ని ఆరోపణలు వచ్చినపుడు ప్రభుత్వం నుంచి ఏ ఒక్కరైనా పరిశీలన చేయడానికి ఇన్‌వెస్టిగేషన్ అథారిటీ తరపున అక్కడకు వెళ్లారా, వెళ్లినట్లయితే రిపోర్టు సబ్మిట్ చేసారా ? చెంచులను తరలించడం లేదనే సమాచారం ప్రభుత్వానికి ఎట్లా వచ్చింది ? ఆ వివరాలు చెప్పమని తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : అధ్యక్షా, మొదటగా మంత్రిగారు సమాధానాలు చెబుతూ లేదు, లేదని చెప్పారు. అల్టిమేట్‌గా చాలా పెద్ద ఆన్సర్ చెప్పారు. చెంచులను అక్కడ నుంచి తరలిస్తున్నారనే క్వశ్చన్ మెయిన్ పాయింట్ అయ్యే సరికి, దానికి చాలా పెద్ద ఆన్సర్ చెప్పారు. ఈ హౌజ్ నుంచి మొదట చాలా ఇన్‌ఫర్మేషన్ కన్‌సీల్ చేసారు. ఆర్‌టి‌ఐ యాక్ట్ క్రింద అన్నీ ట్రాన్స్‌పరెంట్ అయ్యాయి. దాని ప్రకారం రహస్యాలను నిగూఢంగా మీ దగ్గర పెట్టుకుని ప్రస్తుతం ఏమీ ఇవ్వలేదు, భవిష్యత్తులో ఇవ్వడానికి స్కోప్ వున్నట్లుగా ఇప్పుడు ఇచ్చిన ఆన్సర్‌లో కూడా ద్యోతకమైంది. ఇప్పుడు వీరభద్రరావు గారు చాలా పెద్ద క్వశ్చన్ అడిగారు. చాలా పెర్టినెంట్‌గా అడిగారు.

15 లక్షల ఎకరాలలో వారు సర్వే చేసి ఏమేమి వున్నాయో చూడడానికి పర్మిషన్ పొంది వున్నారా ? వున్నట్లయితే ఏ జిఒల ద్వారా వారిని మీరు పర్మిట్ చేసారు ? గతంలో మేము బయ్యారం ఇష్యూ గురించి రెయిజ్ చేసినపుడు ఒక్క కలం పోటుతో, ఒక్క జిఒలో ఇచ్చేసారు. 3 మండలాలలో వున్న గ్రామాలు ఎన్ని? చదరపు కిలో మీటర్లు ఎన్ని అనే లెక్కా, పత్రమూ లేదు. రక్ష స్టీల్స్ అనే పేరుతో 1.40 లక్షల ఎకరాల భూమి ఇచ్చేసినట్లుగా వ్రాసేసారు. ఇప్పుడు ఒక్క జిఒ ద్వారా లక్షల ఎకరాల మీద యాజమాన్యపు హక్కులను, అందులోని ఖనిజ సంపద మీద హక్కులను ఒక ప్రైవేటు సంస్థకు ఇచ్చెయ్యడం న్యాయం కాదు, ఈ ఇష్యూ ట్రాన్స్‌పరెంట్‌గా లేదు. మంత్రి గారు సమాధానం చెప్పాలని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీమతి గల్లా అరుణ కుమారి : అధ్యక్షా, రికనైసెన్స్ పర్మిట్ 3 సంవత్సరాల రీజినల్ సర్వే ఇండికేటర్స్ మీద కనుక్కోవడానికి ఇచ్చారు. తరువాత ప్రాస్పెక్టింగ్ లైసెన్స్ 3 సంవత్సరాలు, అవసరమైతే మరొక రెండు

సంవత్సరాలూ వుంటుంది. దీంట్లో మినరల్స్ వున్నట్లుగా కనుక్కొంటే, ఆర్థికంగా వయబుల్ అనుకుంటే మైనింగ్ లీజుకు దరఖాస్తు చేసుకుంటారు. ఇందులో మైనింగ్ లీజుకు దరఖాస్తు చేసుకోలేదు. సర్వే మాత్రం చేస్తున్నారు.

గౌరవ సభ్యులు వీరభద్రరావు గారు అడిగిన ప్రశ్నకు సమాధానం ఏమిటంటే, 6000 చ.కి.మీ.లకు మాత్రం రికనైసెన్స్ పర్మిట్ ఇచ్చాము. అదే విధంగా మైనింగ్ డైరక్టర్, జిల్లా కలెక్టర్, నవంబరు 2010లో విజిట్ చేసారు. ఈ అంశం మీద ఒక విషయం గౌరవ సభ్యుల దృష్టికి తీసుకురాదలచాను. ఈ లైసెన్సును తెలుగు దేశం పార్టీ వారి హయాంలో ఇవ్వడం జరిగింది, మేము పర్స్యూ చేస్తున్నాము. సర్వేకు తెలుగుదేశం పార్టీ, వారి గవర్నమెంట్ ఆర్డర్ ఇచ్చింది.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : తెలుగుదేశం వారి హయాంలో తప్పు జరిగి వున్నట్లయితే దానిని మీరు వెనుకకు తీసుకోండి.

శ్రీమతి గల్లా అరుణ కుమారి : వారు సర్వే చేస్తున్నారు. సర్వే చేసిన తరువాత మైనింగ్ లీజుకు ఇవ్వాలి. మనకు మైనింగ్‌కు వయబిలిటీ వుంటుందనుకుంటే లీజుకు ఇస్తాము. సర్వే చేసేటపుడు డ్రిల్లింగ్ వుండదు. ఒన్లీ ఏరియల్ సర్వే వుంటుంది. అందువల్ల చెంచులను తరలించడమనేది వుండదు. మీకు అను మానాలు వుంటే మీరందరూ కలసి రండి, మనమందరమూ అక్కడకు వెళ్లి చూసి వద్దాము.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : మీరు సభా సంఘం వేయండి, వస్తాము.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, మంత్రిగారు తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఇది జరిగిందని చెప్పారు. ఇది ఎవరి హయాంలో జరిగిందని కాదు. 2009 నవంబరు 16, 24 తేదీలలో 15 లక్షల ఎకరాల భూములను నేను చెప్పిన జి.ఒ.ల ప్రకారంగా అప్పగిస్తూ ఉత్తర్వులను ఇవ్వడం జరిగింది. 2009వ సంవత్స రంలో ఏ ప్రభుత్వం వుంది ? అసలు ఎంత ఎక్స్‌టెంట్ ఆఫ్ ల్యాండ్‌ను ఇవ్వవలసిన అవసరం వుంది ? డి బీర్స్ సంస్థ కాకుండా ఇంకా ఎన్ని బీర్స్‌కు – అంటే ఎన్ని సంస్థలకు ఇటువంటి అనుమతులు మంజూరు చేసారు, వాటి రిజల్ట్ ఏమిటి ?

ఏ ఒక్కరైనా రిజల్ట్ చెప్పారా ? ఇక్కడ వజ్రాలు, ఇతర ఖనిజాలు వున్నాయని ఎవరైనా చెప్పారా ? రిపోర్ట్ సబ్మిట్ చేసారా ? రిపోర్టు సబ్మిట్ చేస్తే వారు మైనింగ్ కోసం దరఖాస్తులు చేసుకున్నారా ? అసలు ఇన్వె స్టిగేషన్ సమయంలోనే వారు మైనింగ్ చేస్తున్నారేమో ? ఎవరు సూపర్‌వైజ్ చేస్తున్నారు? దానిపైన క్లారిటీ కావాలి. అక్కడకు వెళ్లి చూసి వచ్చిన వారు చెప్పారు, చెంచులను అక్కడ నుంచి తరలించే ప్రయత్నాలు చేస్తు న్నారని. మరి మంత్రి గారు చెంచులను అక్కడ నుంచి తరలించమని చెప్పారు. కాబట్టి మంత్రి గారు ఆ హామీని నిలబెట్టుకోవాలి. మరి ఎంత ఎక్స్‌టెంట్ ఆఫ్ ల్యాండ్ అవసరం? దానిని తగ్గించడానికి ప్రయత్నం చేస్తారా ? మిగిలిన వాటికి ఎంతెంత ఇచ్చారు, వాటి రిజల్ట్ ఏమిటి, ల్యాండ్‌ను రెడ్యూస్ చేస్తారా ?

మిస్టర్ ఛైర్మన్ ః మెయిన్ క్వశ్చన్ ఏమిటంటే, చెంచులను అక్కడ నుంచి తరలించకూడదు, అక్కడ వుండే వాతావరణం కాపాడాలి. దానికి మంత్రి గారు సమాధానం చెబుతూ ఎట్టి పరిస్థితులలోనూ చెంచులను తరలించమని చెప్పారు. అవసరమైతే రికార్డులు పరిశీలించి చర్యలు తీసుకుంటామని చెప్పారు.

శ్రీ చుక్కా రామయ్య ః నేను ఆ ప్రాంతం తిరిగి వచ్చాను. లాస్ట్ సెన్సస్ ప్రకారం పాప్యులేషన్ ఎంతుందో తీసుకుంటే, అంతక ముందు వున్న సెన్సస్ ప్రకారం పాప్యులేషన్ ఎంతుందో చూసుకుని, రెండింటికీ తేడా ఏమైనా వుందా అనేది గుర్తించారా ?

శ్రీ జి. తిప్పేస్వామి (అనంతపూర్) ః సర్, మంత్రి గారు మాట్లాడుతూ, అనంతపురం జిల్లాలో గోల్డ్‌మైన్స్‌ను గుర్తించామని, వాటిని కొన్ని కంపెనీలకు ఇచ్చామని అన్నారు. అనంతపురం జిల్లాలో ఏ ప్రాంతంలో ఎన్ని ఎకరాలను ఏ కంపెనీకి ఇచ్చారని అడుగుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ ః మీరు సెపరేట్ క్వశ్చన్ వేయండి.

శ్రీమతి గల్లా అరుణ కుమారి ః అనంతపురంలో కొన్ని ప్రాంతాలలో వున్నాయని తెలిసింది, రికనైసెన్స్ సర్వేకు ఇచ్చామని చెప్పాను కాని, ప్రైవేటు కంపెనీలకు ఇచ్చామని చెప్పలేదు. ఒక కంపెనీకి 10000 చ.కి.మీ.లు రికనైసెన్స్ పర్మిషన్ ఇవ్వవచ్చు. అదే విధంగా 2009లో మేము ఇచ్చామని వారు చెబుతున్నారు. కాని టిడిపి గవర్నమెంటులో 2001-02లో డి బీర్స్ కంపెనీకి 9900 స్క్వేర్ కిలో మీటర్లు ఇవ్వడం జరిగింది. హెచ్ఎండిసికి 2300 స్క్వేర్ కిలో మీటర్లు , రేషన్-2 కు 9800 స్క్వేర్ కిలో మీటర్లు, జియో, మైసూరుకు 4500 స్క్వేర్ కిలో మీటర్లు, ఎఎంఐసికు 4700 స్క్వేర్ కిలో మీటర్లు 2001-02లో టిడిపి గవర్నమెంట్‌లో కూడా ఇవ్వడం జరిగింది.

ఉ.10.50

అదే విధంగా, అనంతపూర్ జిల్లాలో డీ బీర్స్ -2 రికైనసెన్స్ పర్మిట్‌లో ఎటువంటి రిజల్ట్ రాలేదు కాబట్టి వారు ఎటువంటి ఆందోళన చెందాల్సిన పని లేదు. NMDC కి అనంతపూర్‌లో ప్రాస్పెక్ట్ లైసెన్స్‌లో రిజల్ట్ ఇంకా రాలేదు. అదే విధంగా అమీన్ వారికి అనంతపూర్‌లో రిజల్ట్ రాలేదు.

శ్రీ దాడి వీరభద్రరావుః అధ్యక్షా, ఎక్స్‌టెంట్ ఆఫ్ ల్యాండ్‌ను తగ్గించడానికేమైనా అవకాశమున్నదా అని అడిగాము. మంత్రిగారు టి.డి.పి ప్రభుత్వం వారు సంబంధిత ల్యాండ్‌ను ఇచ్చారని చెబుతున్నారు. మేం తగ్గించమని అడుగుతున్నాం కాబట్టి ఇప్పుడు మీరు తగ్గించండి.

శ్రీమతి గల్లా అరుణ కుమారిః అధ్యక్షా, ఎక్కడ మినరల్ ఉంటే అక్కడే చేశారు. ఎక్స్‌టెంట్ ఆఫ్ ల్యాండ్ ఇవ్వడానికి సర్వే చేసి ఎక్కడైతే అవసరమున్నదో అక్కడే...........

శ్రీ దాడి వీరభద్రరావుః ఇంతవరకు అటువంటిదేమైనా చేశారా?

శ్రీమతి గల్లా అరుణ కుమారిః అటువంటిదేమీ లేదు. మూడు సంవత్సరాలు సర్వే కోసం టైం ఇచ్చాం కాబట్టి ఆ మూడు సంవత్సరాలు చూస్తాము.

SRI JUPUDI PRABHAKAR RAO: Sir, I am most bothered about the chenchus. ఎందుకంటే తవ్వేకొద్దీ బంగారం వస్తుందో లేదో నాకైతే తెలియదు గానీ దీని వెనక చాలా విషయాలు బయటికొస్తున్నాయి. మంత్రిగారు మాట్లాడేటప్పుడు చెంచులను తరలించడం లేదని చెప్పారు. చెంచులను తరలించకపోతే తులసీరాం అనే స్పెషల్ ఆఫీసర్‌ను ఎంక్వైరీ కోసం ఎందుకు వేశారు? రెండవది మంత్రిగారు జిల్లా కలెక్టర్ వెళ్లి దానిని పరిశీలించారని చెప్పారు. ఏ జిల్లా కలెక్టర్ పరిశీలనకు వెళ్లారనేది చెప్పాలి. ఇది ఏడు జిల్లాలకు సంబంధించిన అంశం. నేను కొన్ని పేర్లు ఇచ్చాను అవి పొత్తూరు వెంకటేశ్వరరావు, జర్నలిస్టుల లిస్టు కూడా ఇచ్చాను. మూడవది 1931 సంవత్సరంలో సుందరం అనే ఐఏఎస్ ఆఫీసర్ చెంచుల కోసం హాస్పటల్‌ను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. అత్తాపూర్ అనే ఒక గ్రామంలో చెంచుల సంరక్షణ కోసం ఈ హాస్పటల్ పెడితే వారు నక్సలైట్లకు అన్నం పెడుతున్నారని ఆ హాస్పటల్‌ను వేరే ప్రాంతానికి తరలించడం జరిగింది. అంటే వివిధ జాతుల వారిని సంరక్షించాల్సిన బాధ్యతను ప్రక్కన పెట్టి సరిగా ప్రవర్తించకపోగా తులసీరాం అనే ఐఏఎస్ ఆఫీసర్‌ను ఎందుకు వేశారు? 1931 లో బ్రిటిష్‌వారు సుందరం అనే ఐఏఎస్ ఆఫీసర్‌ను వేసి తీసుకున్నటువంటి ఈ ప్రొటెక్టివ్ మెజర్స్ ఏవైతే ఉన్నాయో, వాటినుంచి మనం ఎందుకు తప్పుకుంటున్నాం అనే దాని గురించి సమాధానం కావాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీమతి గల్లా అరుణ కుమారిః అధ్యక్షా, మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ నుంచి సంబంధిత రిపోర్టును తెప్పిస్తాము. అదే విధంగా ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంటు వారితో డిస్కస్ చేసి సమాధానాలు పంపించడం జరుగుతుంది.

MR.CHAIRMAN: Veerabhadra Rao Garu please put your question.

<u>హిందూ జా విద్యుత్ ప్లాంటుకు విశాఖలో భూకేటాయింపు</u>

ప్రశ్న నెం. 5149

సర్వశ్రీ
దాడి వీరభద్రరావు,
వెంకట శివారెడ్డి ముండ్ల,
ఆరికల నర్సారెడ్డి,
ఎం.ఎల్.సిలు.,

గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయజేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

ఎ) హిందూజాలు ప్రతిపాదిత విద్యుత్తు ప్లాంటును మొదట యూనిటు ఒక్కంటికి రూ. 1.70 పైసల చొప్పున పిపిఎలో 100 శాతం ఉత్పత్తిని ప్రతిపాదించి, విశాఖపట్నంలో నామమాత్రపు ధరకు భూమిని పొందిన విషయం వాస్తవమేనా ;

బి) హిందూజాలు తన ఉత్పత్తిలో 25 శాతం ఉత్పత్తిని మాత్రమే 25 సంవత్సరాల వరకు ప్రభుత్వానికి విక్రయించడానికి ఇటీవలే ప్రతిపాదించిన విషయం కూడా వాస్తవమేనా ;

సి) 580 మె గావాట్లను మార్కెట్ ధరకు ప్రభుత్వానికి విక్రయించాలని వారు ప్రతిపాదించిన విషయం కూడా వాస్తవమేనా ;

డి) అయితే, 25 సంవత్సరాలలో 1,69,650 మిలియన్ యూనిట్ల విద్యుత్తును ప్రభుత్వం కోల్పోయి, మార్కెట్ రేటుతో కొనుగోలు చేయడం ద్వారా వేలాది కోట్ల మేర నష్టం వాటిల్లుతుందా ;

ఇ) ప్రాధమిక పిపిఎ ప్రకారం 100 శాతం సరఫరాకు బదులుగా హిందూజాల అతిక్రమణ ప్రతిపాదనలకు ప్రభుత్వం సమ్మతించడమవుతున్నదా ;

-2-

## సమాధానం

ఎ) హిందూజా ప్రతిపాదిత విద్యుత్తు ప్లాంటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్తు బోర్డుతో చేసుకున్న విద్యుత్తు కొనుగోలు ఒప్పందం ప్రకారం ప్రభుత్వానికి 100 శాతం ఉత్పత్తిని సమకూరుస్తామని ప్రతిపాదించింది. కేంద్ర విద్యుత్తు ఆధారిటీ చే ఆమోదించబడిన విద్యుత్తు ప్రాజెక్టు మూలధనం వ్యయం ఆధారంగా టారిఫ్ ను నిర్ణయించడం జరుగుతుంది. 22-3-1999 తేదీ గల రెవెన్యూ ( అసైన్. 1 ) శాఖ జి.ఓ.ఎం.ఎస్ నెం. 239 ప్రకారం ఎకరాకు రూ. 2.25 లక్షల చొప్పున 1122.38 ఎకరాల విస్తీర్ణం భూమిని ప్రభుత్వం కేటాయించింది.

బి) అవునండీ.

సి) అవునండీ.

డి) లేదండీ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మెస్సర్స్ హిందూజా జాతీయ విద్యుత్తు కార్పోరేషన్ లిమిటెడ్ ప్రతిపాదనలపై ఇంకా నిర్ణయాన్ని తీసుకోవలసి ఉంది.

ఇ) లేదండీ. విద్యుత్తు కొనుగోలు ఒప్పందం దీర్ఘకాలం వర్తింపులో ఉండదు.

**( పై సమాధానం గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారి ఆమోదం పొందింది. )**

**ఇంధనం (విద్యుత్తు.I) శాఖ,**

**యు.ఓ. నోటునెం.946/విద్యుత్తు.I(1)/2011-2, తేదీః 25-02-2011.**

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా హిందూజా వారికి సుమారు ఇరవై అయిదు సంవత్సరాల కిందట వారు ప్రాజెక్టు కడతామంటే స్థలం కేటాయించడం జరిగింది. అంతే కాకుండా, వారికి కన్‌సెషన్ ఇవ్వడం కోసం రైతులను నష్టపరచి కూడా సుమారు రెండు లక్షల రూపాయలు ఎకరానికి ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం తరపు

నుంచి వాటర్ ప్రొవైడ్ చేయడం జరిగింది. తర్వాత నూరు శాతం పవర్ ప్రొడ్యూస్ అయిన ఉత్పత్తిని ప్రభుత్వానికి ఇవ్వడం కోసమని PPA అగ్రిమెంట్ కూడా అరైవ్ అవడం జరిగింది. ఇంతవరకు దానిని మొదలు పెట్టలేదు. తర్వాత ఆ అగ్రిమెంట్‌ను రద్దు చేసిన మాట వాస్తవమా? రాజశేఖర్‌రెడ్డి గారి టైంలో మళ్లీ వాళ్లను పిలిచి మాట్లాడిన తర్వాత తిరిగి దానిని రెస్టోర్ చేసిన విషయం వాస్తవమేనా? రెస్టోర్ చేసిన తర్వాత వీళ్లు మళ్లీ ఇరవై అయిదు శాతం మాత్రమే ప్రభుత్వానికిస్తూ డెబ్బై అయిదు శాతం డైరెక్టుగా అమ్ముకోవడానికి వారు అనుమతి అడిగారు. దానికి మీరు కూడా అగ్రీ అయ్యారు. దానిని అనుమతించకుండా తర్వాత రాజశేఖర్ రెడ్డిగారు రిజెక్ట్ చేసిన మాట వాస్తవమా? నూటికి నూరు శాతం పవర్ ప్రాజెక్టు గవర్నమెంటుకే ఇవ్వాలి. డెబ్బై అయిదు శాతం బయట అమ్ముకోవడానికి వీలు లేదనే నిర్ణయం మినిట్స్‌లో తీసుకున్న విషయం వాస్తవమా? అటువంటి పరిస్థితులలో ఇప్పుడు అగ్రిమెంటు ఉన్నట్లా, లేనట్లా ? అగ్రిమెంటులో ఏం రాశారంటే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హిందూజా జాతీయ విద్యుత్తు కార్పోరేషన్ లిమిటెడ్ ప్రతిపాదనలపై ఇంకా నిర్ణయాన్ని తీసుకోవలసి ఉంది. విద్యుత్తు కొనుగోలు ఒప్పందం దీర్ఘకాలం వర్తింపులో ఉండదు. అది ఎంత కాలం వర్తింపులో ఉండదనే దాని గురించి ఒక జనరల్ స్టేట్‌మెంటు మీరెలా ఇస్తారు? ఇరవై అయిదు సంవత్సరాలకు ఒక అగ్రిమెంటు ఉంటే ఆ ఇరవై అయిదు సంవత్సరాలకు అగ్రిమెంటు ఎగ్జిస్టెన్స్‌లో ఉంటుంది కదా? అసలు ఎగ్జిస్టెన్స్‌లో ఉండదనే పాలసీ ఎలా వచ్చింది? ఇప్పుడు ఆ అగ్రిమెంటు ఉన్నదా లేదా? అగ్రిమెంటు లేకుండా పవర్ ప్రాజెక్టును వారు ఎలా ప్రారంభిస్తున్నారు? How you are allowing them? ఏ రకమైన అగ్రిమెంటు లేనప్పుడు నిర్మాణాన్ని ఆపివేయాలి. ఇప్పుడే నిర్మాణం మొదలు పెట్టినట్లుగా వారు తిప్పలు పడుతున్నారు.

ఈ మధ్యనే ట్రాన్స్‌కో వారు పవర్ కొనుగోలు చేయడం కోసం ఒక అడ్వర్టైజ్‌మెంటునిస్తే హిందూజా వారు అందులో టెండర్ వేసి 550 మెగావాట్ల వరకు మేం సప్లై చేస్తామని ఇవ్వడం జరిగింది, దానిని టెక్నికల్ బిడ్ కూడా ఒప్పుకున్నారు. దానికి ప్రైస్ బిడ్ కూడా ఫార్వర్డ్ చేయాల్సిందిగా వారికి పర్మీషన్ ఇచ్చినట్లుగా కూడా మాకు తెలిసింది. అది ఎంతవరకు నిజం. అసలు ఇది ఎలా జరుగుతుంది? గవర్నమెంటుకు నూటికి నూరు శాతం సప్లై చేస్తామన్న కంపెనీకి 25%, 75% అనుమతినిచ్చారు. అనుమతిని మనం ఇంకా ఇవ్వలేదు. 75% కి ఇవ్వాల్టివరకు గవర్నమెంటు ఒప్పుకోలేదు. పాత PPA క్యాన్సిల్ కాలేదు. కొత్త PPA అగ్రిమెంటు కాలేదు. అగ్రిమెంటు కానప్పుడు ట్రాన్స్‌కో వారు ఈ టెండర్‌ను ఎలా యాక్సెప్ట్ చేశారు? వాళ్లు ఈ టెండర్‌ను రెఫ్యూజ్ చేయాలి కదా? రెఫ్యూజ్ చేయకపోతే గవర్నమెంటు ఏం చేస్తుందండీ? మీరు దానిని ఆటంక పర్చి వద్దతు తెలియజేయాల్సిన అవసరమున్నది. దీనివల్ల 260 మెగావాట్లు మాత్రమే గవర్నమెంటుకు ఇస్తారు. 780 మెగావాట్లు వారు డైరెక్టుగా మార్కెట్లో అమ్ముకుంటారు. ఇప్పుడు ట్రాన్స్‌కో వారు ఇచ్చినదానివల్ల 25%, 75% కు గవర్నమెంటు గనుక ఒప్పుకుంటే భవిష్యత్తులో 780 మెగావాట్లు మనం ప్రైవేటుగా కొనుగోలు చేయాల్సిన అవసరముంటుంది. ఈ విధంగా మనం కొనుగోలు చేస్తే ఇరవై అయిదు సంవత్సరాలలో యాభై వేల కోట్ల రూపాయలు మనకు నష్టం వస్తుంది. యాభై వేల రూపాయలు కంపెనీకి లాభమొస్తే, to that extent యాభై వేల కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వానికి నష్టం వస్తుంది. ఇంత నష్టాన్ని మనం భరించి మనం కొత్త అగ్రిమెంటును యాక్సెప్ట్ చేయాల్సిన అవసరమున్నదా? ఇవి రాష్ట్ర ప్రయోజనాలకు మంచివేనా? దీని గురించి మంత్రిగారు సమాధానం చెప్పాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ టి.జి.వి కృష్ణారెడ్డి (గుంటూరు) : అధ్యక్షా, హిందూజాకి వాటర్ ప్రొవైడ్ చేయడమే కాకుండా కోల్ లింకేజ్ కూడా ఇచ్చిన మాట వాస్తవమేనా? రెండవది కీ.శే.రాజశేఖర్‌రెడ్డి గారు ఉన్నప్పుడు లేటెస్ట్‌గా పిలిచి వంద శాతం ఇస్తేనే ఈ ప్రాజెక్టును కంటిన్యూ చేయాలి లేకపోతే లేదని మినిట్స్ రాసినవి బయట పెట్టగలరా? అలాగే

ఒకవేళ పాత ఒప్పందాన్ని రద్దు చేసి కొత్తగా వాళ్లు ప్రతిపాదించినట్లుగా ఇరవై అయిదు శాతమే ప్రభుత్వానికి, డెబ్బై అయిదు శాతం వాళ్లు చేసుకునేటట్లైతే ప్రభుత్వానికి వచ్చే నష్టమెంత? అసలు ఇన్ని సంవత్సరాలుగా వారు ప్రాజెక్టును స్థాపించకుండా స్థలాన్ని ఆక్రమించుకున్నప్పుడు ప్రభుత్వం ఎందుకున్నది? జెన్‌కో ద్వారా కోల్ లింకేజ్ ఉన్నది కాబట్టి మనమే ప్రాజెక్టు ఎందుకు పెట్టుకోకూడదు?

ఉ. 11.00

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: గౌరవనీయులు శ్రీ దాడి వీరభద్రరావు గారు......

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు: ఛైర్మన్ గారు, నాకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వండి. Already I have permitted him.

మిస్టర్ ఛైర్మన్: మీరు అప్పుడు రెడీగా లేరు సార్. (addressing Sri Puvvada Nageshwara Rao) How can I miss such a great personality?. సరే మాట్లాడండి.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు: సార్, 'అ' ప్రశ్నకు సమాధానం అవునండి అని మంత్రి గారు అన్నారు. కానీ ఆ ప్రపోజల్ ఎప్పుడొచ్చిందనేది కావాలి. రాజశేఖరరెడ్డి గారు చనిపోయినప్పుడా? లేదా అంతకు ముందే ఆ ప్రపోజల్ పెట్టారా? ఏ తారీఖు నాడు ఆ ప్రపోజల్ వచ్చిందనేది తెలియాల్సి ఉందనేది మొదటిది. రెండవ విషయమేమిటంటే, 'ఇ' ప్రశ్నకు సంబంధించి, "580 మెగావాట్లను మార్కెట్ ధరకు ప్రభుత్వానికి విక్రయించాలని హిందూజాలు ప్రతిపాదించిన విషయమై" కూడా, మంత్రి గారు అవునని సమాధానం చెప్పడం జరిగింది. నిజానికి ఎక్కడిదా విద్యుత్తు అనేది తెలియాలి. నిజంగా ఉండేదానా, లేదా నోషనలా? ఎందుకంటే ఏది పర్మిషన్ లేదని అంటున్నారు. As on today, మీరు ఇందాక మాకు ఇచ్చిన స్టేట్‌మెంట్ ద్వారా, అది కరెక్ట్ కాదని, ఇది కరెక్ట్ కాదనేది ఏది పర్మిషన్ ఉన్నట్టు కనిపించడం లేదు. If that is the case, how can they take this 580 MW as the basis? తారీఖు తెలియాలి, దాని వల్ల చాలా విషయాలు బయట పడతాయి. శ్రీ వీరభద్ర రావు గారు ఈ ప్రశ్నను ఎందుకు వేశారంటే, రాష్ట్రానికి సంబంధించినటువంటి కొన్ని వందల, వేల కోట్ల రూపాయలు ప్రభుత్వానికి నష్టం కల్గకుండా కాపాడడానికి ఉపయోగపడేది. కాబట్టి దయచేసి సమాధానం చెప్పమని నేను మీ ద్వారా కోరుతున్నాను. అది ఏమైనా రాష్ట్రానికి ఉపయోగపడితే, We will be very happy Sir.

అశ్రీ పొన్నాల లక్ష్మయ్య (జనగాం) : అనుమానాలు తీర్చడానికి చాలా ప్రశ్నలను గౌరవ సభ్యులు వేశారు. చాలా సంతోషం. ప్రభుత్వం ఈ విషయంలో ఏ అంశాన్ని గానీ, పదాన్ని గానీ దాచిపెట్టి, ఈ ప్రభుత్వాన్ని నడిపించే అవసరం గానీ, ఆవశ్యకత గానీ ఏమీ లేదని నేను మొదటగా మీ ద్వారా గౌరవ సభ్యులకు చెప్పదలచాను. తరువాత మిత్రులు మాట్లాడుతూ, అగ్రిమెంట్ రద్దు అయిందా, లేదా అని ప్రశ్నించారు. The PPA was entered sometime in the year 1997 and it expired in the year 2001 and it was not renewed thereafter. Please note that this Agreement is not renewed by the Government. APSEB ఒరిజినల్‌గా అగ్రిమెంట్ ఒప్పందం చేసుకున్న తరువాత, APSEB, TRANSCO, GENCO క్రింద విడిపోయిన తరువాత TRANSCO ఒప్పందాన్ని బదలాయించిన తరువాత, ఈ సందర్భం క్రింద 2001వ సంవత్సరం వరకు ఉన్న ఒప్పందాన్ని ప్రభుత్వం రెన్యువల్ చేయలేదు. దీన్ని గమనించాలి. అంటే ఒప్పందం under suspension. న్యాచురల్‌గా లీగల్ టర్మినాలజీ ఏ విధంగా ఉంటుందనేది, that, we will discuss and debate later on. తరువాత గౌరవ సభ్యులు

మాట్లాడుతూ, is it restored during Y.S.R. time? అని అడిగారు. కానీ, it is not restored, but it is being discussed and negotiated. Please kindly make a note. తరువాత, not for 25 years, it was till 2001 only. మీరన్నట్టుగా 25 years long term అనుకున్నది వాస్తవం కాదు. ఇది కేవలం 2001వరకే ఉన్నది. The validity of the Agreement is not for a long term, not for ever, not for 25 years even. It is only till 2001 and expired in the year 2001 itself. 2001వ సంవత్సరంలో అగ్రిమెంట్ ఒప్పందం రద్దు అయింది.

శ్రీ దాడి వీరభద్రరావు: ఆ అగ్రిమెంట్ వివరాలు ఏమిటి?

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అగ్రిమెంట్ వివరాలు నూటికి నూరు శాతం ఇచ్చే విధంగా, దానికి అనుకూలంగా ఉంటుంది.

శ్రీ దాడి వీరభద్రరావు: అగ్రిమెంట్ ఎన్ని సంవత్సరాలు ఉంటుంది?

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అగ్రిమెంట్ ఉన్నంత కాలం దాని మీద ఉంటుంది. ఫిక్స్‌డ్ కాస్ట్ తరువాత ఆ ఒప్పందం 25 సంవత్సరాలకు. కానీ 25 సంవత్సరాలకైనా ఫిక్స్‌డ్ కాస్ట్ పైనా 25 సంవత్సరాలకు లెక్కింపబడుతుంది. తరువాత variable cost ప్రతి సంవత్సరం according to the norms, that will change అనేది మీకు కూడా తెలుసు. అయితే 25 సంవత్సరాల కోసం అగ్రిమెంట్ అనే ఒప్పందమేదైతే ఉందో, ఇది అమలుకాని నేపథ్యంలో 2001వ సంవత్సరంలో రెన్యువల్ చేయాల్సిన పరిస్థితుల్లో ఆ కంపెనీ ప్రభుత్వాన్ని కోరినప్పటికీ, ప్రభుత్వం దీన్ని రెన్యువల్ చేయలేదు అంటే ఏమిటి? వాళ్లు ఎఫెక్టివ్ స్టెప్స్ తీసుకోలేదు కాబట్టి ఈ ఒప్పందాన్ని 2001వ సంవత్సరంలోనే రెన్యువల్ చేయకుండా పెండింగ్‌లో ఉంచారు. ఇది న్యాయపరమైన చిక్కుల్లో ఇముడుకుని, ఉత్తర ప్రత్యుత్తరాల మధ్య, న్యాయ నిపుణుల వాదనల మీద 2001వ సంవత్సరం నాటికి ఆధారపడి ఉండవచ్చు. తదుపరి 2007వ సంవత్సరంలో రాజశేఖరరెడ్డి గారి న్యాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రెండవసారి అధికారంలోకి వచ్చిన తరువాత, the Company has given a letter stating that we will go as 'Merchant Power Plant' under the new policy guidelines of the Government of India which came into force in the year 2003. Then they offered 25% of the power at the cost, which is equivalent to Simhadri Stage I power plant cost basically. ఎందుకంటే, ఆ రోజుల్లో ఆ విద్యుత్తు ప్లాంట్ వచ్చింది కాబట్టి ఆ ప్లాంట్‌కు అనుగుణంగా మనం మొదటి నుంచి అడుగుతున్నాం కాబట్టి ఆ రేటుకు ఇస్తామనే మాటను వారు చెప్పారు.

శ్రీ దాడి వీరభద్రరావు: ఎన్.టి.పి.సి. రేటుకా?

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: ఎన్.టి.పి.సి. రేటుకు ఇస్తామనీ, కేవలం అది కూడా 25 శాతం మేరకే ఇస్తామనేది వాళ్ల ప్రతిపాదన మాత్రమే. ఆ ప్రతిపాదన కూడా కొత్త విద్యుత్తు చట్టం క్రింద పరిగణనలోనికి రాదు. కొత్త విద్యుతు చట్టం క్రిందకు వచ్చే పవర్ మర్చంట్స్ ఎవరైతే ఉన్నారో, they are free to sell to anyone, anywhere in the country. అది కొత్త చట్టం. కానీ రాష్ట్ర ప్రభుత్వం గతంలోనే భూమిని దానికి కేటాయించిన నేపథ్యంలో, దానికి కావల్సిన అనుమతులను సమకూర్చిన నేపథ్యంలో, దానికి కావల్సిన కోల్ లింకేజ్ విషయంలో గతంలో తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా, which is not in force again. Anyway, it is their responsibility to get the coal as of now. In that case, they have offered themselves

@ 25%, but the Government was not happy and it is under discussions and negotiations as far as this is concerned.

శ్రీ దాడి వీరభద్రరావు: వైఎస్ఆర్ మీటింగ్ మినిట్స్ ఏమిటి?

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: వైఎస్ఆర్ మీటింగ్ మినిట్స్‌లో ఈ 25 శాతమనే అంశాన్ని పరిశీలించినారు. కానీ గతంలో 2003వ సంవత్సరం కంటే ముందు వచ్చిన కంపెనీల మాదిరిగా పి.పి.ఎ.లు ఉండడం మంచిదనే మాట వచ్చిన నేపథ్యంలో, ఇది వంద శాతం క్రింద వస్తున్నదని అనుకోవడం జరుగుతున్నది. కానీ ఈ వంద శాతం గానీ, ఇరవై ఐదు శాతం గానీ కొత్త విద్యుత్తు చట్టం క్రిందకు, పరిధిలోనికి రాదు. ఇది గమనించాల్సిన విషయం. కొత్త చట్టం 2003వ సంవత్సరంలో వచ్చిన తరువాత ఎవరు విద్యుత్తు ఉత్పాదన చేసినా, ఎవరికి ఆబ్లిగేషన్ లేకుండా, ఏ రాష్ట్రానికైనా, ఏ వ్యక్తికైనా, ఎవరికైనా విద్యుత్తును అమ్ముకునే విధానం ఉన్న నేపథ్యంలో ఈ 25 శాతమని, వంద శాతమనే కండీషన్ పెట్టడానికి ఆస్కారం లేదు. కానీ, గతంలోనే ఈ 1200, 1300 ఎకరాల భూమిని ఇచ్చిన నేపథ్యంలో, అనుమతులను వారికి అందజేసినందుకు, దాన్ని రెన్యువల్ చేసుకునే బాధ్యత వాళ్ల మీదే ఉంది కాబట్టి, ఒకవేళ అది రెన్యువల్ కాకపోయినా, వాళ్లదే ఆ బాధ్యతే కాబట్టి, ఈ 25 శాతానికి, వంద శాతానికి గుర్తింపు లేదనే విషయాన్ని కూడా చట్ట పరిధి క్రిందకు రాదనే విషయాన్ని కూడా గుర్తించాలని నేను మీ ద్వారా గౌరవ సభ్యులను కోరుతున్నాను. కానీ, 25 శాతం ఇచ్చింది అని అంటున్నారు. ఆ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పుకోలేదు. రాష్ట్ర ప్రభుత్వం ఇంకా ఎక్కువ కావాలని అడుగుతున్నాం. వాళ్లేమో మేము ఇంత కంటే ఎక్కువగా ఇవ్వలేమనే మాటను రెండు, మూడు పర్యాయాలు వచ్చి మాట్లాడడం జరిగింది. అయినా రాష్ట్ర ప్రభుత్వం ఇంకా ఎక్కువ శాతం తక్కువ ధరకు ఇచ్చే విషయంలో వత్తిడి తీసుకువస్తుందనే విషయాన్ని నేను మీ ద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను. ఆ విషయంలో ఇప్పటి వరకు ఇంకా ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు.

శ్రీ దాడి వీరభద్రరావు: ట్రాన్స్‌కో టెండర్స్ గురించి చెప్పండి మంత్రి గారు?

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: Tender Acceptance ఎట్లా వచ్చిందనే విషయం గురించి నేను చెబుతాను. భవిష్యతులో నిర్మాణం చేయగల్గిన సంస్థలు ఏవైనా గానీ, హిందూజానే కాదు, ఏవైనా గానీ, భవిష్యతు సరఫరా కోసం టెండర్లో పాల్గొనే అవకాశం కేంద్ర ప్రభుత్వం చట్టంలో ఉందనే విషయాన్ని నేను సభ్యులకు మీ ద్వారా గుర్తు చేస్తున్నాను. ఇది కేవలం వీళ్లు చేస్తారని, వీళ్ల కోసమే ఈ 580 మెగావాట్ల విద్యుతుకు సంబంధించిన టెండర్లను యాక్సప్ట్ చేస్తున్నట్టుగా వచ్చే అనుమానానికి ఆస్కారం లేదు. ఇందులో దాదాపు తొమ్మిది మంది పాల్గొన్నారు. ఆ పాల్గొన్న తొమ్మిది మంది కూడా, ప్రస్తుతం ఉత్పాదనలో లేని వాళ్లు మాత్రమే. భవిష్యతులో 2013-14, ఆ తరువాత ఉత్పత్తిలోకి వచ్చే prospective producers మాత్రమే దీంట్లో పాల్గొన్నారు. అందులో హిందూజా ఒకటి. దీన్ని గమనించమని నేను మీ ద్వారా గౌరవ సభ్యులను కోరుతున్నాను.

ఈ కేశవన్ మీటింగ్‌లో 580 మెగావాట్లు. నేదురుమల్లి 25 శాతానికి ఇస్తారా? వంద శాతానికి ఇస్తారా? ఎట్లా ఇస్తాడనే నిర్ణయాన్ని ప్రక్కన పెట్టి, 580 మెగావాట్లు కేశవన్ మీటింగ్‌లో, తొమ్మిది మంది లాగా వీళ్లు కూడా కోట్ చేసిన విషయం వాస్తవమనేదాన్ని గమనించాలి. దీని వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి లాభమే జరుగుతుంది తప్ప నష్టం జరగడానికి అవకాశ ం లేదు. ఒకవేళ వాళ్లు ప్రొడక్షన్‌కు వచ్చి విద్యుతును అందిస్తామంటే ప్రభుత్వానికి ఎటువంటి నష్టం జరగదు.

శ్రీ దాడి వీరభద్రరావు: హయ్యర్ రేటే కదా!

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: మీరన్నట్టుగా తొమ్మిది మందిలో హయ్యర్ రేటైతే కానే కాదు.

శ్రీ దాడి వీరభద్రరావు: మంత్రి గారు చాలా చమత్కారంగా మాట్లాడతారు.

మిస్టర్ ఛైర్మన్: మంత్రి గారు ఇంటి దగ్గర హోం వర్క్ చేసుకుని వస్తారు. అందుకే ఆ విధంగా చెబుతారు.

(సభలో నవ్వులు)

శ్రీ దాడి వీరభద్రరావు: కాదు సార్, ఆ టెండర్స్‌లో ఎవరు హయ్యర్ అనే విషయం జోలికి నేను పోవడం లేదండి. ఇక్కడ మనం మాట్లాడుకోవాల్సిందేమిటంటే,

ఉ.11.10

శ్రీ దాడి వీరభద్రరావు : ఆ టెండర్స్‌లో ఎవరు హయ్యస్ట్, ఎవరు లోయస్ట్ అనే దాని జోలికి వెళ్ళడం లేదు. ఇక్కడ మనం మాట్లాడాల్సిందేమంటే? అది మనకు లాభదాయకం కదా అంటారు. ఇక్కడైతే రూ.1.70 పైలకే ఇక్కడ మొట్టమొదటిసారి అగ్రిమెంట్ ఉండడం జరిగింది. ఒరిజినల్ అగ్రిమెంట్ ఏదో చెప్పండి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : సింహాద్రి థర్మల్ పవర్ స్టేషన్ స్టేజ్ 2కి ఏదైతే ఉందో దాని పెట్టుబడి దీంతో పరిశీలిస్తే హిందూజాల పెట్టుబడి దాదాపు రూ.800 కోట్ల పై చిలుకు ఉన్నదనే కారణంతోనే ఇంత ఎక్కువ పెట్టుబడి వల్ల విద్యుత్ ధర ఎక్కువగా ఉంటుందనే విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం గమనించి ఎక్కువ పెట్టుబడిని మేము అంగీకరించము అనే ఉద్దేశ్యంతో వాళ్ళతో సమీక్షించిన నేపథ్యంలోనే ఈ 2001 గడువు పూర్తయిందనే విషయాన్ని గుర్తించాలి.

(అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావు : ఎవరైనా సరే పారిశ్రామికవేత్త సొంతంగా తన డబ్బుతో గవర్నమెంట్ ప్రమేయం లేకుండా రైతును ఒప్పించుకొని, ల్యాండ్‌ను అక్వయర్ చేసుకొని దాని తన తాలుకు స్వశక్తితో అతను మిగిలినటువంటి ప్రాజెక్ట్‌ను టేకప్ చేస్తే స్వేచ్ఛ ఆయనకి ఉంటుంది సార్. అతను ఏ కమర్షియల్ వెంచర్‌కు కానీ దేనికైనా వెళ్ళచ్చు. కానీ ఇక్కడ గవర్నమెంట్ అన్ని రకాల ఇన్సెంటివ్స్ ఇవ్వడం జరిగింది. ల్యాండ్ ఇవ్వడం జరిగింది. సుమారుగా 5000 కోట్ల రూపాయలు రిజిస్ట్రేషన్ ఛార్జెస్ కూడా మినహాయింపు ఇవ్వడం జరిగింది. If I am wrong, you can correct me.

వాటర్ ప్రొవైడ్ చేయడం జరిగింది. ఇన్ని జరిగిన తరువాత, ఇవాళ దానిని మర్చంట్ ప్రాజెక్ట్ క్రింద వెళ్ళిపోతానంటే గవర్నమెంట్ ఎలా యాక్సెప్ట్ చేస్తుంది ? మన తాలూకు ఇంట్రస్ట్ మనం కాపాడుకోవాలి. దీనివల్ల 100 పర్సంట్ మన రాష్ట్ర ప్రయోజనాలు కాపాడుకోవడం కోసం గవర్నమెంట్‌కు ఇస్తే మన ప్రజలకు

ఉపయోగంగా. లేకపోతే ఆ 75 పర్సెంట్ కూడా బయట కొనుక్కోవలసి వస్తుంది. నాకు తెలిసిన ఇన్ఫర్మేషన్ ప్రకారం టెండర్‌లో రూ.3.48 పై చొప్పున వీళ్ళు ఆఫర్ చేశార. ఆ డిఫరెన్స్ ఆఫ్ అమౌంట్ మనకు నష్టమే కదా? ఆ నష్టం తాలూకు ఫలితం టోటల్‌గా చూసినట్లయితే, ఆ రకంగా 75 పర్సెంట్ కూడా మనం బయట కొనుక్కొనే పరిస్థితి వచ్చినట్లయితే రూ.50,000 కోట్లు నష్టం వచ్చేపరిస్థితి ఉంది. అసలు పిపిఏ లేకుండా టెండరు ఎలా యాక్సెప్ట్ చేశారు? 100 పర్సంట్ కానీ, 25, 75 పర్సంట్ ఏదో ఒక పిపిఏ గవర్నమెంట్‌కి ఉండాలి కదా? ఏమీ లేకుండా టెండరు యాక్సెప్ట్ చేసే పరిస్థితి వస్తే, ఇది డిస్ప్యూటెడ్ ఇష్యూ అంటున్నారు. డిస్ప్యూటెడ్ ఇష్యూను ప్రక్కన పెట్టి టెండర్స్ ఎలా యాక్సెప్ట్ చేశారు? గవర్నమెంట్ డెసిషన్ తీసుకోవాల్సిన అవసరం లేదా?

శ్రీ టిజివి కృష్ణారెడ్డి : పిపిఏ అండర్ సస్పెన్షన్‌లో ఉన్నపుడు వాళ్ళు టెండర్ వేసినపుడు మనం పిపిఏ అండర్ సస్పెన్షన్‌కు రీ వేల్యూయేట్ అయినా చేయాలి. లేదా ఈ టెండర్‌ను ఒప్పుకోకుండానైనా ఉండాలి. ఏ పిపిఏ లేకుండా పిపిఏ అండర్ సస్పెన్షన్ ఉన్నపుడు మనం టెండర్‌ను ఒప్పుకోవాల్సిన అవసరం ఏమిటి ?

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : దయచేసి గౌరవ సభ్యులు కృష్ణారెడ్డిగారు ఒకటి గుర్తించాలి. టెండర్ పరిశీలనలో ఉంది. కాకపోతే రూ.3.48 అనేది మనకు తెలియచేయడానికి మాత్రమే చెప్పాను. ఇది నిర్ణయం తీసుకోబడలేదు. ఇప్పుడు వచ్చిన 9 కంపెనీలలో కూడ ఇదే తక్కువగా ఉన్న మాట వాస్తవం. ఈ 9 కంపెనీలు బిడ్‌లో పార్టిసిపేట్ చేసే వాళ్ళకు కూడా, ఎపిఆర్‌సి ఫిక్స్ చేసిన రేట్లకు మాత్రమే, పిపిఏ ఎంటర్ కావలసి వస్తుంది. ఈ పిపిఏ ఉంటే బిడ్ చేయాల్సిన అవసరం లేదనేది నాకున్న సమాచారం ప్రభుత్వం దగ్గర ఉన్న నియమ నిబంధనలు కూడా ఇదే సూచిస్తున్నాయి. పిపిఏ లేకుండా కూడా బిడ్‌లో పార్టిసిపేట్ చేసే అవకాశం ఉన్న నేపథ్యంలో, భవిష్యత్తులో వచ్చే విద్యుత్ ప్లాంట్‌లు ఒకవేళ రాకపోతే వాళ్ళు ఇచ్చిన సెక్యూరిటీస్ అన్నీ జప్తు అవుతాయి. అందుకోసం భవిష్యత్తులో వచ్చే ప్లాంట్స్ వాళ్ళు మాత్రమే ఇందులో పార్టిసిపేట్ చేసే విధంగా నియమ నిబంధనలున్న విషయం గుర్తు పెట్టుకోవాలి.

శ్రీ దాడి వీరభద్రరావు : ప్రభుత్వం చేసేటటువంటి పిపిఏ ఒకటి ఉంది. దీనిని రెఫ్యూ చేయడం కానీ, రీ వేల్యూ చేయడం కానీ జరగలేదు. ఇది అండర్ డిస్కషన్స్ అని ఉంది. దానిని ఒక కొలిక్కి తీసుకురావాలి. డిస్కషన్ ఉన్న టైంలో మధ్యలో ట్రాన్స్‌కోవారు ఇంటర్‌ఫియర్ అయిపోయి, మీ గవర్నమెంట్ పిపిఏతో సంబంధం లేదు, ఈ టెండర్‌ను యాక్సెప్ట్ చేస్తున్నామనే పద్ధతి రావడమంటే, గవర్నమెంట్ టర్మ్స్‌తో ఇగ్నోర్ చేస్తున్నట్లే కదా. గవర్నమెంట్‌ను ప్రక్కన పెట్టేసి ట్రాన్స్‌కో తన ఇష్టం వచ్చినట్లు చేసుకుంటోంది. గవర్నమెంట్ ఎందుకు? ఇంతవరకు జరిగినదాంట్లో ఇందులో నష్టం వచ్చేటటువంటి పరిస్థితి ఉంది. శ్రీ వై.యస్ రాజశేఖర్‌రెడ్డిగారు మా దేవుడు, ఆయన చెప్పినటువంటిదే మేము నెరవేరుస్తున్నామ అని చెప్తున్నారు. ఆయన 100 పర్సంట్‌కు యాక్సెప్ట్ చేశారు. అందరూ కూడా గవర్నమెంట్‌కు ఇవ్వడానికి యాక్సెప్ట్ చేస్తారు. ఒరిజినల్ పిపిఏ ఏదైతే ఉందో ఆ పిపిఏను అమలుపరుస్తారా? లేదా? చాలా స్పష్టంగా చెప్పండి సార్.

అశ్రీ పొన్నాల లక్ష్మయ్య : టెండర్స్‌లో నో పిపిఎస్ లేదు అనేది ఫస్ట్ కండిషన్. దాని ప్రకారం వీళ్ళంతా కోట్ చేశారు. టెండర్ యాక్సెప్ట్ చేసేటప్పుడు పిపిఏ అగ్రిమెంట్ చేయాల్సిన అవసరం ఉండదు. పిపిఏ తరువాత వస్తుంది. ఏది ఏమైనాగానీ మీరు, పాత రేటుతో చేయాలని ఇంకొక మాట మీరు అన్నారు. పాత రేటుతో, 2001 లోపలనే ఈ వివాదం చెలరేగిన నేపథ్యంలో ఫిక్స్‌డ్ కాస్ట్ ఎక్కువగా ఉన్నదని ప్రభుత్వం

తగ్గించమని కోరిన నేపథ్యంలో సింహాద్రి స్టేజ్ 2 లెవల్ పెట్టుబడికి దిగిరాకుండా కాలయాపన చేయడం వల్ల పిపిఏ వేలిడిటీ పోయింది. కాస్ట్ ఎక్కువగా ఉంది కాబట్టి విద్యుత్ ధర ఎక్కువగా ఉంటుంది కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం ఒప్పుకోలేదు కాబట్టి ఇది క్యాన్సిల్ అయ్యింది. కొత్తగా వచ్చిన చట్టం ప్రకారం, ఒక్క శాతం కానీ, అర శాతం కానీ ఇవ్వాల్సిన అవసరం లేదు. అయినా రాష్ట్ర ప్రభుత్వం భూమి అనుమతులు ఇచ్చిన నేపథ్యంలో ఇన్ని సంవత్సరాల తర్వాత మళ్ళీ రీ వాలిడేషన్ కానీ, రిన్యూవల్స్ కానీ వాళ్ళదే బాధ్యత అయినప్పటికి కూడ రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావడం వల్ల, వాళ్ళు ప్రాథమికంగా మొదటిసారిగా 25 శాతం ఇస్తామనే మాట చెప్పారు. 25 శాతంతోటి వాళ్ళు ఇచ్చే పద్ధతైతే 243 మెగావాట్లకు రూ.2.70 చొప్పున 25 సంవత్సరాలకు రూ.12,213 కోట్లు అవుతుంది. ప్రస్తుతం బిడ్డింగ్‌లో చూసినట్లయితే. It is only for information, but not for any other purpose, because, we can talk so many other things outside the House and I can convince you and show the figure. But, this is not proper at this point of time.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : తెలుగులో మాట్లాడండి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : ఏది ఏమైనా కానీ దీనివల్ల రూ.3.45 కానీ రూ.3.50 పర్ యూనిట్ కానీ ప్రస్తుతం కేస్ వన్ బిడ్డింగ్‌లలో రాష్ట్రాలు కొనుగోలు చేస్తున్న నేపథ్యంలో ఇది దాదాపు సంవత్సరానికి రూ.141 కోట్ల రూ.43 వేల రూపాయలు, ప్రస్తుతం ఉన్న ధరల కంటే తక్కువగా 25 శాతం వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి వాళ్ళు వెసులుబాటు కల్పిస్తున్న విషయం అది కూడా రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడితో, కొత్త పాలసీలో లేని అంశం మీద, ఇవి అన్నీ అనుమతులు ఇచ్చాక చేస్తున్నాము. ఏది ఏమైనా ఈ విషయం పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం పరిశీలనలో ఉంది. నిర్ణయం కాలేదు.

(అంతరాయం)

MR. CHAIRMAN: I have exceeded my limit. I have given 30 minutes for this question. There is limit for me. అయ్యింది.

శ్రీ టి.జి.వి కృష్ణారెడ్డి : మంత్రిగారు తెలివిగా త్రిప్పి త్రిప్పి చెప్పారు కానీ మనకు కావలసిన జవాబు రాలేదు. జవాబు కోసమే కదా అడిగేది.

MR. CHAIRMAN: I will say, that is alright. What can we do? According to you, it is not satisfactory and according to him, it is satisfactory. Satisfaction is there. According to you, you are not satisfied. I have allotted 30 minutes for this question. You said original Agreement itself lapsed in the year 2001.

-interruptions-

శ్రీ దాడి వీరభద్రరావు : పిపిఏ అగ్రిమెంట్ అమలులో లేకుండా ఎప్పుడైతే సస్పెన్షన్‌లో ఉందా, లేదా ఎక్స్‌పైర్ అయిపోయిందన్నారో మీరు ఇచ్చినటువంటి ల్యాండ్ తిరిగి ప్రభుత్వం ఎందుకు స్వాధీనం చేసుకోలేదు? స్వాధీనం చేసుకోవాలి కదండీ.

శ్రీ టి.జి.వి కృష్ణారెడ్డి : ఈ విషయం మొట్టమొదటే అడిగాను నేను.

ఉ.11.20,

అధ్యక్షా, టెండర్ లో ఎవరు ఎక్కువ కోట్ చేశారో ఎవరు తక్కువ కోట్ చేశారో చెపుతారు తప్ప, 75% ప్రొడక్ట్ని, మనకు రావలసిన దాన్ని NTPC రేటుతో మనం కొనుక్కోవలసినటువంటి దానిని ఈ వేళ మార్కెట్ రేటులో బిడ్డింగు రేటులో మనం కొనుక్కుంటున్నందున సుమారు రూ.50,000 కోట్ల రూపాయలు నష్టం రాష్ట్ర ప్రభుత్వానికి వస్తుందనడంలో ఏమాత్రం సందేహం లేదు. వీటన్నింటినీ పరిశీలించడానికి హౌస్ కమిటీ వేస్తారా? హౌస్ కమిటీ వేయమని కోరుతున్నాము. Let us examine all these things. ఇది చిన్నది కాదు చాలా పెద్దస్కాం. ఢిల్లీ నుంచి హైదరాబాద్ గల్లీ దాకా కూడా మొత్తం సూట్కేసులు చేతులు మారాయి. కాబట్టే ఇవాళ ఇటువంటి ప్రతిపాదనలన్నింటికీ కూడా గవర్నమెంటు ఓ.కె చేసేటటువంటి పరిస్థితి వస్తుంది. రాష్ట్రం తగలబడిపోయినా పరవాలేదు, నష్టం వచ్చినా పరవాలేదు వీళ్ళకి మాత్రం సూట్కేసులు కావాలి. ఈ విధానానికి వ్యతిరేకంగా తెలుగుదేశం తరపున ప్రొటెస్ట్చేస్తూ వాకౌట్ చేస్తున్నాము.

(ఆ సందర్భంలో తెలుగుదేశం సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు)

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు: సార్, ఒక కన్సీల్ అయినటువంటి అంశాన్ని బయట తీసుకురావడానికి మా ప్రయత్నం చేస్తున్నాము. మీ వైపు నుంచి మీరు ఒక ప్రయత్నం చేస్తున్నారు. మేము దీనిలో చాటు మాటు వ్యవహారం ఏమీ చేయలేదు. అంతా మా వ్యవహారం ఫెయిర్ గా ఉందని చెప్పడానికి అగ్రిమెంటు ఆనర్ చేయాల్సిన అవసరం లేదు. గత ప్రభుత్వమే రెన్యువల్ చేయలేదు. ఆ టైంలో చేయలేదు కాబట్టి ఇదంతా జరుగుతున్నాయని చెపుతున్నారు. ఒక వేళ ఆ అగ్రిమెంటే లేకపోతే, ఈ అగ్రిమెంటు కూడా లేదు. 1967 ఎకరాలు ఎందుకివ్వాలి? హిందూజా వాళ్ళకి ప్రభుత్వ భూమి ఫ్రీగా ఎందుకివ్వాలండీ? వేల కోట్ల రూపాయలు తగలబెట్టడానికా! ఈ ధోరణంతా చూస్తుంటే, 2జి స్పెక్ట్రం లాగా ఇక్కడ ఒక చిన్నపాటి కుంభకోణం జరుగుతోంది. కొన్ని వేల కోట్ల రూపాయలు ప్రజలకు నష్టం జరిగేటట్లు, రాష్ట్ర ప్రభుత్వం నష్ట పోయేటట్లు, హిందూజా కంపెనీకి కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఈ వైఖరికి వ్యతిరేకంగా మేము వాకౌట్ చేస్తున్నాము.

(ఆ సందర్భంలో సి.పి.ఐ సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు)

Mr. CHAIRMAN: Sir, I am not allowing. How can you protest without participating in questions and answers. You have not even put any question.

శ్రీ పాలడుగు వెంకటరావు (నూజివీడు) : మంత్రిగారు సమాధానం చెప్పేటప్పుడు బయటనుండి చీటీలు వస్తున్న విషయాన్ని చూస్తున్నాము. మీరొకసారి ఫైల్ స్టడీ చేసుంటే అన్ని విషయాలు తెలిసేవి. మనకు ఏరకమైనటువంటి రైట్ లేదు. విత్ మెర్సీ అడుగుతున్నాము. ఈ రకంగా మంత్రిగారు హౌస్ లో కమిట్ అయిన తరువాత వారితో మాట్లాడటానికి పనేముంటుంది. How you are coming on record by saying that, you have any right to discuss with them and to have bargain.

SRI PONNALA LAKSHMAIAH: I will answer. You have taken your chance, let me take my chance.

శ్రీ టి.జి.వి. కృష్ణారెడ్డి: అసలు పిపిఎ గురించి క్లారిటీ లేకుండా మాట్లాడడం ఎందుకు? ఈ ప్రాజెక్టును జెన్‌కో ఎందుకు టేకప్ చేయదు? There should be some clarity in this issue. ఇది చిన్న ఇష్యూకాదు అధ్యక్షా! ఇది దాదాపుగా 20 సంవత్సరాలబట్టి అలాగే ఉంటే...

శ్రీ కె.ఆర్.ఆమోస్: ప్రభుత్వం 25 శాతానికే ఎందుకు యాక్సప్ట్ చేయాలి?

మిస్టర్ చైర్మన్: క్రిష్ణారెడ్డి గారూ, మీ క్వశ్చనే లేదు దీని మీద . .

SRI K.R. AMOS: There is a consideration for this discharge.

శ్రీ టి.జి.వి. కృష్ణారెడ్డి : అధ్యక్షా, పోయినసారి కూడా ఇదే విషయంపై ప్రశ్న అడిగాను అప్పుడు హౌస్ జరగలేదు. తరువాత నాకు వ్రాతపూర్వకంగా నో అని సమాధానం వచ్చింది.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా ! దీనిలో ఎటువంటి ఆవేశానికీ, అనుమానానికీ తావులేదు.

శ్రీ టి.జి.వి. కృష్ణారెడ్డి : అధ్యక్షా, నేను దీన్ని అబ్జక్ట్ చేస్తున్నాను. ఇది ఆవేశం కాదు ఆందోళన అంతకన్నా కాదు. ఇది నా ఆవేదన

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, ఆవేదనకి కూడా ఆస్కారం లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది. నేను దీనిపై సమాధానం చెపుతాను. ప్రజల సొమ్ము, ప్రభుత్వ కార్యక్రమం బాగా జరగాలనే తపన తప్ప మరొకటి కాదు. I agree with all the Hon'ble Members and I am not disputing with them. But, the answer must be made clear and the answer must be known to each and everyone. 2001 వరకున్న పిపిఎ ఒప్పందం అమలులో ఉండగా, ఈ ప్రాజెకుకు పెట్టుబడి రూ.800 కోట్లపై చిలుకు సింహాద్రి స్టేజ్-2 అదే సంవత్సరంలో ప్రతిపాదించబడిన దానికంటే ఎక్కువగా ఉన్న నేపథ్యంలో Central Electric Authority, Government of India లో వున్న సంస్థ దీనిని అంగీకరించిన నేపథ్యంలో, రాష్ట్రప్రభుత్వమే ఎక్కువ పెట్టుబడి పెట్టడంవల్ల యూనిట్ రేటు ఎక్కువగా ఉంటుందనే విషయాన్ని దృష్టిలో ఉంచుకొని, ఆసంస్థను రేటు తగ్గించవలసిందిగా, ఆదే పెట్టుబడితో ఈ ఉత్పాదన కేంద్రం పనిచేసే విధంగా చూడాలని కోరుతున్న నేపథ్యంలో, వారు ఒప్పుకోని దానికి సగానికి సగం రూ. 400 కోట్లు మాత్రమే తగ్గిస్తామని చెప్పినా రాష్ట్ర ప్రభుత్వం ఒప్పుకోకపోవడం వల్ల 2001వ సంవత్సరము వరకు కాలయాపన జరిగి పిపిఎ ఒప్పందం ముగిసిందనే విషయాన్ని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. ఇకపోతే, 2003వ సంవత్సరములో వచ్చిన కొత్త విద్యుత్ చట్టం అమలులోకి వచ్చినా, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే భూమి, నీరు ఇతర అనుమతులిచ్చిన నేపథ్యంలో ఆ కంపెనీ మీద వత్తిడి తీసుకురావడం వల్ల 2007వ సంవత్సరములో మేము 25% మాత్రమే ఇస్తామని ప్రభుత్వానికి లేఖ వారు రాశారు. దీనితో ఈ రాష్ట్ర ప్రభుత్వం సంతృప్తి చెందలేదు. ఈ 25 శాతమే కాకుండా ఇంకా ఎక్కువ కావాలని కోరుతున్నాము. ఎట్టి పరిస్థితుల్లో ఇప్పుడున్న పెట్టుబడుల ఆధారంగా జెన్‌కో గానీ, ప్రైవేటు సంస్థలు గానీ ఏది ఉత్పాదన కేంద్రం తయారు చేసినా దాని వల్ల యూనిట్ ధర ఏరకంగా ఉంటుందో పరిశీలించి దానికంటే ఎంతో కొంత తక్కువగా ఉండే విధంగా రాష్ట్రప్రభుత్వం ఈ ఒప్పందాన్ని ఏర్పరచుకోవాలని వాళ్ళతో చర్చలు జరుపుతున్నది. ఇందులో సూట్‌కేసులకు గానీ, 50 వేల కోట్లకు గానీ, అలాగే రాజకీయాలుంటాయని మాట్లాడవలసిన అవసరంలేదు. అధికారంలోకి రాలేక, అధికారంలో రావడానికి ఈ ప్రభుత్వం చేపడుతున్న మంచి కార్యక్రమాలను భూతద్దంలో వేరేరకంగా చూపించి అధికారంలోకి రావాలనే కోరికతో, చట్ట సభల్లో మాట్లాడితే, దానికి సమాధానం చెప్పాల్సిన అవసరం ఈ

ప్రభుత్వానికి కూడా ఉంది. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర హితవు కోసం ఏ ఒక్క విషయం పైన కూడా కాంప్రమైజ్ కాకుండా రాష్ట్ర ప్రజల మేలు కోసం తప్పనిసరిగా ఈ విషయంలో తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని సభ ద్వారా తెలియచేస్తున్నాను.

Mr. Chairman: L.C.Q. No. 5161 (58) and L.C.Q. No. 5316 (59) are deemed to have been answered.

గుంటూరులో పైనలైజేషన్ ద్వారా వసూలు చేసిన సొమ్ముతో అభివృద్ధి కార్యక్రమాలు

L.C.Q. NO. 5161 (58)

Dr. Rayapati Srinivas
Sri K.S. Lakshmana Rao,

Will the Minister for Municipal Administration & Urban Development be pleased to state:

a) The quantum of amount collected through building penalization scheme in Guntur city; and

b) The details of the Developmental Schemes being implemented with the amount?

**Municipal Administration& Urban Development(M1) Department**

a) An amount of Rs.27,44,92,985-00 has been collected through Building Penalization Scheme in Guntur City.

b) The Development schemes such as providing additional passage at 3 bidges, widening of existing flyover, providing RUB at '3' places, development of swimming pool and skating rink at B.R. Stadium and NTR Stadium, construction of Zonal Office building, construction and completion of existing auditorium at two places, improvement of 20 existing corporation parks, improvement of existing 5 roads, improvement of Koneru at R.Agraharam with walking track and other ancillary items, and providing matching share for installation of SCADA system to existing water supply network are being implemented with the amount collected under Building Penalization Scheme.

## గుండ్లకమ్మ రిజర్వాయరు కాలువ పనులు

L.C.Q. NO. 5316 (59)

Sri Dachuri Rami Reddy
Balasubramanyam Vitapu.

Will the Minister for Major and Medium Irrigation be pleased to state:

a) Whether all main and branch canal works of Gundlakamma Project in Prakasam District have been completed;

b) If not, the reasons therefore; and

c) the number of acres of land was irrigated in the year 2010?

ANSWER

a) left Main Canal has been completed.

   i) 12 R Branch Canal has been completed except in 1.45 Ac Area due to court stay.

   ii) 18 Tail end Branch Canal work is in progress.
   Right Main Canal has been completed except in Tail end to the extent of 6.91 Acre area.

b) Some landowners have approached the Hon'ble High Court and stay was given in certain stretches.

c) Out of a total contemplated ayacut of 80,060 Acres, distributory systems has been created for 60,050 Acres. Water has been utilized by ryots for irrigation dry crops in about 31,318 Ac.

**అగ్నిమాపక శాఖలో పి.సి. లకు తక్కువ వేతనాలు**

Mr. Chairman: Janardhan Reddy Garu, Please put your question.

ప్రశ్న నెం.60 ( 5094)

శ్రీ కసుకుల జనార్ధన్ రెడ్డి.

గౌరవనీయులైన హోంశాఖ మంత్రిగారూ దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ. అగ్ని మాపక శాఖ కొన్ని సంవత్సరాల క్రితం అనేక మందిని పి.సిలుగా నియమించిన విషయం వాస్తవమేనా ;

ఆ. ఈ పి.సిలకు అగ్ని ప్రమాదాలలో శిక్షణ ఇచ్చిన విషయం వాస్తవమేనా ;

ఇ. అట్టి ఉద్యోగులకు అతి తక్కువ జీతాలను చెల్లిస్తున్న విషయం వాస్తవమేనా;

ఈ. మరికొంత మంది పి.సిలను నియమించాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్న విషయమ కూడా వాస్తవమేనా ;

ఉ. అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్యలు ఏమిటి ?

## గౌరవనీయ హోం శాఖా మంత్రి (శ్రీమతి పి. సబితాఇంద్రారెడ్డి)

అ. లేదండీ, అయితే, కొత్తగా ప్రారంభించిన (18) అగ్నిమాపక అవుట్ పోస్టులలో సర్వీసు ప్రొవైడర్ల ద్వారా 288 మంది సిబ్బందిని నియమించడమయింది.

ఆ. అవునండీ.

ఇ. సర్వీసు ప్రొవైడర్ల ద్వారా నియమించిన సిబ్బందికి 09-01-2004 తేదీగల హోం(జైళ్ళ-ఎ) శాఖ జి.ఓ.ఎం.ఎస్.నెం.13 ప్రకారం వేతనాలను చెల్లించబడమవుతున్నది.

ఈ & ఉ. పోలీసు రిక్రూట్‌మెంటు బోర్డు ద్వారా 2011-2012 సంవత్సరములో 310 ఫైర్‌మెన్‌లను రిక్రూట్ చేయాలని ప్రతిపాదించడమయింది. ఇందుకు సంబంధించి 18-01-2011 తేదీన ఆర్థిక (ఎస్ఎంపిసి) శాఖ అనుమతిని ఇవ్వడం జరిగింది.

11.30am

శ్రీ కసుకుల జనార్ధన రెడ్డి ( నామినేటెడ్) : అధ్యక్షా, మంత్రిగారు మొదటి ప్రశ్నకు లేదని సమాధానం చెప్పడంతో పాటు కొత్తగా ప్రారంభించిన 18 అగ్నిమాక ఔట్ పోస్టుల ద్వారా 288మందిని నియమించామని చెబుతున్నారు. వీళ్లకు ప్రభుత్వం ద్వారా ట్రైనింగ్ ఇచ్చి సర్వీసు ప్రొవైడర్‌లకు ఇవ్వవలసిన అవసరం ఏముందని అడుగుతున్నాను. రెండవది – సర్వీసు ప్రొవైడర్ల ద్వారా నియమించిన సిబ్బందికి జీ.వో. ఎం .ఎస్. నెంబర్ 13 ద్వారా, వేతనాలను ప్రభుత్వం కాంట్రాక్టర్లకు ఇస్తే వాళ్ల ద్వారా సిబ్బందికి జీతాలు సక్రమంగా వెళ్లడం లేదని మేమనుకుంటున్నాము. వారికి 3 నెలలకు, 4 నెలలకు కూడా మినిమమ్ వేజెస్ దొరకడం లేదు. వాళ్లు 24 గంటలు సర్వీసు చేస్తున్నారు. మరి ఈ విధంగా చేయడం ఎంతవరకూ ఈ ప్రభుత్వానికి

సమంజసమని అడుగుతున్నాను. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే, ఈ విధంగా చేయరు. వందలాది కుటుంబాలతో ఆఫీసు వాళ్లు ఫుట్‌బాల్ ఆడుకుంటున్నారు. పోలీసు రిక్ర్యూట్‌మెంట్ బోర్డు ద్వారా మళ్లీ 310మందిని కోట్లు ఖర్చు పెట్టి ట్రైనింగ్ ఇచ్చి ఔట్ సోర్సింగ్ ద్వారా ఇవ్వడం జరిగింది. మనకు కావాలంటే మళ్లీ రిక్ర్యూట్‌మెంట్ కోసం కోట్లు ఖర్చు పెట్టి వీరిని రిక్ర్యూట్ చేయవలసిన అవసరమున్నదా అని ప్రశ్నిస్తున్నాను. మన ప్రభుత్వం నుండి ఖర్చు పెట్టి ప్రైవేటు కాంట్రాక్టరుకు అప్పజెప్పడం వల్ల వాళ్లు లాభపడుతున్నారు. ఒకవైపు పేదలు చనిపోతున్నారు. ఫీజు రీయింబర్సుమెంట్ ఇస్తున్నాము. ఇందిరమ్మ గృహాలు కట్టిస్తున్నాము. ఎంతోమందికి ఫ్రీగా సర్వీసు చేస్తున్నాము, పావర్సుకు రుణమాఫీలు చేస్తున్నాము. వాళ్లంతవాళ్లు సర్వీసు చేయడానికి ముందుకు వస్తే ఈ విధంగా చేయడం ఎంతవరకూ సమంజసమో తెలియజేయాలని తమద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి (మహేశ్వరం) : అధ్యక్షా, రాష్ట్రంలో ఇప్పటికే 252 ఫైర్ స్టేషన్లు ఉన్నాయి. దాంతోపాటు ఇంకా అక్కడక్కడా కావాలనే డిమాండ్ పెరగడంతో వెంటనే ఏర్పాటు చేయలేని కారణంగా కొన్నిటిని ఔట్‌సోర్సింగ్ ద్వారా ఏర్పాటు చేయడమైనది. అందులో భాగంగా రాష్ట్రంలో ఇప్పటికీ 23ఫైర్ ఔట్ పోస్టులు ఏర్పాటు చేయడమైనది. అందులో 18 పనిచేస్తున్నాయి. జీ.వో.ఎమ్.ఎస్. నెంబర్ 13 ప్రకారం ఔట్‌సోర్సింగ్ విధానం ద్వారా నియమించుటకు కొన్ని విధివిధానాలను,నిబంధనలను ఏర్పాటు చేయడమయినది. దీని ప్రకారం జిల్లా కలెక్టరు గారి ఆధ్వర్యంలో ఒక కమిటీ ఉంటుంది. ఆ కమిటీలో జిల్లా కలెక్టరుతోబాటు సంబంధిత ఫైర్ విభాగానికి చెందిన అధికారులు, పంచాయతీ రాజ్ శాఖాఅధికారులు ఉంటారు. వారు టెండరు విధానం ద్వారా వీరిని తీసుకోవడం జరుగుతుంది. ఒక్కొక్క ఫైర్ ఔట్‌పోస్టుకు సంబంధించి సంవత్సరానికి రూ.11లక్షల బడ్జెట్ కేటాయించడం జరుగుతుంది. ఇందులో గౌరవ సభ్యులు అడిగిన మేరకు ఒక్కొక్కదానిలో 16మందిని నియమించడానికి అవకాశం ఇవ్వడం జరుగుతుంది.

ట్రైనింగ్ ఇచ్చాక సిబ్బందిని వదిలివేస్తున్నారని సభ్యులు అన్నారు. కానీ, ట్రైనింగ్ ఖర్చును ఆ సంస్థే భరించవలసి వస్తుంది. ప్రభుత్వం అగ్నిమాపక శాఖలో ఖాళీలను భర్తీ చేయాలనే నిర్ణయం ఈ మధ్యనే తీసుకోవడం జరిగింది. 3018 మంజూరైన పోస్టులు ఉండగా, ప్రస్తుతం 1388మంది సిబ్బంది పనిచేస్తున్నారు.1270మంది ఫైర్‌మెన్ పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా నియామకం పూర్తి చేయడమయింది. త్వరలో శిక్షణ కార్యక్రమాలను ప్రారంభించి వారిని చేర్చుకోవడం జరుగుతుంది. బ్యాలెన్స్ ఉన్న 318మందికి సంబంధించి ఈ మధ్యనే రిక్రూట్ చేసుకోవడానికి ఆర్థికశాఖనుండి అనుమతి వచ్చింది. వీరికి శాలరీ కూడా పెంచేందుకు ఔట్‌పోస్టుల వారు ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం జరిగింది. అది ప్రభుత్వ దృష్టిలో ఉంది, ఈ సంవత్సరం దానిని పరిశీలిస్తామని తమ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ కసుకుల జనార్ధన రెడ్డి : గత సంవత్సరంలో వీరందరూ హ్యూమన్ రైట్స్ కమీషన్‌కు అర్జీ పెట్టుకున్నారు. అక్కడ నుండి గత 5 మాసాల క్రితం ఒక ఆర్డర్ పాస్ చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపించారు. దానికి ఇప్పటివరకూ జవాబు లేదు. అధ్యక్షా, నేను మీ ద్వారా మంత్రిగారిని కోరేదేమంటే మన ప్రభుత్వం ఖర్చు పెట్టి శిక్షణనిచ్చిన తరువాత ప్రైవేటు కాంట్రాక్టరు నియమించడం ఎంతవరకూ సమంజసము? ఎంతోమందిని పర్మినెంట్ చేస్తున్నారు. మరి శిక్షణ తీసుకొని, మూడు నాలుగు సంవత్సరాలుగా పనిచేస్తున్న వారిని పర్మినెంట్ చేయమని కోరుతున్నాము.

శ్రీమతి మజ్జి శారద (నామినేటెడ్, శ్రీకాకుళం) : అధ్యక్షా, గతంలో ఔట్‌సోర్సింగ్ ద్వారా కొంతమందిని తీసుకున్నారు. మరి ఇప్పుడు కొత్తగా ఫ్రెషర్స్‌ను నోటిఫై చేశారు. అలాంటప్పుడు పాతవారిని తీసివేస్తారనే ఆందోళన వారిలో ఉంది. ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టర్ మారితే పాతవారు కూడా మారిపోవలసి వస్తుందేమోననే భయం వారిలో ఉన్నది. అలాకాకుండా చూడాలని నేను మంత్రిగారిని తమ ద్వారా కోరుతున్నాను. వీరు ఇప్పటికే 5 సంవత్సరాల సర్వీసు పుటప్ చేసి ఉన్నారు. వారిని పర్మినెంట్ చేసే అవకాశం ఉంటే, దానిని కూడా పరిశీలించమని కోరుతున్నాను.

శ్రీ డి. రాజేశ్వరరావు (నామినేటెడ్, నిజామాబాద్) : రాష్ట్రంలో అగ్నిమాపక కేంద్రాలు చాలా తక్కువ ఉన్నాయి. అగ్రికల్చర్‌కు సంబంధించి ప్రత్తి ఎక్కువగా పండే ప్రాంతాలలో కాటన్ ఇండస్ట్రీకి సంబంధించిన ప్రాంతాలలో ఎక్కువ కాలిపోతున్నాయి. దీనికి సంబంధించి ఈ సంవత్సరంలో కొత్తవాటికి ప్రతిపాదనలు ఉన్నాయా అని నేను మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జి. తిప్పేస్వామి ( అనంతపూర్ ) : అధ్యక్షా, హ్యూమన్ రైట్స్ కమీషన్ వారు ఇచ్చిన కన్సిడరేషన్ ప్రకారం ఇప్పటికే పనిచేస్తున్నవారిని కన్సిడర్ చేసి వారిని పర్మినెంట్ చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి : ఔట్ సోర్సింగ్‌లో పనిచేస్తున్నవారికి సంబంధించి – ఏ సంస్థనుండి వారు ఎంపిక కాబడ్డారో, ఆ సంస్థే వారికి మూడు నెలలపాటు ఖర్చుపెట్టి శిక్షణ ఇప్పించడం జరిగింది. దాంతోపాటు కొత్తపోస్టులు ఫిలప్ చేసేటప్పుడు వీరికి ప్రాధాన్యతను ఇచ్చే విషయంలో గౌరవ సభ్యులు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. ట్రైనింగ్ ఖర్చు ఆ సంస్థవారే భరించారు. కొత్త నియామకాలను తీసుకున్నప్పుడు వీరిని ప్రాధాన్యతను ఇవ్వడానికి తప్పకుండా ప్రయత్నం చేస్తాము. వీరికి జీతాలు పెంచడానికి గాను అదనంగా కోటి రూపాయలు కావాలని అడగడం, కేటాయించడం జరిగింది. మార్కెట్ యార్డులకు సంబంధించి గతంలో జరిగిన సంఘటనలను దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి డా. వై.యస్. రాజశేఖర రెడ్డి గారు ఉన్నప్పుడే వ్యవసాయ మార్కెటింగ్ కమిటీలలో ఈ విధంగా యాక్సిడెంట్లు జరుగుతున్నాయి కాబట్టి, అక్కడ ఖచ్చితంగా అగ్నిమాపక కేంద్రాలు ఉండాలనే ఉద్దేశంతో ఏఎమ్‌సి వారు ఖర్చు భరించడానికి సిద్ధంగా ఉన్నప్పుడు కొన్ని కేంద్రాలను ఏర్పాటు చేయడమైనది. గుంటూరు, కర్నూలు, నిజామాబాదు, భైంసా, జమ్మికుంట, వరంగల్, ఖమ్మం, ఆదిలాబాదు, కరీంనగర్, సూర్యాపేట వంటి పది మార్కెట్ యార్డులలో అగ్నిమాపక కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఇప్పటికే మార్కెటింగ్ డిపార్ట్‌మెంట్‌నుండి కోఆర్డినేట్ చేసుకుంటూ వీటిని ఏర్పాటు చేసే ప్రయత్నంలో అగ్నిమాపక శాఖ ఉన్నదని తమ త్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

ఉ.11.40

అధ్యక్షా, దీనితోపాటు, నగరంలో కూడా ఆరు అగ్నిమాపక కేంద్రాలను ఏర్పాటు చేయడానికి ప్రయత్నం జరుగుతోంది. అక్కడక్కడ కొన్ని నియోజక వర్గాలలో, అగ్ని మాపక కేంద్రాలను ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. ఇవి ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి. వాటిని ఏ విధంగా ఏర్పాటు చేయాలనే విషయంపై వేరే యాంగిల్స్‌లో కూడా ఆలోచించడం జరుగుతోంది. కనీసం, పట్టణాలలోనయినా అగ్నిమాపక కేంద్రాలను ఏర్పాటు చేయడానికి జెఎన్‌యూఆర్ఎం నిధులను ఉపయోగించుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

MR. CHAIRMAN: Now, tea-break for 15 Minutes.

(Then the House adjourned at 11.42 a.m. for fifteen minutes tea break)

12.20

(తేనీటి విరామానంతరం సభ తిరిగి మధ్యాహ్నం గం.12.22 ని.లకు ప్రారంభమయింది.)
(గౌరవ ఛైర్మన్ అధ్యక్షస్థానం వహించారు.)

## స్పెషల్ మెన్షన్

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, నిన్న శ్రీకాకుళం జిల్లా, కాకరాపల్లి థర్మల్ పవర్ ప్లాంట్‌ను వద్దన్న గ్రామస్తులపైన పోలీసులు విరుచుకుపడి బాష్పవాయు గోళాలు, రబ్బరు బుల్లెట్లు ప్రయోగించి చిత్రహింసలకు గురిచేసి, దాదాపు 115మందిని అరెస్ట్ చేయడం జరిగింది. ఆందోళన చేస్తున్న ప్రజలు, రైతులు, మత్స్యకారులపైన ఈ విధంగా విచ్చలవిడిగా ప్రవర్తిస్తున్నారు. ఇది ఆనవాయితీ అయిపోయింది సార్. హైదరాబాదులో కూడా రోజూ ఎక్కడో ఒక దగ్గర విద్యార్థులపైన బాష్పవాయు గోళాలు, రబ్బరు బుల్లెట్లు, లాఠీచార్జీలు ప్రయోగించడం పోలీసులకు అలావాటైపోయింది. దీనిపై విచారణ చేసి తగు చర్యలు తీసుకోవాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాము.

(స్పెషల్ మెన్షన్‌ను సభకు సమర్పించారు)

శ్రీ పాలడుగు వెంకట్రావు : అధ్యక్షా, గవర్నరు గారు ఉభయసభలను ఉద్దేశించి ప్రసంగం చేస్తున్న సందర్భంలో జరిగిన సంఘటనపై మార్షల్ గారిని డిప్యూటీ స్పీకర్‌గారు రిపోర్టు అడిగినట్లు మేము టివిలో చూశాము. అయితే ఆయన రిపోర్టు ఇచ్చినట్లు ఇవాళ టి.వి.లో స్క్రోలింగ్‌లో చూశాము. ఆ సంఘటనలో ఇన్‌వాల్వ్ అయిన వ్యక్తులలో నేను ఒకడిని. I am the affected person. ఛైర్మన్ గారు, గవర్నరు గారు తదితరులు లోపల ఉన్నారు. ఆ రిపోర్టు ఇచ్చేముందు కనీసం అఫెక్టెడ్ పర్సన్స్‌ను అడగాలి. తమరిని అడగాలి మరి అడిగారో లేదో తెలియదు. అక్కడ మీడియా ఉన్నది. మరి వారిని అడిగారో లేదో తెలియదు. మరి ఈ రిపోర్టును ఏ విధంగా తీసుకోవాలి? నేను మార్షల్‌గారిని ఏమీ అనకూడదు. కానీ జరిగిన సంఘటనలు చూస్తే Marshal has failed utterly in discharging his duties. అనుకోవాలి. గవర్నరు గారిని ప్రొటెక్ట్ చేసుకోలేని మార్షల్‌ను మళ్లీ రిపోర్టు అడిగినప్పుడు, కనీసం ఆయన మమ్మల్ని అడగాలి కదా! సరే నేను ఇక్కడ ఆయనని ఏమీ అనదల్చుకోలేదు. కానీ ఆ రిపోర్టు కరక్ట్ కాదు. ఛైర్మన్ గారూ! మీరు మా ప్రొటెక్షన్‌కు రావాలి. We are representing in the upper House and you have all the repository powers with you. కాబట్టి మీరు మరొక రిపోర్టును తీసుకోవాలి అనేదానిపై I am leaving it to you. I request you to please get the said incident enquired into and get the report and initiate action against the concerned.

శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి (ఖమ్మం) : అధ్యక్షా, ఈ ఇష్యూలో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. రిపోర్టు ఒన్ సైడ్ కాకుండా ఉండాలి. ఆ సంఘటనలో తమరు కూడా ఉన్నారు. గౌరవ సభ్యుల అభిప్రాయాలను తప్పకుండా తీసుకోవాలి. ఇది పెద్దల సభ. It is part and parcel of the Legislature అన్నప్పుడు రిపోర్టు ఇచ్చేముందు సంఘటనలో ఉన్న వారి అభిప్రాయాలను తీసుకుంటే బాగుంటుంది. వారిని వదిలివేసి రిపోర్టు ఇవ్వడం అన్యాయం. దీనిని పరిగణనలోకి తీసుకోవలసిందిగా మేమందరం కోరుతున్నాము. ఇందులో ఎవరికీ వేరే అభిప్రాయం ఉంటుందని నేను అనుకోను.

శ్రీ దాడి వీరభద్రరావు : సార్, రిపోర్టు గనక వచ్చినట్లయితే, ఒక కాపీ టేబుల్ మీద ఉంచవలసిందిగా కోరుతున్నాను. అసలు అందులో ఏముందో తెలుస్తుంది.

మిస్టర్ ఛైర్మన్ : నేను కూడా పేపర్లో చదివాను. గవర్నరు గారు ఇలా అన్నారు అని, సభ ఏకగ్రీవంగా ఖండించింది. గవర్నరు గారు పోలీసు భాషలో అన్నారని అన్నారు కానీ దానిని మనం ఖండించాము. బయట ఏవో చెబుతున్నారు. అందువల్ల ముఖ్యంగా గవర్నరు గారి విషయంలో ఇటువంటివి అట్రిబ్యూట్ చేయవద్దు. మనం దీనిని ఖండించాము. ఈ విషయంలో కూడా I have no knowledge. I will find out and get the report.

శ్రీ పాలడుగు వెంకట్రావు : మార్షల్ ఈ విషయంలో utter failure అని తేలింది. గవర్నరుగారిని మీరు ప్రొటెక్ట్ చేశారు గానీ, మార్షల్ ప్రొటెక్ట్ చేయలేదు. కనీసం కావలసిన మార్షల్స్‌ను ముందు పెట్టుకోలేకపోయారు. గతంలో రోశయ్యగారు కూడా పడిపోబోతే వెనక ఉన్న స్నేహితులు పట్టుకున్నారు. కాబట్టి మార్షల్ ఈ విషయంలో ఫెయిల్ అయ్యారు. అతనికి అప్పజెప్పినందువల్ల లాభం లేదు. ఈ విషయంలో మీ ఇష్టం వచ్చినవారితో ఎన్క్వైరీ చేయించండి. ఆ సంఘటనలో నేను ఉన్నాను, జయప్రకాష్ నారాయణ ఉన్నారు. మీడియా ఉన్నది. చిన్నగా రిపోర్టు ఇచ్చారంటే కాదు. ఇది అప్పర్ హౌస్. మీ ద్వారా ఎవరితోనైనా మళ్లీ ఎన్క్వైరీ చేయించి రిపోర్టు కాల్‌ఫర్ చేయించమని కోరుతున్నాను.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : ఇనిస్టిట్యూషన్ మీద దాడి జరిగింది. ఇలా ఎప్పుడూ జరగలేదు. అందరం condemn చేశాము. మీరు కూడా గాయపడ్డారు. Every body knows it. కానీ, ఈ విధంగా రిపోర్టు ఎలా వెళుతుందండీ? లెజిస్లేచర్ సెక్రటేరియట్ coordination లేదు. There is something wrong. ఆ హౌజ్‌కీ, ఈ హౌజ్‌కి సంబంధబాంధవ్యాలు సరిగ్గా ఉండాలండీ. ఇది అప్పర్ హౌజ్. మన పెద్దరికం మనం ఉంచుకోవాలి. దానికి భంగకరం కాకుండా మనం కాపాడుకోవాలి. సోమవారం నాడు పెట్టించండి. బయట పత్రికలలో వస్తే మాకు అగౌరవంగా ఉంటుందండీ.

MR. CHAIRMAN: I have taken note of your feelings and arrange to get the report. ప్రివిలేజ్ మోషన్ కింద వచ్చింది. ఎగ్జామిన్ చేయమని సెక్రటరీగారికి ఇచ్చాను. I will get back to you.

మ. 12.30

శ్రీ దాడి వీరభద్ర రావు : సార్, ఈ రోజు హౌస్‌లో విశాఖపట్టణం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీకి సంబంధించి ఆడిట్ రిపోర్టును పెట్టడం జరిగింది. అందులో 2003-04, 2004-05...

MR. CHAIRMAN : Your party Member Sri B. Venkateshwarlu is the Chairman of the Committee on Papers Laid. I will refer this matter to that Committee.

శ్రీ దాడి వీరభద్ర రావు : వీటి తాలూకు డిలే అయినందు వల్ల రీజన్స్‌ను కూడా పొందుపరచడమైనదని అన్నారు, ఆ రీజన్స్ ఏవీ కూడా ఇందులో లేవు. ఇన్ని సంవత్సరముల తరువాత ఎందుకు సార్, కనీసం ఆడిట్‌ను కూడా జరిపించుకోలేని పరిస్థితుల్లో అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలు

ఉన్నాయంటే ఈ ప్రభుత్వం ఏం చేస్తోంది? న్యూటినీ సిస్టం ఏమైనా ఉందా? వీటికి కనీసం ప్రభుత్వమైనా ఎక్స్‌ప్లనేషన్ కాల్ ఫర్ చేయాలి. ఆడిట్ ఎందుకు చేయడం లేదు, మీకున్న కష్టాలు ఏమిటని అడగాలి. ఎప్పుడో 10 సంవత్సరాల క్రిందటివి, 7 సంవత్సరాల క్రింద ఆడిట్ రిపోర్టులు ఇస్తే, మనం ఏం చేసుకుంటాము, వీటిమీద ఏమైనా పోస్టుమార్టం చేస్తామా, చేసే పరిస్థితి ఏమైనా ఉందా? లేటెస్ట్ వాటికి కూడా ఆడిట్ జరగడం లేదు. అసలు ఆడిట్ జరిగిందా? జరిగినా రిపోర్టు సబ్‌మిట్ చేయలేదా, ఆడిట్ జరపలేదా, జరపకపోతే ఏ విధమైన చర్యలు తీసుకున్నారు? వీటికి సంబంధించి ఎక్స్‌ప్లనేషన్ కాల్‌ఫర్ చేయవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

MR. CHAIRMAN: To-day itself, I will refer this matter to him.

శ్రీ దాడి వీరభద్ర రావు : గవర్నమెంట్ కూడా దీని మీద ఇంట్రెస్ట్ తీసుకోవాలి, సైలెంట్‌గా ఉంటే ఎలా, వీటికి సంబంధించి మంత్రిగారు కూడా ఇక్కడే ఉన్నారు...

మిస్టర్ ఛైర్మన్ : దానికి సంబంధించి మీ ఛైర్మన్ అక్కడే ఉన్నారు కదా...

శ్రీ దాడి వీరభద్ర రావు : మా ఛైర్మన్‌కు, సభలకు ఎంత విలువ ఇస్తున్నారో తెలుసు కదా, దీనికి ప్రభుత్వం కూడా చొరవ తీసుకోవాలి....

SRI. B. CHANGAL RAYUDU (kadapa ) : Let the Government answer to it. The Committee is only recommendatory. దీనిని కొంచెం సీరియస్‌గా తీసుకోండి.

MR. CHAIRMAN: Don't be-little the importance of Legislature Committee system. These Committees are seriously scrutinizing the records pertaining to various departments / organizations.

SRI. B. CHANGAL RAYUDU : In this particular case, let the Government come forward to answer to the point raised by Sri Dadi Veerabhadra Rao, the Hon'ble Leader of the Opposition.

శ్రీ వై.వి.బి. రాజేంద్ర ప్రసాద్ (కృష్ణా) : అధ్యక్షా, మాకు ఇచ్చే రిపోర్టులు కూడా ఇంగ్లీషులో ఇస్తున్నారు, తెలుగులో ఇవ్వడం లేదు. వీటికి సంబంధించి మీరు గతంలో రూలింగ్ కూడా ఇచ్చారు. మనది అధికార భాష తెలుగు. మొన్న మాకు ఇచ్చిన సోషియో ఎకనామిక్ సర్వే రిపోర్టు కూడా ఇంగ్లీషులో ఉంది. అసలే ఇది చాలా క్రిటికల్, ఇది అర్థం చేసుకోవడం కష్టం. దీనిని తెలుగులో ఎందుకు ఇవ్వరు? సెక్రటేరియట్ కూడా మొత్తం సర్క్యులర్లు అన్నీ ఇంగ్లీషులోనే పంపిస్తున్నారు, తెలుగులో ఇవ్వడం లేదు. తెలుగులో అధికార భాషను తీసేశారా?

మిస్టర్ ఛైర్మన్ : లేదు, అధికార భాషగా ఉంది.

శ్రీ వై.వి.బి. రాజేంద్ర ప్రసాద్ : సోషియో ఎకనామిక్ సర్వే తెలుగులో ఇస్తే అందరికీ అర్థం అవుతుంది. అసలు అవకాశం ఉందా, లేదా? నాతో రజ్వీ గారు అంటున్నారు, ఉర్దూకు కూడా ఇవ్వలేదని, అసలు తెలుగుకే ఇంకా గతి లేదు, ఇంక ఉర్దూలో ఇస్తారా? సోషియో ఎకనామిక్ సర్వే కాపీని మాకు తెలుగులో ఇవ్వగలుగుతారా,

లేదా? అలాగే సెక్రటేరియట్ నుంచి మాకు వచ్చే సర్క్యులర్లు తెలుగులో వస్తాయా, లేదా? వాటికి సంబంధించి స్పష్టమైన రూలింగ్ ఇప్పించండి.

MR. CHAIRMAN: Right Sir...

SRI TIRUMALA SRINIVASULU (KURNOOL) : Mr. Chairman, Sir, the reasons for delay has been explained here. It is stated here that due to entrustment of printing work of annual reports, there is a delay.

మిస్టర్ ఛైర్మన్ : ప్రింటింగ్‌లో డిలే అయిందా, లేకపోతే, ఫైనలైజేషన్ రిపోర్టు డిలే అయిందా...

SRI TIRUMALA SRINIVASULU : It is due to delay in printing of the annual records.

MR. CHAIRMAN: They will have to consider this aspect also.

శ్రీ దాడి వీరభద్ర రావు : సార్, మంత్రి గారు సభలో ఉన్నారు, మేము అడిగిన వాటికి సంబంధించి ఏ విధమైన చర్యలు తీసుకుంటారో, మంత్రిగారిని రెస్పాండ్ అవమనండి...

MR. CHAIRMAN: The Audit Reports of all the Departments / Public Sector Undertakings must come to the House well within the time.

శ్రీ ఎం. మహీధర్ రెడ్డి (కందుకూరు) : ఈ రిపోర్టులకు సంబంధించి చాలా బాక్‌లాగ్స్ ఉన్నాయి. వీటన్నింటిని త్వరితగతిన తీసుకు వచ్చి, హౌస్‌లో పెట్టించడానికి ప్రయత్నం చేస్తున్నాము. అందులో భాగంగానే చాలా మున్సిపాలిటీలలో 1985-86 నుంచి కూడా పెండింగులో ఉన్నాయి. వీటన్నింటిని ఒక సంవత్సరంలో పూర్తి చేయాలని, త్వరితగతిన హౌస్‌లో పెట్టించే ఏర్పాట్లు కూడా చేస్తున్నాము.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : నివేదికలు తెలుగులో వచ్చే విధంగా ఒక రూలింగ్ ఇవ్వండి...

మిస్టర్ ఛైర్మన్ : ప్రత్యేకంగా రూలింగ్ అవసరం లేదు. It is the policy matter of the State Government.

శ్రీ సి.హెచ్. గంగాభవాని సార్, రూలింగ్ అనేది కూడా తెలుగులో మాట్లాడమనండి...

శ్రీ టి.జి.వి. కృష్ణారెడ్డి : అధ్యక్షా, రాజేంద్ర ప్రసాద్ గారిని సోషియో ఎకనామిక్ సర్వేని తెలుగులో చెప్పమనండి ....

(సభలో సభ్యుల నవ్వులు)

శ్రీ టి. భానుప్రసాద రావు (కరీంనగర్) : అధ్యక్షా, క్రొత్తగా పన్నులు ఏమీ విధించకుండా, అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా రూ.1,25,542 కోట్లతో ప్రవేశ పెట్టిన ఈ బడ్జెట్‌ను ప్రజలంతా హర్షిస్తున్నారు. గ్రామీణాభివృద్ధి, బలహీన వర్గాల సంక్షేమం, మొదలైన వాటన్నింటికి పెద్ద పీట వేస్తూ, ముఖ్యంగా వ్యవసాయానికి, రైతులకు సంబంధించిన అంశాలపై ఎక్కువ బడ్జెట్‌ను కేటాయించడం ద్వారా ఈ ప్రభుత్వం

చిత్తశుద్ధిని మరొకసారి నిరూపించుకోవడం జరిగింది. దేశంలోనే ఏ రాష్ట్రంలో లేనటువంటి క్రొత్త స్కీమును ఈ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఇంట్రడ్యూస్ చేయడం జరిగింది. ఫీజు రీఎంబర్స్‌మెంట్ పద్ధతిలో దాదాపు 25 లక్షల మంది విద్యార్థులకు విద్యనందించేటటువంటి కార్యక్రమాన్ని ఈ ప్రభుత్వం చేపట్టింది. అనగా, ప్రైమరీ విద్య నుంచి టెక్నికల్ పరంగా అన్ని రంగాలలోనూ, అందరినీ చదివించే ఉద్దేశ్యంతో, తల్లిదండ్రులు, ఇతర పేదవారు అందరికీ కూడా చదువు చాలా కష్టమైన పరిస్థితులలో ఉంది. అటువంటిది ఈ రోజు రాష్ట్రంలో ఏ ఒక్కరైనా తమ పిల్లలను ఎంతవరకైనా చదివించగలమనే అవకాశం, నమ్మకంతో ఉంటున్నారు, ఇది ఈ ప్రభుత్వం సాధించిన విజయం. దేశంలో ఉత్పత్తి అయ్యే, ఐ.టి. ఎక్స్‌పోర్ట్‌లలో మన రాష్ట్రం దాదాపు 15 శాతం వరకు ఉత్పత్తి చేస్తోంది. అయితే, ఈ రోజు మనం ఫీజు రీయింబర్స్ మెంట్ గురించి విద్యార్థుల మీద ఏదైతే ఖర్చు పెడుతున్నామో, దానిని రానున్న రోజులలో వీళ్ళంతా ఒక్కసారిగా తమ చదువులు పూర్తి చేసుకుని, బయటకు వచ్చిన తరువాత, మన పర్సెంటేజీ కూడా గణనీయంగా పెరిగి, సుమారు40-50 శాతం వరకు మన ఐటి ఎక్స్‌పోర్టులు పెరగడానికి అవకాశం ఉంటుంది. అదేవిధంగా విద్యకు సంబంధించి అన్ని రంగాలలో కూడా అవకాశం ఉంది కాబట్టి, ఇతర రంగాలలో అంటే, బయోటెక్నాలజీ, ఫార్మసీ మొదలైన రంగాలలో మన హైదరాబాదు మొదటి స్థానంలో ఉంది. అలాగే అన్ని రంగాలలో ముందు ముందు మనకు హ్యూమన్ రిసోర్సెస్ కూడా డెవలప్ అవుతాయి కాబట్టి, అన్ని రంగాలలోనూ అభివృద్ధి చెందడానికి దోహదపడుతుంది.

మ.12.40

ఈ రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సరం విద్యకు రూ.14,570 కోట్లు కేటాయిస్తే , ఈ సంవత్సరం రూ.17,362 కోట్లకు పెంచడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి విద్య పట్ల ఉన్న శ్రద్ధను తెలియజేయడంతోపాటు రానున్న తరాలను మనం ఎడ్యుకేట్ చేయడం ద్వారా రాష్ట్ర అభివృద్ధికి ఏ విధంగా బీజాలు వేయాలనే దాని గురించి చిత్తశుద్ధితో పని చేస్తున్నదని పెరిగిన బడ్జెట్‌ను చూస్తే తెలుస్తున్నది.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్తగా పధ్నాలుగు యూనివర్సిటీలను ఏర్పాటు చేయడం జరిగింది. ఇది చాలా హర్షించదగిన విషయమైనప్పటికీ, ఈ యూనివర్సిటీలను అభివృద్ధి చేయడానికి వాటికి కావలసిన ఫర్నీచర్, బిల్డింగ్స్ మొదలైనవన్నీ సమకూర్చేకుందుకు నిధులను పూర్తి స్థాయిలో కేటాయించలేకపోతున్నాము. దీనిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ముఖ్యంగా కరీంనగర్ జిల్లాలో ఏర్పాటు చేసిన శాతవాహన యూనివర్సిటీ నిర్మాణానికి, అక్కడ కావలసినంత ల్యాండ్ ఉన్నది కానీ ఒక యూనివర్సిటీకి కావలసినంత వసతులు, సౌకర్యాలు మాత్రం తక్కువగా ఉన్నాయి. అంతే కాకుండా స్టాఫ్ కూడా పూర్తి స్థాయిలో లేరు కనుక వీటన్నింటిని పెంచుకోవలసిన అవసరం ఉన్నది. కొత్తగా ఏర్పాటు చేసిన పధ్నాలుగు యూనివర్సిటీలను ప్రత్యేక దృష్టితో చూడాల్సిన అవసరమున్నదని మీ ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకొస్తున్నాను.

మన రాష్ట్ర తలసరి ఆదాయం దాదాపు అరవై వేలకు పెరిగిందని కొంత మంది గౌరవ సభ్యులు చెప్పారు. కానీ కొన్ని ప్రైవేటు పత్రికల వారు చేసిన సర్వే ప్రకారం మాత్రం 51,035/- రాష్ట్ర తలసరి ఆదాయంగా ఉన్నదని తేలింది. కాకపోతే తలసరి ఆదాయం పెరిగినట్లుగానే తలసరి అప్పు కూడా పెరుగుతుండటం కొంత ఆందోళన కల్గిస్తున్నది. రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్క పౌరునికి రూ.21,311/- అప్పు కూడా ఉన్నది. ప్రతి సంవత్సరం అప్పు కూడా గణనీయంగా పెరుగుతున్నది కాబట్టి దీనిని కూడా మనం

కంట్రోల్ చేయాల్సిన అవసరమున్నది. అప్పు పెరగకుండా ఉండటానికి మనం కొన్ని ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరమున్నది. రాష్ట్రంలో ఎన్నో రకాలైన వస్తువుల మీద ధరలు పెరిగాయి. ఉదాహరణకు ఐరన్‌కు సంబంధించిన సెస్ విషయంలో సీనరేజ్ చార్జెస్ ఒక టన్నుకు రూ.120/- నుంచి రూ.135/- వసూలు చేస్తున్నారు. ఇది ఏ సంవత్సరంలో ఫిక్స్ చేశారనే వివరాలు నాకు పూర్తిగా తెలియనప్పటికీ ఇది గణనీయంగా పెంచాల్సిన అవసరమున్నది. ఎందుకంటే రాష్ట్ర ప్రభుత్వం నుంచి మైనింగ్ లీజు తీసుకున్న వ్యక్తులు మళ్లీ బయటి వ్యక్తులకు సబ్ లీజుకిచ్చి వెలికి తీసిన మినరల్‌లో యాభై శాతం లీజుకు తీసుకున్న వ్యక్తికి, యాభై శాతం వెలికి తీసిన వ్యక్తి తీసుకుంటున్నారంటే అక్కడ ఎంత మినరల్ వస్తుంది, ఎంత పెద్ద ఎత్తున లాభాలు వస్తున్నాయో తెలుస్తుంది. భూమిలో నుంచి ఇనుప ఖనిజాన్ని బయటికి తీయడానికి రూ.350/- నుంచి రూ.400/- ఒక టన్నుకు ఖర్చు అవుతున్నది. మైనింగ్ చేయడానికి రూ.350/- నుంచి రూ.400/- ఒక టన్నుకు ఖర్చు అయితే రూ. 400/- + రూ. 130/- అంటే రూ. 530/- లకు ఇనుప ఖనిజాన్ని మార్కెట్ చేసే స్థాయికి మనం వచ్చాము. కానీ మార్కెట్‌లో ఉన్న రేటు మాత్రం రూ. 3000/- అంటే మైనింగ్ చేసే వ్యక్తికి దాదాపుగా ఫైవ్ టైమ్స్ ప్రాఫిట్ వచ్చే పరిస్థితులు ఉన్నాయి. అయినా మనం మైనింగ్ సంపదను ఎందుకు పెంచుకోవడడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం ఆ వైపుగా ఆలోచన చేయాల్సిన అవసరమున్నది. ఈ రాష్ట్రంలో ఆ విధంగా సెజ్‌లు పెంచడం ద్వారా, లేదంటే ఓపెన్ ఆక్షన్ పెట్టడం ద్వారా కనీసం గతంలో ఇచ్చిన వాటికి సెజ్‌లు పెంచుతూ రాబోయే కాలంలో ఇచ్చే మైనింగ్‌లు ఏవైతే ఉన్నాయో వాటికి ఎవరు ఎక్కువ రేటు ఇస్తారనే దానిని దృ ష్టిలో పెట్టుకుని చేయాల్సిన అవసరమున్నది. తద్వారా రాష్ట్ర ప్రభుత్వ అప్పులను చాలా వరకు తీర్చడానికి అవకాశముంటుంది. మన వ్యయంలో దాదాపు పదకొండు శాతం చేసిన అప్పులకు వడ్డీలు కట్టడానికే సరిపోతున్నది కాబట్టి వాటిని తగ్గించుకోవాలంటే ఇదొక మార్గం.

ఈ రాష్ట్రంలో దాదాపుగా లక్షా యనభై వేల టన్నుల ప్యాడీ ప్రొడ్యూస్ అవుతున్నది. నిన్న దాడి వీరభద్రరావు మాట్లాడుతూ దాదాపు అరవై వేల టన్నుల బియ్యం మాత్రమే మనం వాడుతున్నామన్నారు. లక్షా యనభై వేల టన్నులలో అరవై వేలు పోతే మిగిలిన లక్షా ఇరవైల టన్నులు మార్కెట్లోకి పోతున్నది, దీనికి సంబంధించిన మార్కెట్ చార్జెస్ ఫీజు మనకు రావడం లేదు. ఈ రకంగా వివిధ రంగాలలో మనకు రావలసిన ఫీజులు, పన్నులు మనకు రావలసిన స్థాయిలో రావడం లేదు. అవన్నీ మనకు కరెక్టుగా వచ్చినట్లైతే మన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇంకా మెరుగుపడటానికి అవకాశమున్నది.

కో - ఆపరేటివ్ రంగానికొస్తే గతంలో మహాత్మాగాంధీ గారు కలలు కన్నట్లుగా సహకార రంగాలలో దీనిని ఇంకా ముందుకు తీసుకెళ్లొచ్చని ఎన్నో సందర్భాలలో చెప్పడం జరిగింది. గతంలో మన రాష్ట్రంలో 21,200 సొసైటీలుండేవి. ఇప్పుడు కేవలం 2,748 సొసైటీలు మాత్రమే మిగిలాయి. 1973 సంవత్సరం భారత దేశంలో మన రాష్ట్రానికి సంబంధించిన కో ఆపరేటివ్ సొసైటీలు నాల్గవ స్థానంలో ఉండేది. కానీ, ఇప్పుడు మన రాష్ట్రం ఏ స్థానంలో ఉన్నదన్నది కూడా తెలియని పరిస్థితి. అసలు మన స్థానం ఉన్నదా లేదా అని ప్రశ్నించుకునే విధంగా దిగజారి పోయింది. 1987 సంవత్సరానికి ముందు అగ్రికల్చర్ సెక్టార్‌కే కో ఆపరేటివ్ లోన్స్ ఇచ్చేవారు. 1987 సంవత్సరం తర్వాత నాన్ అగ్రికల్చరల్ సెక్టార్స్‌కి ఎక్కువగా లోన్స్ ఇవ్వడం ద్వారా కో ఆపరేటివ్ సెక్టార్‌ను వీకెన్ చేయడం అవుతున్నది. ఇప్పటికి కూడా కో ఆపరేటివ్ సెగ్మెంట్లను ఇంకా సక్సెస్‌ఫుల్‌గా నడపడానికి అవకాశమున్నది, లేదంటే వారికి ఏ విధంగా బెనిఫిట్ చేయడానికి అవకాశమున్నదనేది కరీంనగర్ జిల్లాలోని ముల్కనూర్ కో ఆపరేటివ్ సొసైటీని చూస్తే, దాని ద్వారా రైతులకు ఏ విధంగా బెనిఫిట్ అవుతున్నదనేది స్పష్టంగా కనబడుతుంది. తప్పనిసరిగా దీనిని స్ట్రెంగ్తెన్ చేయాల్సిన అవసరమున్నది.

ఇక అర్బన్ లివింగ్ గురించి, గత సంవత్సరం 3,234 కోట్ల రూపాయల బడ్జెట్‌ను కేటాయిస్తే ఈ సంవత్సరం 5,083 కోట్ల రూపాయలకు పెంచడం జరిగింది. రాష్ట్రంలో దాదాపు 108 మునిసిపాలిటీలు పదహారు కార్పోరేషన్‌లున్నాయి. 2021 సంవత్సరంలోపు దాదాపు ఈ రాష్ట్రంలో ఉన్న సగం జనాభా అర్బన్ పాపులేషన్‌గా మారబోతునద్నది. అర్బన్ పాపులేషన్ పెరుగుతుండడం మూలంగా, ఇదివరకున్న ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సరిపోవడం లేదు. మనకు ఇప్పుడున్న మునిసిపల్ మంత్రిగారు చాలా యాక్టివ్ మంత్రిగారు గనుక దయచేసి వారు ప్రత్యేకమైన శ్రద్ధ పెట్టాలని కోరుతున్నాను.

హైదరాబాదు నగరంలో ఒక మనిషి జీవించడానికి ఒక్క రోజుకు 150 లీటర్ల డ్రింకింగ్ వాటర్ కావలసిన ఆవశ్యకత ఉంటుంది. కానీ హైదరాబాదు నగరంలో ఒక్క మనిషికి సగటున డెబ్బై లీటర్లు మాత్రమే మనం సప్లై చేయగల్గుతున్నాం. అయితే మిగిలిన మునిసిపాలిటీలలో అయితే ముప్పై నుంచి నలభై లీటర్లు మాత్రమే మనం ఇవ్వగల్గుతున్నాం. హైదరాబాదు నగరంలో నివశించే ప్రజలలో దాదాపు నలభై రెండు శాతం మందికి పర్మినెంట్ టాయిలెట్స్ సౌకర్యాలు లేవు. పన్నెండు శాతం మంది అయితే కేవలం బహిరంగ ప్రదేశాలను టాయిలెట్స్‌గా వాడుకునే పరిస్థితులున్నాయి కనుక వీటి మీద ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరమున్నది. రాష్ట్ర బడ్జెట్ ప్రతి సంవత్సరం పెరుగుతున్నది గానీ అది పూర్తి స్థాయిలో ప్రజలకు చేరడం లేదు. అది గత ప్రభుత్వంలో కావచ్చు, ఈ ప్రభుత్వంలో కావచ్చు. గతంలో రాజీవ్ గాంధీ గారు చెప్పినట్లుగా ఒక్క రూపాయి కేటాయింపు చేస్తే కేవలం 22 పైసలు మాత్రమే సామాన్య మానవునికి చేరుతుందని అన్నారు.

ఛైర్మన్: మీరు రోజుకు సగటున ఎన్ని లీటర్ల వాటర్ తీసుకుంటారు?

శ్రీ టి. భాను ప్రసాదరావు: ఒక వ్యక్తిగా నేను రోజుకు డ్రింకింగ్ పర్పస్‌గా అయిదు నుంచి ఆరు లీటర్లు తీసుకుంటాను. రాబోయే రోజులలో వాటర్ కంజంప్షన్ తగ్గే పరిస్థితులు కనబడుతున్నాయి.

మ. 12.50

ఏనుగు దూరే కన్నాలను వదిలేసి, చీమలు దూరే కన్నం గురించి మీరు చెబుతున్నారు సార్. అది కాదు, మనం ఏనుగు దూరే కన్నాలను ఆపే ప్రయత్నం చేయాలని నేను చెబుతున్నాను.

మీరన్నదేమిటంటే, ప్రతి వ్యక్తి ఒక బాధ్యతతో మెలగాలని చెబుతున్నారు. దాన్ని ప్రతి ఒక్కరు స్వీకరించాల్సిన అవసరముంటుంది. అది వాస్తవం. వ్యక్తులను బాధ్యతలోనికి తీసుకురావాల్సిన అవసరమున్నది. ఆ విషయమై పెద్దలు శ్రీ బసవ పున్నయ్య గారు చెబుతున్నది ఏమిటంటే, వాటర్ కంజ్మషన్‌ను తగ్గించుకోవాలని. మేము తగ్గించుకుంటామో, లేదో గానీ, ఈ రాష్ట్ర ప్రజలకు మాత్రం రోజు రోజుకు వాటర్ కంజమ్షన్ తగ్గుతున్నదేమోననే అనుమానం నాకు ఖచ్చితంగా ఉంది. ఎందుకంటే, వారు చెప్పినట్టుగా దాదాపు రోజుకు ముఫై లక్షల లీటర్ల మద్యం అమ్మకాలు జరుగుతున్నాయి కాబట్టి వాటర్ కంజ్మషన్ తగ్గించి, మద్యం కంజ్మషన్‌ను పెంచుకోవాలని ప్రభుత్వం భావిస్తే, ఆ భావన సరైనది కాదని మాత్రం నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ప్రజలకు మంచి నీటిని అందించాల్సిన బాధ్యత మన అందరిపైనా ఉంది కాబట్టి ఆ దిశగా మనం కృషి చేయాలనేదే నా భావన.

అధ్యక్షా, ఈ రోజు యువజన సంక్షేమం విషయంలో, గతంలో ఉన్నటువంటి 7.39 కోట్ల రూపాయల బడ్జెట్ ఉన్నదాన్ని 2011-12వ సంవత్సరంలో 32.69 కోట్ల రూపాయలకు పెంచినందుకు, యువతకు ప్రత్యేకమైనటువంటి ప్యాకేజీలు ఇచ్చినందుకు నేను ఒక యువకునిగా ఈ ప్రభుత్వాన్ని ప్రత్యేకంగా అభినందిస్తున్నాను.

అదే విధంగా గ్రామీణాభివృద్ధికి కూడా బడ్జెట్‌లో గతం కంటే మొత్తాన్ని పెంచినందుకు ప్రత్యేకంగా ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. గ్రామీణాభివృద్ధి కోసం బడ్జెట్‌లో 4,033 కోట్ల రూపాయల మొత్తానికి పెంచడం జరిగింది. అదే విధంగా ఇ.జి.ఎస్.కు సంబంధించి కూడా ఈసారి మూడొంతుల మేరకు పెంచి దాదాపు 6,000 కోట్ల రూపాయలతో పనులు చేపడుతున్నట్టు ఈ బడ్జెట్‌లో చెబుతున్నారు కాబట్టి అది చాలా సంతోషించదగ్గ విషయం. అయితే, ఈరోజున గ్రామాల్లో ఉన్నటువంటి రోడ్లన్నీ కూడా చాలా పెద్దయెత్తున దెబ్బతిన్నాయి. వాటిని పునరుద్ధరించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

ఈ సంవత్సరంలో రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కొత్తగా ఆరు వేల బస్సులను కొంటున్నది. వాటిని కొనే ముందే గ్రామీణ ప్రాంతాల రోడ్లను బాగు చేసుకున్నట్లైతే, కొనే బస్సుల లైఫ్ ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. వాటి నిర్వాహణ ఖర్చు కూడా తగ్గుతుంది కాబట్టి ఆ దిశగా చర్యలు తీసుకోవాలని నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ రోజున దాదాపుగా ఒక బస్సును పది లక్షల కిలోమీటర్ల దూరం తిరిగిన తరువాతనే దాని స్థానంలో కొత్త బస్సును కొనాల్సి వస్తోంది. కానీ, మన దగ్గర తిరుగుతున్న బస్సులు ఇప్పటికే పన్నెండు లక్షల కిలోమీటర్ల దూరం తిరిగినప్పటికీ ఇంకా చాలా వరకు తిరుగుతూనే ఉన్నాయి. ఈ సంవత్సరం బడ్జెట్‌లో ఆర్.టి.సి.కి ఆరు వేల కొత్త బస్సుల కొనుగోలు నిమిత్తం రెండు వందల కోట్ల రూపాయల మొత్తాన్ని కేటాయించడం హర్షించదగిన విషయం. దాని ద్వారా కొత్త బస్సుల కొనుగోలుకు మార్గం సుగమం అవుతుందని నేను భావిస్తున్నాను.

గ్రామీణ ప్రాంతాల్లో ఈ రోజున ఏదైతే మైనింగ్ సెస్‌ను ప్రభుత్వం వసూలు చేస్తోందో, ఆ ప్రకారం వారికి చేరాల్సిన వాటా వాళ్లకు చేరకపోవడం వల్ల, చాలా గ్రామ పంచాయతీలకు చేరాల్సిన షేర్ చేరకపోవడం వల్ల గతం నుంచి ఇప్పటి వరకు ఎన్నో బకాయిలు పేరుకుపోయాయి. కాబట్టి త్వరితగతిన ఆ షేర్ మొత్తాన్ని గ్రామ పంచాయతీలకు, స్థానిక సంస్థలకు ఇచ్చినట్లైతే, గ్రామీణ ప్రాంతాల్లో లభ్యమవుతున్న వనరులతో అవి మరింత అభివృద్ధి చెందడానికి చాలా అవకాశాలుంటాయి. ఆ విధంగా ఒక వైపు సెస్‌ను పెంచుతూ, మరో వైపు గ్రామీణ ప్రాంతాల్లో ఉండే లోకల్‌బాడీస్‌కు వాళ్లకు చెందాల్సిన షేర్ మొత్తాన్ని వాళ్లకు చెందే విధంగా చర్యలు తీసుకోవాలని నేను మీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

రాష్ట్ర ప్రభుత్వం హౌసింగ్, పెన్షన్లు, రెండు రూపాయలకే కిలో బియ్యం, ఆరోగ్య శ్రీ పథకం తదితర కార్యక్రమాలను కంటిన్యూ చేస్తూ, మున్ముందు రాష్ట్రంలోని ప్రతి గ్రామంలోని ప్రతి వ్యక్తికి చేదోడుగా ఈ ప్రభుత్వం ఉందనే నమ్మకాన్ని, ప్రభుత్వం చేయూతనిచ్చేందుకు పూర్తి స్థాయిలో ముందుకు వచ్చేందుకు సిద్ధంగా ఉందనే విశ్వాసాన్ని కల్పించినటువంటి ఈ బడ్జెటుకు నా పూర్తి మద్దతును తెలియజేసుకుంటూ, నాకు మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు మీకు నా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటూ నా ఈ ప్రసంగాన్ని ముగిస్తూ, శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు: అధ్యక్షా, ఈ సారి బడ్జెట్ 1,28,542 కోట్ల రూపాయల బడ్జెట్. ఈ బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన మరుసటి రోజున ఏ పత్రిక కూడా హర్షించిన పత్రిక లేదు. అలాగే జనం కూడా హర్షించలేదు. ఇదంతా గాలి బుడుగల బడ్జెట్ అని, ఊహాగానాల బడ్జెట్ అని, అతిశయోక్తులతో కూడిన బడ్జెట్ అని పత్రికల్లో హెడ్ లైన్స్‌లో రావడం జరిగింది.

సార్, రాష్ట్రంలో ఉన్న పరిస్థితులేమో చాలా ఆందోళనకరంగా ఉన్నాయని చెబుతూనే, బడ్జెట్‌ను మాత్రం 1,28,542 కోట్ల రూపాయలుగా పెట్టడమంటే, ఇది ఊహాజనితమైనటువంటిది, ఆశాభావంతో పెట్టుకున్నది తప్ప, వాస్తవంగా.........

శ్రీ సింగం బసవ పున్నయ్య: అధ్యక్షా, కోట్లు అని సంభోదించేకంటే, సి.ఆర్. అని అంటే బాగుంటుంది.

(సభలో నవ్వులు)

మిస్టర్ ఛైర్మన్: సి.ఆర్. అంటే సి.ఆర్. రాజగోపాల్ రెడ్డి గారు, సి.ఆర్.రెడ్డి గారు గుర్తుకు వస్తారు.

శ్రీ చేరుపల్లి సీతారాములు: సార్, పెద్దలు శ్రీ బసవ పున్నయ్య గారు అన్నట్టుగానే ఉన్నది. 1,28,542 కోట్లంటే కళ్లు తిరిగే పరిస్థితే ఉన్నది. వాస్తవంగా బడ్జెట్‌తో అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరిగితే మంచి ఫలితాలే వస్తాయి. కానీ, అమలు జరగపోయిన ట్లైతే మంచి ఫలితాలు వచ్చే ప్రశ్నే లేదు. తరువాత మనకున్నటువంటి అప్పు 1,23,227 కోట్లు. మనిషి ఒక్కంటికి రూ. 14,548. 65 పైసల అప్పు పడుతున్నదని లెక్కలేమో చెబుతున్నాయి. అంటే ఒక పూర్తి బడ్జెట్ అప్పు మన రాష్ట్రానికి ఉన్నది. కానీ, ఆ అప్పును ప్రభుత్వం ఎట్లా తీరుస్తుందని బడ్జెట్ పాఠంలో ఎక్కడ ప్రస్తావించినటువంటి దాఖలాలు లేవు. అయితే, 1,28,542 కోట్ల రూపాయలను ఎట్లా భర్తీ చేసుకుంటామంటే, ఒకే ఒక ఆశ ఏమిటంటే మద్యం అమ్మకం. మద్యం మీద అదనపు లాభాలను సంపాదించడం కోసం ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నట్టుగా కనబడుతోంది. ప్రభుత్వం చెప్పిందేమిటంటే, ఈ మద్యపాన నిషేధాన్ని అంచెలంచెలుగా అమలు చేస్తామని చెప్పింది. కానీ ఆ విధంగా కాకుండా అంచెలంచెలుగా ఆదాయాన్ని పెంచుకునేటటువంటి పరిస్థితిని ఈ ప్రభుత్వం కల్పిస్తోంది. ఈ రాష్ట్ర ంలోని ప్రజలను త్రాగుబోతుల్ని చేయడానికి ఉపయోగపడుతుంది తప్ప, మరొకదానికి ఉపయోగపడదనే విషయాన్ని నేను మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకుని వస్తున్నాను.

అధ్యక్షా, ఈ బడ్జెట్‌కు సంబంధించిన విషయంలో, నిన్ననే పెద్దలు డా.రోశయ్య గారు విశాఖపట్టణంలో ప్రెస్ మీట్‌లో మాట్లాడారు. ఏమిటంటే, "బడ్జెట్ అనేది ఆదాయ, వ్యయాలకు సంబంధించిన ఒక అంచనాయే తప్ప, ఖచ్చితంగా అమలు చేసేందుకు వీలుండదని రోశయ్య అన్నారు. అనేకసార్లు బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన అనుభవంతో తానీ మాటలు చెబుతున్నానని అన్నారు. ఇప్పుడు రాష్ట్రంలో జరుగుతున్న ఆందోళనల వల్ల ఆదాయం గణనీయంగా పడిపోతుందని, ఆ ప్రభావం బడ్జెట్‌పై తప్పకుండా ఉంటుందని తెలిపారు."

సార్, ఇక్కడ ఒక మాట, బయట మరొక మాట. బడ్జెట్ ప్రభావం అంటే ప్రస్తుత పరిస్థితుల ప్రభావం బడ్జెట్ మీద ఉంటున్నది. పెద్దలు శ్రీ రోశయ్య గారు చెప్పిన మాట ఇది. మరి బడ్జెట్ ప్రభావానికి అనుగుణంగా............

డా.కె. రోశయ్య ( నామినేటెడ్ ): సార్ సీతారాములు గారూ, నేను ముఖ్యమంత్రిగా ఉండి చెప్పినటువంటి మాటలను బహుశా మీరు విని ఉండరు. దీనిపై నేను ఆనాడు చాలా స్పష్టంగా చెప్పాను. ఇటువంటి ఆందోళన వల్ల మనకు ఆదాయం అంచనా ప్రకారం రావడం లేదు. అది వాస్తవం. ఇవాళ కూడా జరుగుతున్నదదే.

సీతారాములు గారూ, మీరు కూడా దేశంలోని ఒకటి రెండు రాష్ట్రాల్లో పెత్తనం చేస్తున్నారు. మీ వాళ్లు కూడా వారి, వారి రాష్ట్రాల్లో బడ్జెట్‌ను ప్రజెంట్ చేస్తుంటారు. బడ్జెట్ అనేది అంచనాలు. ఈ సంవత్సరం 2011-12వ సంవత్సరంలో ఈ పద్దు క్రింద ఇంత వస్తుందని అంచనా వేస్తున్నాం. కేంద్ర ప్రభుత్వ సహాయం ఇంత వస్తుందని అంచనా వేస్తున్నాం. మిగిలినటువంటివి ఇట్లా వస్తాయి. ఈ పథకాల క్రింద ఇలా వస్తాయి. ఇవన్నీ కూడా కలిపి.......

మ.1.00

శ్రీ చేరుపల్లి సీతారాములు : మీరు చెప్పారని అనడం లేదు కదా !

డా.కె రోశయ్య : మీరు అన్నారు. మీ మాటలలో ఏమైనా ఆ మాట దొర్లింది. ఈ క్లిష్టమైనటువంటి ఈ పరిస్థితులలో Budget preparation itself is a very difficult task. ఎవరున్నప్పటికీ కిరణ్‌కుమార్ రెడ్డి గారున్నా, మీరున్నా, ఇంకా మహామహులెవరున్నా, ఇదివరలో మరణించినవారు తిరిగి పునర్జన్మ ఎత్తినా కూడా బడ్జెట్ ప్రిపరేషన్ క్లిష్టంగానే ఉంటుంది. ఈ పరిస్థితులను అర్థం చేసుకొని ఆకళింపు చేసుకోవాలి. Last one week గా ఎక్కడైనా ట్రెజరీలో ఏదైనా అమౌంట్ జమ అవుతోందా? లేదా? చెప్పండి సీతారాములుగారు. కానీ ఖర్చు పెరుగుతోందా? లేదా? ఆదాయమేమో రెమిటెన్స్ రావడం లేదు కానీ ఖర్చు మాత్రం పెరుగుతోంది. రూ.10 రూపాయల ఖర్చు అనుకుంటే రు.20 అవుతోంది. కనుక ఈ పరిస్థితులలో మనం అనుకున్న రీతిలో కాకుండా కొంచెం ఇబ్బందికరమైన పరిస్థితులు వచ్చినపుడు కొంచెం సవరించుకోవడానికి ఆస్కారం ఉంటుందనేది నేను చెప్పినటువంటి మాటలలోని పరమార్థం.

శ్రీ చేరుపల్లి సీతారాములు : మొదటి విషయ మేమంటే రోశయ్యగారు మా రాష్ట్ర ప్రభుత్వాల గురించి మాట్లాడారు. నాకు తెలిసినంతవరకు బెంగాల్‌లో, కేరళలో.......

శ్రీ దాడి వీరభద్రరావు : అప్పుడప్పుడు రోశయ్యగారిని మనం నిలబెట్టించాలి. లేకపోతే మనకు ఉత్సాహం ఉండదు.

శ్రీ చేరుపల్లి సీతారాములు : బెంగాల్‌లో, కేరళలో పరిస్థితులకు అనుగుణమైన బడ్జెట్‌ను రూపొందించి అట్లాంటి వాగ్దానాలు చేశారే తప్ప మరీ ఇంత అన్యాయంగా, అవకాశవాదంగా వ్యవహరించిన దాఖలాలు లేవు. కానీ బెంగాల్‌కు, కేరళకు పోల్చి రూ.1 లక్షా 28 వేల కోట్ల విషయంలో సమర్థించుకోవడమనేది రోశయ్యగారి లాంటి పెద్దలకు న్యాయం కాదని నాఅభిప్రాయం. అక్కడ కూడా లోపాలుంటే ఉండవచ్చు మేం కాదనము. కానీ ఎంత గ్యాప్ సార్. వారి మాటలలోనే ఇప్పుడున్నటువంటి పరిస్థితులలో దీని ప్రభావం బడ్జెట్ మీద పడుతుంది. కానీ బడ్జెట్ అట్లా లేదు సార్. వరుసగా 2 సార్లుగా మనం బడ్జెట్ చూస్తున్నాము. రూ.1లక్షా 3

వేల కోట్లు, రూ.1లక్షా 13వేల కోట్లు, రూ.1 లక్షా 28 వేల కోట్లు సార్, ఖర్చు ఎంత పెడుతున్నాము? ఇది కూడా పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉంది కదా. కేటాయించినవాటిని ఖర్చు పెట్టాలని లేదని రోశయ్యగారు అన్నారు. కొద్దో గొప్పో అడ్జస్ట్‌మెంట్లు, హెచ్చు తగ్గుల విషయంలో అభ్యంతరాలు లేవు. కానీ 20 పర్సంట్, 30 పర్సంట్ ఖర్చు పెట్టని డిపార్టుమెంట్స్ కూడా ఉన్నాయి. కేటాయించడం ఎందుకు? ఖర్చు పెట్టకుండా ఉండడం ఎందుకు? మరీ అంత తేడా ఉంటే దానిని కూడా సమర్థించుకోవడం ఎంత దారుణం సార్. ఏదో ఒక్క అంశంలో కొద్ది ఎక్సెస్ ఖర్చు పెట్టారు. మిగతా అంశాలలో ఎక్కువ ఎక్కడా ఖర్చు పెట్టలేదు.

ఈ సంవత్సరం బడ్జెట్, పోయిన సంవత్సరం బడ్జెట్ ముందర పెట్టుకుని లెక్కలు తీస్తే దేనికి ఎంత కేటాయించాము ఎంత ఖర్చు అయ్యిందో తెలుస్తుంది. ఈ విధంగా బడ్జెట్ ప్రవేశ పెట్టడమనేది ఉన్న పరిస్థితులకు అనుగుణంగా ఉందనిపించుకోవడానికి అవకాశం లేదు. అది ప్రజలనుకోవాలి కదా సార్. మనకు మనం ఆత్మ సంతృప్తిపడితే ఎలా?

అదే విధంగా వ్యవసాయానికి సంబంధించినటువంటి విషయం చెప్పారు. వ్యవసాయానికి, అన్ని అనుబంధ రంగాలకు కలిపి ఈసారి రూ.3,534 కోట్లు కేటాయించడం జరిగింది. సంఖ్య లెక్క చూస్తే కొద్దిగా ఎక్కువ ఉంది. వ్యవసాయానికి పరిశీలిస్తే మాత్రం తక్కువ ఉంది. అన్ని కలిపితే మాత్రం గతానికన్నా కొద్దిగా ఎక్కువ అమౌంట్‌ను ఇవ్వడం జరిగింది. కానీ ప్రస్తుత ఖరీఫ్‌లో తీసుకున్నటువంటి రుణాలమీద వడ్డీ మాఫీ చేయాలంటే సుమారు రు.300 కోట్లు అవసరం. కానీ బడ్జెట్‌లో కేటాయించింది రూ.154 కోట్లు మాత్రమే. ఇది ఏ మూలకు సరిపోదని తమరి ద్వారా తెలియచేస్తున్నాము. వ్యవసాయానికి గత సంవత్సరం రూ.2468 కోట్లు కేటాయిస్తే కొద్దిగా ఎక్కువగానే రూ.2875 కోట్లు వ్యవసాయానికి ఖర్చు పెట్టారు. అనుబంధ రంగాలను పరిశీలిస్తే కొద్దిగా హెచ్చు తగ్గులు ఉన్నాయి. వ్యవసాయ రంగానికి ఇవ్వాల్సిన ప్రాధాన్యం ఇవ్వాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఎరువులు కానీ, విత్తనాలు కానీ సకాలంలో అందించకపోవడంవల్ల గతంలో అనేక ఉద్యమాలు జరిగాయి. అలాంటి లోపాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.

ఉపకార వేతనానికి సంబంధించిన విషయంలో గత సంవత్సరం రూ.2253 కోట్లు కేటాయిస్తే రూ.2024 కోట్లు ఖర్చు పెట్టారు. ఈ సంవత్సరం రూ.2745 కోట్లు కేటాయించారు. ఇప్పటికి ప్రభుత్వ లెక్కలు కానీ, పత్రికలలో చెబుతున్న విషయాన్ని కానీ పరిశీలిస్తే చాలా బకాయిలు ఉన్నట్లు తెలుస్తోంది. సుప్రీంకోర్టు కూడా ఈ బకాయిలను తక్షణం చెల్లించాలని ప్రభుత్వానికి సూచించడం జరిగింది. ఇప్పుడు ఇచ్చినటువంటి బడ్జెట్ పాత బకాయిలకు సరిపోతుంది కానీ ఈ బడ్జెట్ సంవత్సరానికి అమౌంట్ సరిపోదు. విద్యార్థులు తీవ్రమైనటువంటి ఆందోళనలో ఉన్నారు. ఎక్కడైనా లోపాలుంటే సవరించండి. అక్కడ ఎవరికీ అభ్యంతరం లేదు. కానీ విద్యార్థుల చదువుకు భద్రత కల్పించాల్సిన అవసరం ఉంది. వారికి తగిన నిధులు కేటాయించి, తగిన విధమైన న్యాయం చేయాల్సిన అవసరం ఉంది. తగిన నిధులు లేకపోతే విద్యార్థులు అభద్రతా భావానికి గురి కావాల్సినటువంటి పరిస్థితులు వస్తున్నాయి. ఆ విషయంలో తమరు జోక్యం చేసుకోవాలని కోరుతున్నాను.

అదే విధంగా జల యజ్ఞానికి సాగునీటి శాఖ రూ.34 వేల కోట్లు బడ్జెట్‌లో కేటాయించాలని కోరితే ప్రభుత్వం మాత్రం రూ.15010 కోట్లు కేటాయించింది. ఇది పాత బకాయిలకే సరిపోతుంది. జలయజ్ఞానికి సంబంధించి ఏ లెక్కలు తీసినా కూడా, మనకు ప్రాజెక్టు పూర్తయ్యే విధంగా కేటాయింపులు లేవు.

2010-11లో రూ.15011 కోట్లు కేటాయిస్తే రూ.5500 కోట్లు ఖర్చు పెట్టారు. రూ.10000 కోట్లు ఖర్చు పెట్టలేదు. మరి ఈసారి 15000 కోట్లు కేటాయించారు. ఎన్ని ఖర్చు పెడతారు? ఖర్చు ఎక్కడిది? పాత బకాయిలకే సరిపోతే కొత్త బడ్జెట్ ఎక్కడిది ? కొత్త పని ఎక్కడది? జల యజ్ఞం ప్రాధాన్యత కోల్పోయే పరిస్థితి వస్తున్నది. పోయిన బడ్జెట్ సమావేశాల సందర్భంగా 43 ప్రాజెక్టులని ప్రాధాన్యతా క్రమంలో టేకప్ చేసి పూర్తి చేస్తామని చెప్పారు. పోయిన బడ్జెట్‌లో చెప్పినట్లు అసలు ఎన్ని ప్రాజెక్టులు పూర్తయ్యాయి? ఈ సారి అసలు ప్రాధాన్యతా క్రమం కూడా చెప్పలేదు. బడ్జెట్ కేటాయింపులు ఇచ్చేసి చేతులు దులిపేసుకున్నారు. అసలు ప్రాధాన్యతా క్రమంలో మీ ప్రాజెక్టులు ఏమిటి? ఎప్పటి వరకు పూర్తి చేస్తారు. దానికి నిధులు సరిపోతాయా లేదా ఈ విషయంలో బడ్జెట్‌లో ఏ విధమైన క్లారిటీ లేదు.

ఉదాహరణకు మా నల్గొండ జిల్లాకు సంబంధించి ఎస్ ఎల్ బి సి కి పోయిన సంవత్సరం రూ.419 కోట్లు కేటాయిస్తే రూ.273 కోట్లు ఖర్చు పెట్టారు. ఈ సంవత్సరం రూ.450 కోట్లు కేటాయించారు. ఇందులో ఉదయ సముద్రం కూడా ఉన్నది. ఆ ఉదయ సముద్రం ప్రతి ఎన్నికల సందర్భంగా వాడుకోవడానికి ఉపయోగిస్తున్నారే తప్ప దానికి బడ్జెట్ కేటాయింపులు లేవు. నీళ్ళు ఇచ్చేటటువంటి ఆలోచన కూడా ఈ ప్రభుత్వానికి ఉన్నట్లనిపించడం లేదు. తగిన నిధులు ఇచ్చి సకాలంలో ప్రాజెక్టు పూర్తయితే మన రైతాంగానికి లాభమే కాకుండా మన రాష్ట్రానికి కూడ గర్వకారణమై లాభం జరిగే అవకాశ ముంది. కానీ ఆ విధంగా ప్రభుత్వం తగిన ప్రయత్నం చేయడం లేదు. ప్రాధాన్యతాక్రమంలో నిధులు కేటాయించి ప్రాజెక్టులు పూర్తి చేయాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అదే విధంగా రోడ్లు భవనాలకు సంబంధించి కనీసం రూ.5000 కోట్లు కావాలని ఆ శాఖ ముఖ్యమంత్రి గారిని కోరినట్లు పత్రికలలో వచ్చాయి. కానీ ఇప్పుడు ఇచ్చింది రూ.4108 కోట్లు. పోయిన సంవత్సరం రూ.3383 కోట్లు ఇస్తే రూ.1781 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు. అంటే సుమారు 50 పర్సంట్ మాత్రమే ఖర్చు పెట్టారు. 50 పర్సంట్ ఖర్చు పెట్టలేదు. రోడ్ల పరిస్థితి అన్యాయంగా ఉండి తిరగలేని పరిస్థితి ఉంది. ఎక్కడపోయినా ఈ గొడవ ఉంది. ఈ సారైనా ఈ నిధులను ఖర్చు పెట్టి మారుమూల గ్రామాలలో రోడ్లను ఏర్పాటు చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలి.

త్రాగు నీటి రంగానికి రూ.608 కోట్లు కేటాయించారు. ఇప్పటికి కూడా ఫ్లోరైడ్ ఎఫెక్టెడ్ ఏరియాకు మంచినీటి సమస్య పరిష్కారం కాలేదు. నల్గొండ జిల్లాలో అదే పరిస్థితి ఉంది. ఇప్పటికైనా ఈ నిధులను ఖర్చు పెట్టి మంచినీళ్ళను అన్ని గ్రామాలకు అందించాల్సినటువంటి అవసరం ఉంది.

మ.1.10

ఈ సందర్భంగా నేను ఆ విధమైనటువంటి బాధ్యత తీసుకోవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

పురపాలక శాఖకు రూ.583 కోట్లు కేటాయించామని చెప్పారు. పోయినసారి రూ.3,234 కోట్లు ఇస్తే రూ.1,245 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు. గత అనుభవాన్ని బట్టి చూస్తే, ఈ సారి కేటాయించినటువంటి డబ్బులు అన్నీ ఖర్చు పెట్టేటటువంటి ఆలోచన ఏమైనా ప్రభుత్వానికి ఉన్నదా లేదా? అనిపిస్తున్నది. మునిసిపాలిటీలలో నిధులు లేక మొత్తం మురికికాలువలు పారిశుధ్యం లోపించి గందరగోళంగా

ఉన్నాయి, 10 శాతం మ్యాచింగ్ గ్రాంటు ఇస్తే, కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తుంది. ఆ నిధులు తెచ్చుకోవడానికి మునిసిపాలిటీలలో 10 శాతం నిధులు కూడా లేకపోవడంవల్ల, కేంద్ర ప్రభుత్వం నిధులు కూడా వాడుకోలేనటువంటి పరిస్థితి వుంది. అందుకనే తగినన్ని నిధుల్ని కేటాయించి, కేంద్రం నుంచి రావలసిన నిధులను కూడా రాబట్టి, ఈ మునిసిపల్ కేంద్రాలలో ముఖ్యంగా దళిత గిరిజన వాడలు మురికి వాడల్లో ఉండేటువంటి పేద ప్రజల సంక్షేమం కోసం, వాళ్ళకి మౌలిక వసతులు సమకూర్చడం కోసం ప్రభుత్వం ప్రయత్నం చేయాల్సినటువంటి అవసరం ఎంతైనా ఉంది. వైద్యం, ఆరోగ్యానికి పోయిన సారి రూ.4,295 కోట్లు కేటాయిస్తే, కేవలం రూ.3,445 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. ఈ సంవత్సరం రూ.5,040 కోట్లు వైద్యం, ఆరోగ్యానికి కేటాయించడం జరిగింది. ఆరోగ్యానికి సంబంధించినటువంటి అంశంలో ఏడు శాతము కేటాయించాలని వివిధ కమీషన్లు రిపోర్టులు చేశాయి కానీ, ఇప్పటికి కూడా ప్రభుత్వం మూడు నుంచి నాలుగు శాతం కంటే ఎక్కువ కేటాయించలేదు. అందుకని వైద్యం, ఆరోగ్యానికి సంబంధించినటువంటి విషయాలలో ప్రజలకు తీవ్రమైనటువంటి అన్యాయం జరుగుతున్నది. ముఖ్యంగా ఆరోగ్యశ్రీకి, గత నాలుగు సంవత్సరాలలో రూ.2,106 కోట్లు కార్పోరేటు ఆసుపత్రులకు ఖర్చు పెడితే ఇప్పటివరకూ సుమారుగా 7,25,554 వరకు శస్త్ర చికిత్సలు జరిగాయని పత్రికల్లో కథనాలు వచ్చాయి. అదే సందర్భంలో ప్రభుత్వ ఆసుపత్రులలో కేవలం 50 కోట్ల రూపాయలతో రూ.10.66 లక్షలకు సంబంధించిన చికిత్సలు చేశారనేది పత్రికల్లో వచ్చినటువంటి కథనం. అంటే, రూ.2,106 కోట్లు ప్రైవేటు యాజమాన్యానికి, కార్పోరేటు ఆసుపత్రులకు ఇస్తే ఏడు లక్షల మందికి న్యాయం జరిగింది. కానీ, ప్రభుత్వ ఆసుపత్రులలో రూ.50 కోట్లకే 10 లక్షల మందికి శస్త్ర చికిత్సలు చేశారు. కార్పోరేటు రంగానికి కేటాయించినటువంటి నిధుల్లో సగం ప్రభుత్వ రంగానికి కేటాయించినా, ఈ రాష్ట్రంలో ప్రభుత్వ వైద్యానికి న్యాయం జరుగుతుంది. గ్రామీణ ప్రాంతాలలో ప్రైమరీ హెల్త్ సెంటర్లలో సకాలంలో మందులుంటే, డాక్టర్లు ఉంటారు, కాబట్టి పేదవారికి వైద్యం అందడానికి అవకాశం ఉంది. ప్రభుత్వం, కార్పోరేట్ రంగ సంస్థలకి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి, ప్రభుత్వ రంగ సంస్థలకి, ఆసుపత్రులకి అన్యాయం చేస్తున్నటువంటి పరిస్థితి ఉంటోంది కాబట్టి ఈ విషయాన్ని కూడా పరిశీలించాల్సినటువంటి అవసరం ఎంతైనా ఉంది.

అదేవిధంగా, ఇందిరమ్మ ఇళ్ళకు సంబంధించి – ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుంచీ సుమారుగా 64.20 లక్షల ఇళ్ళను నాలుగేళ్ళల్లో పూర్తి చేస్తామని చెపుతున్నారు. గవర్నర్ ప్రసంగంలో గానీ, బడ్జెట్‌లో గానీ 33.79 లక్షల ఇళ్ళు పూర్తి అయినాయని చెప్పారు. కాంగ్రెసు ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడేళ్ళయింది, ఇప్పటివరకూ సగం మాత్రమే పూర్తి అయినాయి. ఇంకా 50 శాతం వరకూ ఇళ్ళు పూర్తి కాలేదు. ఎన్ని సంవత్సరాలకు పూర్తి అవుతాయో చెప్పవలసిన అవసరం ఈ ప్రభుత్వానికి ఉంది. ఇప్పుడు ఇళ్ళు కట్టుకునే పరిస్థితే లేదు. ఎందుకంటే, సిమెంటు, ఇనుము రేట్లు విపరీతంగా పెరిగాయి. ఇళ్ళు కట్టుకోమంటే కట్టుకోవడానికి ముందుకొచ్చే పరిస్థితి లేదు. ప్రభుత్వంలో ఉన్న స్కీములలో ఎందుకు లెందుకిచ్చేది సుమారు రూ.15,000 సబ్సిడి, మిగతాదంతా అప్పే. అందుకనే తగినవిధమైన నిధులు కేటాయించాల్సిన అవసరం ఉంది . ఇప్పుడు ఈబడ్జెట్‌లో రూ.2,300 కోట్లు కేటాయించామన్నారు. పోయినసారి రూ.1800 కోట్లు కేటాయిస్తే రూ.1300 కోట్లు ఖర్చు పెట్టారు. రూ.500 కోట్లు ఖర్చు పెట్టలేదు. మరి ఈసారి ఎలా ఖర్చు పెడతారో చూడాల్సినటువంటి అవసరం ఉన్నది. పారిశ్రామిక రంగం పరిశ్రమలలో 25 లక్షల మందికి ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పారు. ఇప్పటికీ సర్కారు చెప్పే లెక్క ప్రకారం సుమారు 60,000 మందికి ఉద్యోగాలు కల్పించగా, మిగతా వాళ్ళకి ఉద్యోగాలు కల్పించలేని పరిస్థితి ఉంది. 111 సెజ్‌లలో 20 సెజ్‌లు మాత్రమే పనిచేస్తున్నాయి. మిగతావి సెజ్‌లు పనిచేయట్లేదు. సెజ్ యజమానులు వెంటనే పనులు

ప్రారంభించి నిరుద్యోగ సమస్యను పరిష్కారం చేయడానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని నేను తమద్వారా కోరుతున్నాను.

చేనేత రంగాన్ని ఈ ప్రభుత్వం అభాసుపాలు చేసింది. రూ.312 కోట్లని మూడు బడ్జెట్లల్లో పెట్టారు ఈసారి రూ.312కోట్లలోనే రూ.200 కోట్లు అలానే పెట్టి రూ.80 కోట్లు ఇచ్చారు. చేనేత కార్మికులు ఆకలిచావులు, ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. పెద్ద ఎత్తున ఆందోళనలు కొనసాగుతున్నాయి. చేనేత కార్మికులకు అన్యాయం చేసేటటువంటి పరిస్థితి ఉంది. ఎన్ని ఉద్యమాలు చేసినా, ఎన్ని ఆందోళనలు చేసినా పేదవాని కోపం పెదవికి చేటు అన్నట్లుగా ఉంది. చాలా ద్రోహం చేసిందన్న మాట చెప్పవచ్చు. ఇప్పటికైనా ప్రభుత్వం తగిన విధంగా ఆలోచించి చేనేత రంగానికి తగిన సహకారం అందిచవలసిన అవసరం ఎంతైనా ఉంది. నూలు ధరలు రూ.300 శాతము వరకూ పెరిగాయి. దాని గురించి పట్టించుకునే నాధుడే లేడు. అలాగే మర మగ్గాలకి విద్యుత్ రాయితీని దాదాపు 6, 7 నెలల నుంచి ఎత్తేశారు. ఆదే తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నప్పుడు మరమగ్గాలకు ఇప్పటి వరకూ 50 శాతం వరకూ రాయితీ ఇచ్చారు. ఇప్పుడు ఆ రాయితీ కూడా ఆపేశారు. ముఖ్యమంత్రిగారు మేమిస్తున్నామంటారు కానీ, ఇంతవరకూ జి.ఓ. రాదు. ఇప్పటికైనా జి.ఓ ఇచ్చి మరమగ్గాల సబ్సిడీని అమలు చేయల్సినటువంటి అవసరం ఉంది.

విద్యారంగానికి సంబంధించి నిధులు గత బడ్జెట్‌లో రూ.14,570 కోట్ల రూపాయలు ఇచ్చి, రూ.12,000 కోట్లు ఖర్చు పెట్టారు. ఈసారి రూ.17,362 కోట్లు ఇచ్చామని చెపుతున్నారు. కానీ, ప్రభుత్వ పాఠశాలల్లో తగినన్ని వసతులు లేవు, ఉపాధ్యాయులు లేరు. చాలా మంది పిల్లలు ప్రైవేటు పాఠశాలలకు వెడుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలు మూతపడే పరిస్థితి ఉన్నది. అందుకని నిధుల్ని సక్రమంగా ఖర్చు పెట్టి, ప్రభుత్వ పాఠశాలల్ని స్ట్రెంగ్తెన్ చేయాలని ఈ సందర్భంగా నేను కోరుతున్నాను.

విద్యుత్‌కు సంబంధించి, ఇది చాలా తీవ్రమైనటువంటి విషయం, ఇందులో రూ.4,979 కోట్లు కేటాయిస్తున్నామని చెప్పారు. ఇప్పటికే రు.10 వేల కోట్లు ట్రాన్స్‌కో సంస్థలు అప్పులు తెస్తున్నాయని చెపుతూ, దానికి సంవత్సరానికి రూ.700 కోట్లు వడ్డీ కడుతున్నామని చెపుతున్నారు. ఇప్పుడు ఇచ్చినటువంటి ఈ బడ్జెట్ పాత అప్పులకు పోయే పరిస్థితి ఉంది. కాబట్టి, వచ్చే కరెంట్ సీజన్‌లో సప్లై ఎలావుంటుందో, లో ఓల్టేజీ, ట్రాన్స్‌ఫార్మర్లు లేవు, ఉన్నవి కూడా కాలిపోతున్నాయి, చాలా తీవ్రమైనటువంటి కరెంటు సమస్యలు మన రాష్ట్రంలో ఉంటున్నాయి. ఎన్నికల్లో తొమ్మిది గంటలు కరెంటు సప్లై ఇస్తామన్నారు, కానీ ఏడు గంటలు కూడా సక్రమంగా వచ్చే పరిస్థితి లేదు. దానిని సరియైనటు వంటి పద్ధతుల్లో పరిశీలించాల్సినటువంటి అవసరం ఎంతైనా ఉన్నది.

అదేవిధంగా పౌర సరఫరాలు, అధిక ధరల సమస్య కూడా ఉంది. ,దరలు ఆకాశానికంటుతున్నాయి. పౌరసరఫరాల్లో ఇదివరకు రూ.150ల ప్యాకేజీని ఇచ్చారు. ఇప్పుడు ఆ 150 రూపాయల ప్యాకేజీని ఎత్తివేశారు. అంతేగాకుండా, నూనె, చెక్కర, కందిపప్పు బాగా తగ్గించారు. ఈ విధంగా తగ్గించడం తప్ప పెంచినటువంటి దాఖలాలు ఎక్కడా లేవు. పేద ప్రజలకు చౌకధరల దుకాణాల ద్వారా అన్నీ సరసమైన ధరలకు అందించాల్సినటువంటి అవసరం ఎంతైనా ఉంది. ఆ విధమైనటువంటి చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ముస్లిం మైనారిటీలకు రూ.246.94 కోట్లు ఇచ్చారు, అంటే, 0.23 శాతము. సచార్ కమిటీ గానీ, రంగనాధ మిశ్రా కమిటీ గానీ, వాళ్ళ జనభా నిష్పత్తి ప్రకారంగా బడ్జెట్ కేటాయించాలని చెప్పారు. మైనారిటీలకు కూడా చాలా అన్యాయం జరుగుతోంది. వారి యొక్క ఆర్థిక పరిస్థితి బాపుండలేదు, వారికి ఉద్యోగాలు లేవు కావున వారందరికీ తగిన న్యాయం జరగాలని సచార్ కమిటీ, రంగనాధ మిశ్రా కమిటీ రిపోర్టు చేసింది. ఈ కమిటీల రిపోర్టులని అమలు చేస్తామని ప్రభుత్వం చెపుతున్నది కానీ, బడ్జెట్ మాత్రం రూ.246 కోట్లు మాత్రమే కేటాయించారు. అదేవిధంగా మహిళలకు సంబంధించిన విషయంలో ఇచ్చిన డబ్బులన్నీ ఐసిడియస్‌కు ఖర్చు పెట్టారు తప్ప మహిళాభ్యుదయానికి మాత్రం ఖర్చు పెట్టినటువంటి పరిస్థితి ఎక్కడా లేదు.

1.20 పిఎమ్

ఎస్సీ, ఎస్టీ నిధులు నోడల్ ఏజెన్సీ ద్వారా ఖర్చు పెట్టాలి. దళిత, గిరిజన వాడలను అభివృద్ధి చేయవలసిన అవసరమున్నది. ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మెన్‌ను నియమించవలసిన అవసరమున్నది. ఈ విషయంలో ప్రభుత్వం బాధ్యతతో వ్యవహరించడం లేదు. వాళ్ల నిధులను ఖర్చు పెట్టడం లేదు. ఆ దళిత వాడలను గిరిజన వాడలను అభివృద్ధి చేయవలసిన అవసరం ఉందని తమరి ద్వారా నేను కోరుతున్నాను. బీసీ సంక్షేమం పరిస్థితి కూడా అదే విధంగా ఉంది. జనాభా నిష్పత్తి ప్రకారంగా బడ్జెట్ కేటాయింపులు జరగాలి. కానీ ఆ విధమైన బడ్జెట్ కేటాయింపులు జరగడం లేదు. ఇచ్చిన స్కీములు కూడా అమలు జరగడం లేదు. ఒక్క బీసీకి కూడా బ్యాంకులు అప్పులివ్వడం లేదు. బీసీ కార్పోరేషన్ ద్వారా లింకేజీ అప్పులు బ్యాంకు వాళ్లు ఎవరూ ఇవ్వడం లేదు. ఆ విధంగా బీసీ కార్పోరేషన్ సమస్యలు, బీసీ ప్రజలకు సంబంధించిన సమస్యల్ని.......

మిస్టర్ ఛైర్మన్ : సీతారాములు గారూ, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా బీసీ పాప్యులేషన్ ఎన్యూమరేషన్ సపరేట్‌గా చేయమన్నారు.

శ్రీ చేరుపల్లి సీతారాములు : చేయాలి గదా. చేయలేదు సార్. చేస్తే న్యాయం జరుగుతుంది.

మిస్టర్ ఛైర్మన్ : జూన్ నెల నుంచి చేస్తున్నారు. We have received information.

శ్రీ చేరుపల్లి సీతారాములు : సార్ ఉన్నంతలో జనాభా నిష్పత్తి ప్రకారం ఇస్తే బీసీ ప్రజలకు న్యాయం జరుగుతుంది. ఆ విధంగా అసలు బడ్జెట్ కేటాయింపులు లేవు. కేటాయించినది అమలు చేసే పరిస్థితి లేదు. ఆ విధంగా పరిశీలించి పరిష్కారం చేయవలసిన అవసరం ఉంది. గొర్రెలు, మేకల పెంపకం దార్లకు రూ.7.25 కోట్లు ఇచ్చారు. ఫెడరేషన్ పెట్టడం నిధులు కేటాయించక పోవడం చాలా అన్యాయం సార్. వడ్డెర ఫెడరేషన్‌కు రూ.30 లక్షలు ఇచ్చారు. కృష్ణ బలిజ, దాసరి, పూసల వృత్తిదార్ల ఫెడరేషన్‌కు రూ.30 లక్షలు ఇచ్చారు. సగర, ఉప్పర్లకు రూ.30 లక్షలు ఇచ్చారు. వాల్మీకి, బోయ ఫెడరేషన్‌కి రూ.30 లక్షలు, భట్రాజులకు రూ.30 లక్షలు, మేదరకు బడ్జెట్ ఇవ్వలేదు. కమ్మరి, ఇత్తడి, శిల్పి వడ్రంగులకు అసలు బడ్జెట్‌లో వీళ్ల ఊసే లేదు. రజకులకు రూ.25 లక్షలు ఇచ్చారు.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : సభలో ఇద్దరు మంత్రులు మాత్రమే ఉన్నారు.

మిస్టర్ ఛైర్మన్ ః ఒక్కరు చాలు.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు ః ఒక్కరు కూడా అవసరం లేదేమో, మీరు ఆదేశం ఇస్తే. మేము ఒప్పుకుంటాం. ఎందుకంటే లోయర్ హౌస్ ఎలాగూ జరగడం లేదు. సార్, ఇక్కడ ముగ్గురు మంత్రులు మాత్రమే ఉన్నారు. గంటన్నర నుంచి లోయర్ హౌస్ జరగడం లేదు. అక్కడ లేకపోయినా కనీసం ఇక్కడన్నా కొంత మంది మంత్రులుంటారని ఎక్స్పెక్ట్ చేస్తున్నాం. ఈ పరిస్థితి ఉంటే మీరు పుల్ అప్ చేయాలి. It is our responsibility. ఛైర్‌ను గౌరవించాలి. మీ ఆదేశాన్ని ధిక్కరించే పరిస్థితి వస్తే ఎట్లాగ?

MR.CHAIRMAN: House is supreme not the Chair.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు ః మీరు ఆదేశం ఇచ్చి పిలిపించాలి సార్. సీతారాములు గారికే ఇవ్వండి. మరలా ఒకటిన్నరకు సభను వాయిదా వేయాలి కదా.

మిస్టర్ ఛైర్మన్ ః లేట్ అవర్స్ కాబట్టి మంత్రులు వెళుతున్నారు, వస్తున్నారు అంతే తప్ప వారు ప్రెమిసెస్‌లో లేరని కాదు. They are in the lobbies.

శ్రీ డి మాణిక్య వర ప్రసాద రావుః గవర్నమెంటు తరఫున మేము ముగ్గురం మంత్రులం ఉన్నాం. We will take care of every thing.

మిస్టర్ ఛైర్మన్ ః నాగేశ్వరరావు గారూ, హోం మినిస్టర్ గారు సభ మొదలవగానే వచ్చారు. వెళ్లి మరలా వచ్చారు. మీరు మాత్రం ఎంత మంది వెళ్లారు, ఎంత మంది ఉన్నారు నేను అడగకూడదు. అడగొచ్చో లేదో కూడా తెలియదు. ఎన్ని సీట్లు ఖాళీలున్నాయి. అన్ని చోట్ల ఖాళీలున్నాయి. కానీ మంత్రులనే టార్గెట్ చేస్తే ఎట్లా? చీఫ్‌విప్ గారున్నారు అది చాలు.

శ్రీ చేరుపల్లి సీతారాములు ః సార్, రజకులకి కేవలం రూ.25 లక్షలు మాత్రమే కేటాయించారు. దోభీఘాట్ల నిర్మాణం గాలికి వదిలేశారు. ఒక్క దోభీఘాట్ కట్టాలంటే రూ.3 లక్షలు కావాలి. రాష్ట్రం మొత్తం మీద రజకులకు రూ.25 లక్షలిస్తే అదేమి న్యాయం సార్? ప్రతిసారీ ఇదే మోసం జరుగుతున్నది. గత సంవత్సరం రూ.50 లక్షలు ఇచ్చి రూ.26 లక్షలు ఖర్చు పెట్టారు. ఇప్పుడు రూ.25 లక్షలు మాత్రమే ఇచ్చారు. ఆ డబ్బుతో ఎన్ని దోభీఘాట్లు కడతారు సార్? నాయిబ్రాహ్మణుల విషయానికొస్తే గత సంవత్సరం రూ.25 లక్షలు ఇచ్చి కేవలం రూ.12.50 లక్షలు మాత్రమే ఖర్చు పెట్టారు. ఇప్పుడు రూ.25 లక్షలు ఇచ్చారు. వాళ్లు ఏమంటున్నారంటే మేము తిరుపతి లాంటి పుణ్య క్షేత్రాల్లో క్షవరం చేస్తే అమ్ముకునే వీలు కల్పించాలని కోరుతున్నారు. వెంట్రుకలను అమ్మితే సంవత్సరానికి రూ. 300 కోట్లు వస్తున్నాయి. దాంట్లో కనీసం సగం ఇవ్వమని అడుగుతున్నారు వాళ్లు. రూ.25 లక్షలు బిచ్చమేసిన దానికన్నా అన్యాయం సార్.

వృత్తి కళాకారులకు ఈ సంవత్సరం రూ.24 కోట్లు కేటాయించారు. గత సంవత్సరం రూ.11 కోట్లు ఖర్చు పెట్టారు. మత్స్యకారులకు ఈ సంవత్సరం రూ.56 కోట్లు ఇచ్చారు. గత సంవత్సరం రూ.16 కోట్లు కేటాయించగా రూ.8 కోట్లు ఖర్చు పెట్టారు. లక్షల మంది మత్స్యకారులు అనేక రకాల ఇబ్బందుల్లో ఉన్నారు.

వాళ్ల ద్వారా సంపద వస్తున్నది. కానీ వాళ్లకు కేటాయించింది చాలా తక్కువ. ఇది అన్యాయం సార్. ఈ విధంగా వృత్తిదార్లను ఈ ప్రభుత్వం అన్యాయం చేస్తున్నది. నిధులు ఇవ్వడం లేదు. ఎన్నికల కోసం వాడుకుంటున్నారు. ఎన్నికల తరువాత నష్టం చేసే పద్ధతులు ఈ ప్రభుత్వం అనుసరిస్తున్నది. అందుకని ఈ బడ్జెట్ ఊహాజనితమైన బడ్జెట్. గాలి బుడగల బడ్జెట్. ఈ బడ్జెట్ ప్రజామోదం పొందగల బడ్జెట్ కాదని తమరి ద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

MR.CHAIRMAN : Krishna Reddy garu, please start.

శ్రీ టి.జి.వి.కృష్ణారెడ్డి : సార్, రెండు నిమిషాలే సమయం ఉంది. మొదలు పెట్టమంటే మొదలు పెడతాను.

మిస్టర్ ఛైర్మన్ : మీరు చెప్పగలుగుతారు. I know your capacity.

శ్రీ టి.జి.వి.కృష్ణారెడ్డి : లేదు సార్. అవతల(ప్రతిపక్షం) అరగంట సేపు ఇచ్చి మాకు కనీసం పది నిమిషాలన్నా ఇవ్వకుండా మీరు కత్తి మీద నిలబెట్టి డ్యాన్స్ చేయమంటే ఎలా సార్?

మిస్టర్ ఛైర్మన్ : మీరు సోమవారం కంటిన్యూ చేయండి.

శ్రీ టి.జి.వి.కృష్ణారెడ్డి : అధ్యక్షా, నేను తమరి అనుమతితో సోమవారం మాట్లాడతాను.

మిస్టర్ ఛైర్మన్ : షేక్ హుసేన్ గారూ మాట్లాడండి.

శ్రీ షేక్ హుసేన్ : అధ్యక్షా, నా కంటే ముందు స్వపక్షం, ప్రతిపక్షంలో ఉన్నటువంటి వాళ్లు బడ్జెట్ మీద చాలా అభిప్రాయాలు, చాలా విషయాలు ప్రస్తావించడం జరిగింది. ఇప్పుడే సీతారాములు గారు మాట్లాడుతూ జనాభాలో 12 శాతం ఉన్నటువంటి మైనార్టీల గురించి చూచాయగా ప్రస్తావించారు. కేవలం సీతారాములు గారు మినహాయిస్తే. ఇంత వరకూ మాట్లాడిన వారెవరూ మైనారిటీల గురించి మాట్లాడలేదు ఈసారి మైనారిటీలకు కేటాయించిన బడ్జెట్ ప్రణాళిక, ప్రణాళికేతర కలిపి రూ.301 కోట్లు. గత సంవత్సరం రూ.237 కోట్లు కేటాయించారు. 2003-04 నుంచి మనం క్రమేణా పరిశీలిస్తూ వస్తే బడ్జెట్ అంతకంతకూ పెరుగుతూ వచ్చింది. 2003-04 లో నాకు తెలిసి దాదాపు రూ.36 కోట్లు మాత్రమే కేవలం ప్రణాళిక కోసం కేటాయించారు. ఈ సంవత్సరం మైనారిటీ శాఖకు హాస్టళ్ల కోసం కేటాయించిన డబ్బు రూ.3 కోట్లు. హాస్టల్ ఖర్చుల కోసం కేటాయించారు కాబట్టి చాలా హర్షించదగిన విషయం. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం రూ.64 కోట్ల బడ్జెట్ పెంచినందుకు కూడా నేను కిరణ్ కుమార్ రెడ్డి గారి ప్రభుత్వానికి ధన్యవాదాలు చెబుతున్నాను.

రాష్ట్రంలో ఈరోజు మైనారిటీల కోసం ప్రీమెట్రిక్ హాస్టళ్లు 11, పోస్ట్ మెట్రిక్ హాస్టళ్లు 18, రెసిడెన్షియల్ స్కూళ్లు 12 ఉన్నాయి. కానీ వీటిలో నేటికీ సొంత బిల్డింగులు లేవు. అన్ని అద్దె భవనాల్లో కొనసాగించడం జరుగుతున్నది. 10 హాస్టల్ భవనాల కొరకు భూమి ఉంది. 5 రెసిడెన్షియల్ స్కూళ్లు కట్టడానికి భూమి ఉంది. కానీ ఈ 10 భవనాల నిర్మాణానికి, 5 రెసిడెన్షియల్ స్కూళ్లు కట్టడం కొరకు కావలసిన డబ్బుల కోసం రూ.5

కోట్లు కేటాయించారు. చాలా సంతోషమైన విషయం. గతంలో మైనారిటీలకు బ్యాంక్ లోన్ల కొరకు చాలా పేదవాళ్లు.......

మ.1.30

మరొక విషయం, రాష్ట్రంలో ఉన్న మైనార్టీలలో దాదాపు 85 శాతం మంది పేదవారే, దారిద్ర్యరేఖకు దిగువన నివసిస్తున్న వారే. జీవనాన్ని కొనసాగించడానికి తోపుడు బళ్ల మీద చిన్న, చిన్న వ్యాపారాలు చేసుకుంటున్న మైనార్టీలకు వారి వ్యాపార నిమిత్తం బ్యాంకులు ఒక్కొక్కరికి నాల్గయిదు వేలు అప్పులుగా ఇచ్చేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే రాయితీ క్రింద గత బడ్జెట్‌లో రూ.7కోట్లు కేటాయిస్తే, ఈ సారి బడ్జెట్‌లో రూ.11.5 కోట్లు కేటాయించడమనేది ముదావహమైన విషయగా నేను భావిస్తున్నాను.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షద్వానాలు)

అదే విధంగా, క్రిస్టియన్ మైనార్టీలకు సంబంధించిన పథకాలను కూడా అమలులోకి తీసుకు రావడం కోసం ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో రూ.5కోట్లు కేటాయించడమనేది హర్షించదగిన విషయం.

దివంగత ముఖ్యమంత్రి డా. వై.యస్. రాజశేఖర్ రెడ్డి గారి ప్రభుత్వం మైనార్టీలు తీసుకున్న రుణాల తాలూకు ఉన్న బకాయిలను రద్దు చేయడం జరిగింది. ఆ రద్దు అమలు కోసం నేషనల్ మైనార్టీస్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ నుండి అప్పుగా తీసుకువచ్చిన మొత్తంలో ఇంకా రూ.14కోట్లు ప్రభుత్వం తిరిగి చెల్లించవలసి ఉంది. దీనికి గాను ప్రస్తుత ముఖ్యమంత్రి శ్రీ కిరణ్ కుమార్ రెడ్డి గారి ప్రభుత్వం రూ.5కోట్లు చెల్లించింది. మిగిలిన రూ.9కోట్లను కూడా ఈ ప్రభుత్వం క్రమేణా చెల్లించడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

మరొక విషయం. ప్రస్తుతం అన్ని జిల్లా కేంద్రాలలోనూ, ఇంకా కొన్ని పట్టణాలలోనూ ఉర్దూ ఘర్– కం–షాదీ మహాళ్ల (కళ్యాణ మంటపాలు) నిర్మాణం సత్వరంగా జరుగుతోంది. వీటి నిమిత్తమై కంట్రాక్టర్లకు ఇంకా రూ.14కోట్లు ప్రభుత్వం చెల్లించవలసి ఉన్నా, ఈ బడ్జెట్‌లో కేవలం కోటి రూపాయలు మాత్రమే కేటాయించడమన్నది కొంత బాధాకరమైన విషయం. దీనిపై, ప్రభుత్వం పునరాలోచించుకోవాల్సిన అవసరం ఉందని విజ్ఞప్తి చేస్తున్నాను. కనీసం బకాయిలు చెల్లించడానికి అవసరమైన మొత్తాలనైనా కేటాయించాలనేది నా అభిప్రాయం. మైనార్టీలకు సంబంధించిన సమాచారం నా దగ్గర దండిగా ఉంది కాబట్టి, కేవలం మైనార్టీలకు సంబంధించిన విషయాలను గురించి మాత్రమే మాట్లాడతాను. అధ్యక్షుల వారు టైంను చూస్తుంటే మైనార్టీల సబ్జెక్ట్ వరకైనా పూర్తి చేయకలుగుతానా అని అనిపిస్తోంది.

అధ్యక్షా, వక్ఫ్‌బోర్డు ఆస్తుల విషయానికి వస్తే.. వక్ఫ్ బోర్డు నిర్వహణను ప్రభుత్వం సక్రమంగా కొనసాగిస్తే, ప్రభుత్వం మైనార్టీల కోసం బడ్జెట్‌లో కేటాయింపులు చేయడం, ఖర్చు పెట్టడం వంటి అవసరం ఉండదు. వక్ఫ్‌బోర్డు ఆస్తులను సక్రమంగా నిర్వహిస్తే, వాటి నుండే మనకు రాబడి అమితంగా వస్తుంది. వక్ఫ్‌బోర్డుకు రాష్ట్రంలో 1.64లక్షల ఎకరాల భూమి ఉంది. కాని, దీనిలో దాదాపు 36 నుండి 40 వేల ఎకరాల వరకు అన్యాక్రాంతమైంది. అన్యాక్రాంతమైన భూమిని తిరిగి వక్ఫ్ బోర్డు పొందేందుకు గాను , వివిధ రకాలైన

కోర్టులలో పెండింగ్‌లో ఉన్న 600 కేసులను సత్వర పరిష్కారం కోసం, వక్ఫ్‌బోర్డు ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేసి, సిట్టింగ్ జడ్జి హోదా ఉన్నటువంటి జడ్జిని నియమించినందుకు సంతోషంగా ఉంది. ఈ 600 కేసులను సత్వరం పరిష్కరిస్తే, వక్ఫ్‌బోర్డు భూములను తిరిగి స్వాధీనం చేసుకోవడానికి అవకాశం ఉంటుందని నేను భావిస్తున్నాను.

ప్రభుత్వం జాగ్రత్త వహించవలసిన మరొక విషయాన్ని మీ దృష్టికి తీసుకు వస్తున్నాను. చాలా కాలం నుండి ఆక్రమణలో ఉన్న వక్ఫ్‌బోర్డు స్థలాలలో భవనాలు కాని, విద్యా సంస్థలు కాని, షాపింగ్ కాంప్లెక్స్‌లు కాని, ఇతరత్రా ఏవైనా కట్టడాలు కట్టి ఉంటే వాటిని ఆక్రమించిన వారికే ప్రస్తుతమున్న మార్కెట్ రేట్లకు దగ్గరగా విక్రయిస్తే బాగుంటుందనే పరిస్థితి ఉంది. దీనిపై వక్ఫ్‌బోర్డులో ఒక చట్టం చేశారు. అయితే, ఈ సందర్భంగా, కడపలో జరిగిన ఒక దృష్టాంతాన్ని సభ దృష్టికి తీసుకువస్తున్నాను. కడపలో గత 40 సంవత్సరాలుగా వక్ఫ్‌బోర్డుకు సంబంధించిన 11 సెంట్ల భూమి ఆక్రమణలో ఉంది. ఈ 11 సెంట్ల భూమిని రూ.20లక్షలకు అమ్మేటట్లు జీవో జారీ అయింది. అయినా, ఆక్రమణలో ఉండే వాళ్లకు రూ.8కోట్లకు అమ్మేటట్లు ఒప్పందం కుదుర్చుకున్నారు. దీనిని వక్ఫ్‌బోర్డు ఇన్‌స్పెక్టర్లు రిజిష్టర్ చేసి ఇవ్వాలి. ఈ విధమైన దారుణాలు కోకొల్లలుగా జరుగుతున్నాయి కాబట్టి ప్రభుత్వం కూలంకషంగా పరిశీలించి, జాగ్రత్త వహించి ఇటువంటి సంఘటనలు జరగకుండా ఉండే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని మీ ద్వారా మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ఈ సందర్భంగా ప్రభుత్వానికి కొన్ని సూచనలు కూడా చేస్తున్నాను. రాష్ట్రంలో, వక్ఫ్‌బోర్డుకు ఉన్న 1.64లక్షల ఎకరాల భూమిలో దాదాపు 40 వేల ఎకరాల వరకు అన్యాక్రాంతమైంది. కనీసం 1.24లక్షల ఎకరాల భూమి అయినా ఇంకా మిగిలి ఉంది. నేను తిరిగిన చాలా ముస్లిం ప్రాంతాలలో స్మశాన వాటికలకు భూమి లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. స్మశాన వాటికలకు భూమిని కేటాయించవలసిన అవసరం ఎంతైనా ఉందని ప్రభుత్వం గుర్తించాల్సిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను.

మరొక విషయం, ఉర్దూ టీచర్ల నియామకం జరుగుతూ ఉన్నాయి. ఎస్టీ,ఎస్సీ,బీసీ కోటా అంటూ కొన్ని పోస్టులను వాళ్లకు కేటాయించారు. ఎస్సీ,ఎస్టీ, బీసీలలో ఉర్దూలో చదువుకున్న వారు కాని, ఉర్దూలో శిక్షణ పొందిన వారు లేకపోయే సరికి ఆ పోస్టులు భర్తీ చేయకుండా అలాగే ఉండిపోతున్నాయి. ఎస్టీ,ఎస్సీ,బీసీ వాళ్లు ఎవరూ రావడం లేదు కాబట్టి ఆ పోస్టులను రద్దు చేసి, మిగిలిన వాళ్లల్లో ఉర్దూ నేర్చుకున్న నిరుద్యోగులకు కేటాయించమని ఎన్ని సార్లు చెబుతున్నా చెవిటికి శంఖువు ఊదినట్లు ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇప్పటికి కూడా ఉర్దూ నేర్చుకున్న నిరుద్యోగులతో ఆ ఖాళీలను భర్తీ చేయడం లేదు. ఇటీవల కాలంలో దీనికి సంబంధించి, చట్టంలో తీసుకువచ్చిన మార్పులను అమలు జరిపినట్లయితే ఇటువంటి ఇబ్బందులు తొలగిపోతాయని మనవి చేస్తున్నాను. ఈ విధంగా చేస్తే, ఉర్దూ నేర్చుకున్న వారికి ఉద్యోగాలు ఇచ్చినటువంటి వారమవుతామని మనవి చేస్తున్నాను. ఐఏఎస్., ఐపీఎస్ వంటి ఉన్నత స్థాయికి పోవాలనుకున్న ఉర్దూ విద్యార్థులకు శిక్షణను ఇవ్వడానికి రాష్ట్రంలో ఎటువంటి శిక్షణా కేంద్రాలు లేవు. కాబట్టి, ఉర్దూ విద్యార్థుల కోసం అటువంటి శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తే బాగుంటుంది. మిత్రులు చేరుపల్లి సీతారాములు గారు మాట్లాడుతూ, రంగనాథ్ మిశ్రా కమిషన్ చేసిన సిఫారసులను సత్వరమే అమలులోకి తీసుకువస్తే బాగుంటుందని గుర్తు చేశారు. కాలక్రమేణా, నిదానంగా అయినా ఆ సిఫారసులను అమలులోకి తీసుకువచ్చే ప్రయత్నం ఈ ప్రభుత్వం చేస్తుందని అభిప్రాయపడుతున్నాను. ఛైర్మన్ గారు అనుమతిస్తే సాగునీటి రంగాన్ని గురించి కూడా మాట్లాడతాను.

మిస్టర్ ఛైర్మన్ : హుస్సేన్ గారూ, మైనార్టీలకు సంబంధించి మాత్రమే మాట్లాడతానన్నారు. చాలా కొత్త వాటి గురించి ముఖ్యంగా స్మశాన వాటికల ఏర్పాటు గురించి చెప్పారు. ఏ రాజకీయ పార్టీ కూడా స్మశాన వాటికల ఏర్పాటును గుర్తించడం లేదు. నిజంగా, గ్రామాలలో స్మశాన వాటికలను చాలా పవిత్రంగా చూస్తారు. ఈ మధ్య కాలంలో నేను విజయవాడ వెళ్లి నప్పుడు అక్కడున్న వాళ్లు స్మశాన వాటికను ఒకసారి విజిట్ చేయమని కోరితే, అక్కడకు వెళ్లి పరిశీలిస్తే, వాళ్లు దానిని ఎంతో శ్రద్ధతో, పవిత్రంగా భావిస్తున్నారనే విషయం నా దృష్టికి వచ్చింది. వెళ్లిన వాళ్లు అక్కడ కొంచెం సేపు కూర్చోవడానికి కూడా ఇష్టపడతారు. అక్కడ కొంచెం సేపు కూర్చొవడానికి కూడా ఏర్పాట్లు చేశారు. అలాంటివి ఏర్పాటు చేయాలి.

శ్రీ షేక్ హుస్సేన్ : అధ్యక్షా, చాలా ప్రాంతాలలో స్మశాన వాటికలు లేవు.

మిస్టర్ ఛైర్మన్ : ఈ ప్రభుత్వం మైనార్టీలతో సహా, స్మశాన వాటికలకు కూడా ప్రాముఖ్యతను ఇవ్వాలి. దాని మీద శ్రద్ధ పెట్టాలి. ప్రతి గ్రామంలోను, పట్టణంలోను స్మశాన వాటికలు తప్పని సరిగా ఉండాలి. వీటి ఏర్పాటు కోసం స్థలం ఇస్తామంటారు. అసలు వీటి మీద మనం దృష్టి పెట్టం. చివరకు అందరం పోయేది అక్కడకే కాబట్టి ఆ ప్రాంతాన్ని శుభ్రంగా ఉంచాలి. చాలా ముఖ్యమైన విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చినందుకు సభ తరపున షేక్ హుస్సేన్ గారిని అభినందిస్తూ, సభను సోమవారానికి వాయిదా వేయడం జరిగింది. The House is adjourned to meet again on Monday at 10.00 A.M.

(Then the House adjourned at 1.40 P.M. to meet again at 10.00 A.M. on Monday, the 28th February, 2011)